ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

గుంటూరు f : fb.com/vaartha

Published from Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Kadapa, Nizamabad, Ongole, Warangal, Tirupathi,Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

11-2-2024 ఆదివారం సంపుటి: 30 సంచిక: 11 పేజీలు: 10+2 వెల: 8.00



పార్లమెంటు ఉభయసభలు నిరవధిక వాయిదా 2లో

తిరుమలలో ఓ మఠం అక్రమ నిర్మాణాలపై విచారణ! 3లో







## సవాళ్లను ఛేదించి.. అభివృద్ధిని సాధించి..



### సాహస నిర్ణయాలతో సాగిన 17వ లోక్‌సభ

### 18వ లోక్‌సభలోనూ మరిన్ని కీలక నిర్ణయాలు

### బడ్జెట్ సమావేశాల చివరిరోజు ప్రధాని మోడీ ప్రసంగం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10:** పదేళ్లపాలనలో ఎన్నో సవాళ్లు ఎదురయినా ప్రజాభీష్టమైన పాలన అందించామని, గడచిన ఐదేళ్లలో అద్భుత ఫలితాలు సాధించామని కరోనా వంటి అనేక ఆటంకాలు వచ్చినా దేశంలో అభివృద్ధి మాత్రం ఆగలేదని ప్రధాని నరేంద్రమోడీ అన్నారు. 17వ లోక్‌సభ బడ్జెట్‌సమావేశాల చివరిరోజున మోడీ కీలక ఉపన్యాసం చేసారు. ట్రిపుల్ తలాక్, అధికరణం 370 రద్దు వంటి అతిపెద్ద సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకోగలిగామని గుర్తుచేసారు. 17వ లోక్‌సభలో తమ ప్రభుత్వం ఈ ఐదేళ్లలో సంస్కరించు, పనితనం పెంచు, పరివర్తనం చూపించు అన్న మూడు సూత్రాల ఆధారంగానే నడిచిందని అనేక సంస్కరణలు చేసామని, ఎన్నో గేమ్‌ఛేంజర్స్ వంటి నిర్ణయాలు అమలుచేసామని మోడీ అన్నారు. 17వ లోక్‌సభలో నేటితరం కోరుకున్నవన్నీ అమలుకు వచ్చాయని, భావితరం కూడా 17వ లోక్‌సభ చరిత్రాత్మక నిర్ణయాలను విస్మరించబోదని అన్నారు. దేశం ఒక మార్పుదిశగా పయనిస్తోందని, ట్రిపుల్ తలాక్‌రద్దుతోపాటు 370వ అధికరణం రద్దు, ప్రతిష్టాత్మకమైన అంతర్జాతీయ జి20 సదస్సు నిర్వహణ వంటివి చేపట్టి దేశప్రతిష్టను మరింతపెంచామని అన్నారు. డేటా పరిరక్షణ బిల్లు, ఉగ్రవాదం నిర్మూలనకు కఠిన చట్టాలు, బ్రిటిష్ కాలం నాటి కాలం చెల్లిన బూజుపట్టిన చట్టాలరద్దు, మహిళా రిజర్వేషన్ బిల్లు వంటివి ఎన్నో సాధించుకోగలిగామని అన్నారు. అలాగే 17వ లోక్‌సభ కాలంలోనే కొత్తపార్లమెంటుభవనం నిర్మించుకున్నామని, పార్లమెంటు లైబ్రరీని ప్రజల

>>2

## అసంఘటిత మహిళా శ్రామిక భద్రతకు ప్రాధాన్యం

- వారి ఆరోగ్య సమస్యలపై ప్రత్యేక దృష్టి
- 36 నెలలలోపు చిన్నారులకు 'బాలామృతం'
- యేటా రూ. 1861.11 కోట్లతో పౌష్టికాహారం: సీఎం జగన్



**విజయవాడ, ఫిబ్రవరి10. ప్రభాతవార్త ప్రతినిధి :** వ్యవసాయరంగం,.ఇతర అసంఘటిత కార్మిక రంగాల్లో పనిచేసే మహిళా శ్రామికుల ఆరోగ్యానికి, భద్రతకు.ఇతర ప్రయోజనాలనికి అత్యంత ప్రాధాన్యతను ఇస్తున్నట్లు సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. వారికి నిర్దేశిత కాలవ్యవధిలో అన్ని వైద్యపరీక్షల నిర్వహణతో పాటు,వ్యక్తిగత బీమా వంటి సదుపాయాలు పూర్తిగా అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు. శ్రామిక రంగాల్లో ఉండే మహిళలకు ఎటువంటి భద్రత కల్పిస్తున్నారనే అంశంపై నిరంతర పర్యవేక్షణ ఉంటుం దన్నారు. రాష్ట్రంలోని గ్రామీణ,అర్బన్ ప్రాంత పేద వర్గాలకు చెందిన స్త్రీల్లో రక్తహీనతతో పాటుగా సర్వేకల్ క్యాన్సర్ ఎక్కువగా కన్పిస్తోంది.ఈ ఆరోగ్యసమస్యలను నియంత్రణకు సిఎం జగన్ ఆదేశాలకు అనుగుణంగా అన్ని విధాలుగా వైద్యఆరోగ్య, కుటుంబ సంక్షేమ అధికార యంత్రాంగం, కార్మికశాఖలు చర్యలు చేపట్టాయి. ఆరోగ్యశాఖ కీలకంగా పిల్లల ఆరోగ్య సంరక్షణకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. వ్యవసాయమహిళా కార్మికులు గర్భిణీలుగా ఉన్నప్పుడు వారికి ఆరోగ్యసంరక్షణ, ఇతరంశాలపై ఆరోగ్య కార్యకర్తలు,ఆశావర్కర్లు తగిన పరీక్షలు, మార్గనిర్దేశనంతో పాటు మందులు అందిస్తారు. ఐసిడిఎస్ నుంచి పౌష్టికాహారం అందుతుంది. వారికి మంచి కాన్పుతో పాటు ఆరోగ్యవంతమైన పిల్లలు పుట్టే విధంగా చర్యలు తీసుకుంటారు. వారిలో అనారోగ్య సమస్యలకు ప్రధాన కారణంగా వున్న పౌష్టికాహారలోపాన్ని నియంత్రించేందుకు చర్యలు చేపట్టింది.వైద యఆరోగ్యశాఖ అందించిన సమాచారాన్ని అనుసరించి సిఎం జగన్మోహనరెడ్డి ఎప్పటికప్పుడు అధికారులతో ఇంట్రాక్ట్ అవుతున్నారు. పిపి-1.,పిపి-2 ప్రారంభిస్తూ ఇంగ్లీషు మీడియంలో గట్టి పునాదివేసే విధంగా అంగన్ వాడీల్లో మార్పు తీసుకుని వచ్చామన్నారు.

వైఎస్సాఆర్ సంపూర్ణపోషణ పథకం,వైఎస్సాఆర్ సంపూర్ణ పోషణ పథకం ప్లస్ పథకాల ద్వారా దాదాపు 30.16లక్షల మంది అక్కచెల్లెమ్మలకు లబ్ది అన్నారు. మొత_ంగా ఏటా రూ.1863.11కోట్లు వ్యయంతో పౌష్టికాహారం సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. గత ప్రభుత ్వం రూ.500కోట్లు కూడా వ్యయం చేయలేదని పునరుద్ఘాటించారు. గతంలో బాలింతలు, చూలింతల విషయంలోగాని, నవజాత శిశువుల ఆరోగ్య విషయంలోగాని ఎటువంటి ప్రమాణాలు పాటించలేదన్నారు.ఆ ప్రభుత్వాలు అనుసరించిన విధానాలు కారణంగా బాలింతలు, చూలింతలు, నవజాత శిశువుల ఆరోగ్యం దెబ్బతినడమే కాకుండా, ప్రాణాంతక పరిస్థితులు ఏర్పడ్డాయన్నారు. తమ ప్రభుత్వం పిల్లలకు,తల్లులకు పౌష్టికాహారాన్ని అందించడాన్ని కీలక లక్ష్యంగా తీసుకుందన్నారు. రక్తహీనత, పౌష్టికాహార లోపంతో బాధపడుతున్న గర్భిణీలు, బాలింతలు 6 నుండి 72 నెలలలోపు పిల్లలకు పౌష్టికాహారాం అందిస్తామని, చదువు, ఆలోచనల్లో బలహీనులుగా ఉండకూడదనే ఈ పథకాలు తీసుకువచ్చామన్నారు. గర్భిణీలు, బాలింతలకు నెలలో 25 రోజుల పాటు వేడిపాలు, అన్నం, పప్పు, కూరగాయలు, ఆకుకూరలు, గ్రుడ్డు అందజేస్తారు. టేక్‌హోమ్ న్యూట్రిషన్ కిట్ క్రింద నెలకు 2కిలోల మల్టీగ్రెయిన్ ఆటా, అరకిలో వేరుశెనగ చిక్కీ, అరకిలో రాగిపిండి, అరకిలో బెల్లం, అరకిలో ఎండు ఖర్జూరం పంపిణీ చేయనున్నారు. ఒక్కో లబ్దిదారురాలిపై నెలకు రు.1,100 చొప్పున మొత్తం రు.87.12కోట్లు ఖర్చుచేయనున్నామన్నారు. 36 నుండి 72 నెలలలోపు ఉన్న చిన్నారులకు నెలలో 25రోజులపాటు వేడి అన్నం, పప్పు, కూరగాయలు, ఆకుకూరలతోపాటు 200 మిల్లీ లీటర్ల పాలు, కోడిగ్రుడ్డు, 50గ్రాముల బాలామృతం లడ్డు ఇస్తారు. ఒక్కొక్కరికి రు.553 చొప్పున ఖర్చు చేయనున్నారు. 6నుండి 36 నెలలలోపు ఉన్న చిన్నారులకు టేక్‌హోమ్ న్యూట్రిషన్‌కిట్ క్రింద నెలకు 2.5కిలోల బాలామృతం, 30కోడిగ్రుడ్లు, 6లీటర్ల పాలు అందించనున్నారు. ఒక్కొక్కరిపై నెలకు రు.620 చొప్పున ఖర్చుచేయనున్నారు. వైయస్‌ఆర్ సంపూర్ణ పోషణ్ పథకం క్రింద 26.36 లక్షల మంది గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల కొరకు రు.1555.56 కోట్లు ఖర్చు చేస్తున్నామన్నారు. 5.80 లక్షల

>>2

## హామీల అమలులో జగన్ సర్కార్ విఫలం

### ప్రత్యేక హోదాకోసం ఎంపిలు ఎందుకు రాజీనామా చేయరు?

### జాబ్ క్యాలెండర్ పేరుతో నిరుద్యోగులకు మోసం: పిసిసి చీఫ్ షర్మిల



శనివారం నాతవరం మండలం ములగపూడిలో జరిగిన రచ్చబండ కార్యక్రమంలో మాట్లాడుతున్న వైఎస్ షర్మిల

**నర్సీపట్నం, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:** ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో వైఎస్సార్సీ ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యిందని కాం గ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఘాటుగా విమర్శించారు. శనివారం నాతవరం మండలం ములగ పూడి గ్రామంలో రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన షర్మిల మాట్లాడుతూ ప్రత్యేక హోదా కోసం ఎంపీలు ఎందుకు రాజీనామాలు చేయలేదని ప్రశ్నించారు. ప్రత్యేక హోదా తీసుకురాకుండా ఐదేళ్లుగా రాష్ట్రంలోని 25 మంది ఎంపీలు గాడిదలు కాసారా అని మాట తప్పను... మడం తప్పను అంటూ అధికారంలోకి వచ్చిన మీరు ముఖ్యమంత్రి పీఠంపై కూర్చున్నాక ఇచ్చిన హామీని గాలి కొదిలేశారని విమర్శించారు. ప్రతీ ఏటా జాబ్ క్యాలెండర్ అని చెప్పి నిరుద్యోగులను మోసం చేశారన్నారు. మెగా డిఎస్సీ అని దగా డిఎస్సీ చేశారని ఆమె ఆరోపించారు. డిఎస్సీ నోటిఫికేషన్ రెండునెలల్లో ఎన్నికలు ఉండగా ఇప్పుడిస్తారాఅని ప్రశ్నించారు. మద్యం అనేది లేకుండా చేసి ఓట్లు అడుగుతా అన్న జగన్మోహన్ రెడ్డి సర్కారీ మద్యం అమ్ముతుందన్నారు. వాళ్లు పెట్టిన రేటుకే మందు కొనాలి.. వాళ్లు బూమ్ బూమ్ అమ్మితే అదే కొనాలి... స్పెషల్ స్టేటస్ అమ్మితే అదే కొనాలి అని దుయ్యబట్టారు. రాష్ట్రంలో అమ్ముతున్న బ్రాండ్లు తాగి 25 శాతం మంది లివర్ చెడిపోయి చనిపోతున్నారన్నారు. నా పుట్టింటికి అన్యాయం జరుగుతుందని ఆంధ్రప్రదేశ్‌లో అడుగు పెట్టానన్నారు. భూములు కబ్జా చేస్తున్నారని విమరి ్శంచారు. కాంగ్రెస్ పార్టీ రెండు సార్లు వైఎస్సార్ కు సీఎం పదవి ఇచ్చిందని గుర్తుచేశారు. రాష్ట్రంలోని అన్ని పార్టీలు బిజెపికి లొంగిపోయాయని ఎద్దేవా చేశారు. ఒక ఎంపీ, ఎమ్మెల్యే లేకపోయినా ఎపిలో బిజెపి రాజ్యం చలాయిస్తుందన్నారు. టిడిపి, వైఎస్సార్సీ పార్టీలతో బిజెపి ట్రయాంగిల్ లవ్ స్టోరీ నడుపుతుందన్నారు. చంద్రబాబు జగన్ బిజెపి కాళ్లు పట్టుకుని రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు.

పోలవరం కావాలన్న, కాంగ్రెస్ గెలిపించాలన్నారు. ఇది మా రాజధాని అని చెప్పుకోవడానికి ఒక ఊరుఉందన్నారు. ఎన్నికల్లో పంచే డబ్బులు తీసుకోండి అది మీడబ్బే... కానీ రాష్ట్రభవిష్యత్తును కోరుకునే కాంగ్రెస్‌కు ఓటు వేయాలన్నారు. మనం చేయి చేయి కలిపితే ఇదంతా సాధ్యం చేసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ పిసిసి అధ్యక్షులు గిడుగు రుద్రరాజు, మాజీ మంత్రి రఘువీరారెడ్డి, మాజీ కేంద్ర మంత్రులు జెడి సీలం, ఎం.పల్లంరాజు, అనకాపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొడ్డు శ్రీనివాస్, పిసిసి రాష్ట్ర కార్యదర్శి రుత్తల శ్రీరామూర్తి, పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మీసాల సుబ్బన్న, వేగి దివాకర్, పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## పొత్తులపై ఇంకా ఆలోచిస్తున్నాం..

### దక్షిణాదిలో నిర్ణయాత్మక శక్తిగా మారిన బిజెపి: అమిత్‌షా

**విజయవాడ,ఫిబ్రవరి10,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపితో సహా దక్షిణాది రాష్ట్రాల్లో పొత్తులపై భారతీయ జనతపార్టీ ఒక అవగాహనకు రాలేదని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా స్పష్టం చేసారు. ఆ రాష్ట్రాల్లో నమ్మదగిన విశ్వసనీయమైన మిత్రుల కోసం తమ పార్టీ ఎదురు చూస్తుందన్నారు.

ఆంధ్ర వంటి రాష్ట్రాలో ఇప్పుడు కొన్ని పార్టీలు తమతో పొత్తు కోరుతు న్నాయన్నారు.గత అనుభవాల దృష్ట్యా తమ పార్టీ ఆయా పార్టీలతో పొత్తు గురించి ఆలో చిస్తుందన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఉత్తరాది రాష్ట్రాల్లో అత్యధికంగా తమపార్టీ బలీయంగా ఉందని తెలిపారు. తాము ఈ రాష్ట్రాలో ఒంటరిగా

>>2

## లేపాక్షి శిల్పకళ అద్భుతం.. అమోఘం!

### - సుప్రీం కోర్టు న్యాయమూర్తులు



లేపాక్షి ఆలయ విశిష్టతను తెలుసుకుంటున్న న్యాయమూర్తులు

**అనంతపురం, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త బ్యూరో :** ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన లేపాక్షి శిల్పకళ మహా అద్భుతం అని సుప్రీం కోర్టు న్యాయమూర్తులు వెంకటనారాయణభట్టి, అసనుద్దీన్ అమానుల్లా పేర్కొన్నారు. శనివారం ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన అనంతపురం నగర సమీపంలోని లేపాక్షి దుర్గా ఆలయాన్ని వారు సందర్శించారు. లేపాక్షికి విచ్చేసిన సుప్రీం కోర్టు న్యాయమూర్తులకు పర్యాటక గెస్ట్ హౌస్‌లో ఎస్‌పి మాధవరెడ్డితోపాటు పోలీసులు ఘనస్వాగతం పలికారు. ఆ తర్వాత ఆలయానికి విచ్చేసిన సుప్రీం కోర్టు న్యాయమూర్తులకు ఆలయ కమిటీ చైర్మన్ రమానందన్, ఆలయ కార్యనిర్వహణాధికారి నరసింహమూర్తి ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు శ్రీనివాస్‌కుమార్, రఘులు వారికి పూర్ణకుంభం స్వాగతం పలికారు. అనంతరం దేవాలయంలోని చవిత వినాయకుడు, అసంపూర్తి కళ్యాణమండపం, నాట్యమండపంలోని శిల్పాలు, తైల వర్ణ చిత్రాలు చరిత్ర వేలాడే స్తంభం గర్భగుడిలోని ఉత్తమ జాతి పురుషుడు, స్త్రీచరిత్రను తెలుసుకున్నారు. అనంతరం

>>2



శనివారం కావలి జాతీయ రహదారిపై జరిగిన ప్రమాదంలో దెబ్బతిన్న ట్రావెల్స్ బస్సు

## కావలి జాతీయ రహదారిపై ఘోర ప్రమాదం

### రెండు లారీలు నుజ్జునుజ్జు

### ఓ ట్రావెల్ బస్సు ధ్వంసం

### ఏడుగురు మృతి, 30 మందికి తీవ్ర గాయాలు

**కావలి (నెల్లూరు) ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:** కావలి సమీపంలోని ముసునూరు జాతీయరహదారిపై జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో 7 మంది మృతి చెందారు. 30 మంది ప్రయాణీకులు తీవ్రగాయాలపాలయ్యారు. జాతీయరహదారి రక్తసిక్తమైంది. గాఢనిద్రలోఉన్న ప్రయాణీకులు కొంతమంది తిరిగిరాని లోకాలకు తరలివెళ్లారు. ఈ ఘోర రోడ్డుప్రమాద సంఘటనవివరాలిలా ఉన్నాయి. నెల్లూరు జిల్లాలోని కావలి జాతీయ

>>2

## ప్రభుత్వ వ్యతిరేక ఓటులో చీలిక రానివ్వం

### జనసేన నేతలు సంయమనంతో ఉండాలి: పార్టీ అధినేత పవన్

**విజయవాడ,ఫిబ్రవరి10,ప్రభాతవార్తప్రతినిధి:** పార్టీ నిర్దేశిత లక్ష్యానికి అనుగుణంగానే తన అడుగులు ముందుకు పడతాయని జనసేన అధినేత పవన్ కల్యాణ్ స్పష్టం చేసారు.ఈ విషయంలో పార్టీ క్యాడర్ ఆలోచన విధానాలను పరిగణనలోకి తీసుకుంటానన్నారు.జనసేన కార్యాలయం నుంచి పవన్ మీడియాకు విడుదల చేసిన సమాచార పత్రంలో కీలక వ్యాఖ్యలు చేసారు.రాష్ట్రంలో అధికార పార్టీపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందన్నారు. ఈ వ్యతిరేక ఓటులో చీలిక రాకూడదనే విపక్షాలన్ని కలిసి ఎన్నికల్లో ముందుకు వెళ్తున్నాయన్నారు. ఇందులో లక్ష్యం ఒక్కటే జగన్ ప్రభుత్వాన్ని, వైకాంగ్రెస్‌ను రాష్ట్రంలో కనుచూపు మేరలో లేకుండా తరమికొట్టడమన్నారు. జనహితం, రాష్ట్ర సమగ్రాభివృద్ధికే జనసేన ప్రథమ ప్రాధాన్యం ఇస్తుందన్నారు. ఆ పార్టీ అధినేత పవన్ కల్యాణ్ స్పష్టం చేసారు.

రాష్ట్ర ప్రయోజనాల్ని దృష్టిలో ఉంచుకొని పొత్తుల దిశగా ముందుకు వెళ్తున్నామన్నారు.ప్రస్తుతం పొత్తులకు సంబంధించి చర్చలు కొనసాగుతున్నాయన్నారు. ఈ దశలో పార్టీ నాయకులు భావోద్వేగాలతో ఎలాంటి వ్యాఖ్యలు చెయవద్దని హితవు పలికారు. జనసేన విధానాలకు భిన్నమైన అభిప్రాయాలు ప్రచారం చేయవద్దన్నారు.

ఇటు వంటి ప్రకటనలతో రాష్ట్ర ప్రయోజనాలకు విఘాతం కలిగించవద్దన్నారు.

>>2





## జనసేన పార్టీకి సిద్ధాంతాలు లేవు

### - మంత్రి వేణుగోపాల్

**విజయవాడ ఫిబ్రవరి 10 ప్రభాతవార్త ప్రతినిధి :** పవన్ కల్యాణ్ ఆశయం ఎవరికీ తెలియదని మంత్రి వేణుగోపాలకృష్ణ ఆరోపించారు.ఆయన మీడియాతో మాట్లాడుతూ పవన్ కాసేపు బిజెపితో పొత్తు అంటారు అది నికరమో కాదో తెలియదన్నారు. ఆయన మాత్రం నిరంతరం టిడిపితో కలిసి తిరుగుతారు. పవన్‌పెట్టిన పార్టీలో ఆశయం ఎక్కడా కనిపించడంలేదని ఫైర్ అయ్యారు మంత్రి వేణుగోపాలకృష్ణ. కాపు నేత ముద్రగడ కుటుంబాన్ని తీవ్రంగా హింసించిన చంద్రబాబు తోనే ఇప్పుడు పవన్ కలిసి వెళ్తున్నారు.

>>2



శనివారం పార్లమెంటు ప్రాంగణంలోని గురుద్వారా వద్ద మొక్క నాటుతున్న లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా

# భద్రతకు ప్రాధాన్యం

>> మంది గర్భిణీలు, బాలింతలకు నెలలో 25 రోజుల వేడిపాలు, అన్నం.పప్పు, కూరగాయలు లేదా ఆకుకూరలు, కోడిగ్రుడ్లు సరఫరా చేస్తారు. టేక్‌హోమ్ న్యూట్రిషన్ క్రింద నెలకు 250గ్రాముల వేరుశెనగ చిక్కీ, కిలో రాగిపిండి, 250 గ్రాముల బెల్లం, 250గ్రాముల ఎండుఖర్జూరం, కిలో సజ్జ పిండి అందిస్తారు. దీనికొరకు ప్రభుత్వం ఒక్కొక్కరిపై నెలకు రు.850 చొప్పున మొత్తం రు.591.60కోట్లు ఖర్చుచేయనుంది.ఈ అంశాల న్నింటి సిఎం జగన్ తన ప్రసంగంలో వివరిస్తూ సంపూర్ణ పోషణ పథకంలో మెనుపరంగా ఇంకా ఏమైనా మార్పులు తీసుకుని రావాలంటే అధికా రులు సూచించాలన్నారు. ఎకు ్కవ ఖర్చయినా పర్వాలేదు, తినడానికి ఆసక్తికరంగా మెను ఉండా లన్నారు.ప్రతి లబ్ ్ధదారునికి గతంలో రూ.రెండు వందలు కుడా ఖర్చుచేసిన పరిస్థితులేవన్నారు. అయితే తమ ప్రభుత్వం రూ.1100 ఖర్చు చేస్తోం దన్నారు. ఆరోగ్యవంతమై సమాజం ఏర్పడాలంటే తల్లుల.పిల్లల ఆరోగ ్యం బాగుండాలన్నారు. తల్లులకు,పిల ్లలకు పౌష్టికాహారం అందించే సంక్షేమ కార్యక్రమాల అలసత్వం ఉండకూడదన్నారు. గ్రామీణ ప్రాంతాలో ్లని బాలింతలు, చూలింతలు, నవజాత శిశువుల్లో రక్తహీనత ప్రధాన సమస్యగా ఉందన్నారు.ఈ నేపథ్యంలో వారికి మంచి పౌష్టి కాహారం అందచేయాల్సి న బాధ్యతను అధికారులు కచ్చితంగా గుర్తించాలన్నారు.

వైఎస్సా ఆర్ సంపూర్ణపోషణప్లస్,వైఎస్సా ర్‌సంపూర్ణ పోషణ పథకాలను ద్వారా వారికి ప్రయోజనాన్ని కల్పించడంలో అలసత్వాన్ని సహించేది లేదన్నారు. వారికి నిర్దేశించిన పౌష్టికాహారం, గుడ్లు అన్ని వారి చేతికి అందాలన్నారు.బాలింతలు,చూలింతల్లో రక్తహీనత కీలక సమస్యగా ఉందన్నారు.ఈ సమస్యలను అధిగమించడానికే మనం ఈ పథకాలను తీసుకుని వచ్చామనా ్నరు.ఈ పథకాల నిర్వాహణ విషయంలో జిల్లా కలెక్ ్టరు,జాయింట్ కలెక్టర్లు,స్త్రీ.శిశుసంక్షేమ శాఖాధికారులు నిరంత పర్యవేక్షణను కలిగివుండాలన్నారు.గ్రామ సచివా లయ ఉద్యోగులు,వాలంటీర్లు పథకం అమలు తీరుపై నిత్య నివేదికలను ఉన్నతాధికారులకు ఎప్పటికప్పుడు పంపించాలన్నారు. రా ష్ట్రంలో తగిన పోషకాహారంలేక అనేకమంది పిల్లలు,తల్లులు అనారోగ్యం పాలవుతున్నారని అనే విషయంలో పలు నివేదికలను మనం పరిశీలించామని సీఎం



శనివారం రాజ్యసభలో మాట్లాడుతున్న ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్

# అద్భుతం.. అమోఘం!

>> దుర్గాదేవి, వీరభద్ర స్వాములు ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయ మర్యాదలతో ఆలయ కమిటీ చైర్మన్ రమానందన్, ఆలయ కార్యనిర్వహణాధికారి నరసింహమూర్తి, సుప్రీం కోర్టు న్యాయమూర్తులకు మెమెంటోలను అందజేసి సత్కరించారు. వీరితోపాటు హైకోర్టు ఆఫ్ ఆంధ్రప్రదేశ్ న్యాయమూర్తి దుర్గా ప్రసాద్‌రావు, జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్‌కుమార్, పెనుకొండ సబ్ కలెక్టర్ అపూర్వ భరత్ ఎస్పీ మాధవరెడ్డి, అదనపు జిల్లా జడ్జి శైలజ, సీనియర్ సివిల్ జడ్జి శ్రీధర్, జూనియర్ సివిల్ జడ్జ్ రాజ్యలక్ష్మి, అడ్వకేట్లు రాజశేఖర్, ప్రసాద్‌రెడ్డి, సదాశివరెడ్డి, ఫణిభూషణ్, డిఎస్‌పి కన్జక్షన్, సిఐ ఈరన్న, ఎస్సై గోపి తదితరులు ఉన్నారు.

# అభివృద్ధిని సాధించి..

>> సందర్శనార్థం అనుమతించామన్నారు. ప్రతి ఒక్కరూ కొత్తభవనం కావాలనే చెప్పారని, అయితే నిర్ణయాలు తీసుకోలేదన్నారు. అందువల్లనే ధైర్యంగా నిర్ణయం తీసుకుని పూర్తిగా అమలుచేయడంవల్లనే కొత్తపార్లమెంటు భవనం వచ్చిందని మోడీ అన్నారు. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా హిజ్రాల్లో 17వేల మందికి ప్రత్యేక గుర్తింపుకార్డులు ఇచ్చామని,అంతేకాకుండా పద్మ అవార్డులతో వారిలో కొందరిని సత్కరించుకోగలిగా మన్నారు. కొవిడ్ మహమ్మారిని ఉదహరిస్తూ మోడీ గడచిన ఐదేళ్లలో ఈశతాబ్దంలోనే అతిపెద్ద సంక్షోభం కొవిడ్‌రూపంలో వచ్చిందని, అయినా కూడా సంక్షోభంనుంచి అధిగమించామన్నారు. జమ్ముకాశ్మీర్‌కు ప్రత్యేకహోదా ఇచ్చే అధికరణం రద్దుతోనేడు ఆరాష్ట్రప్రజలు స్వేచ్ఛగాజీవిస్తున్నాం న్నారు.

కాశ్మీర్‌ప్రజలు సామాజిక న్యాయానికి దూరం అయిపోయారని, మా ప్రభుత్వం తీసు కున్న నిర్ణయాలవల్ల వారికి సైతం సామాజిక న్యాయం అందుతున్నదన్నారు. 17వ లోక్‌సభలో 97శాతం ఉత్పాదకత చేకూరిందని ఇపుడు లోక్‌సభ ముగింపుదశకు వచ్చామని, 18వ లోక్‌సభలో కూడా నూటికి నూరుశాతం ఉత్పాదకత సాధించుకోగలమని మోడీ ధీమా ప్రకటించారు. కొవిడ్ సంక్షోభంలో మన ఎంపిలు తమ భత్యాల్లో 30శాతం కోత విధించుకుని సంఘీభావం ప్రకటించా రని, శతాబ్దంలోనే వచ్చిన సంక్షోభం నుంచి బయటపడేందుకు మన ఎంపిలు సమిష్టి కృషి చేసారన్నారు. సభా కార్యక్రమాల్లో నిరసనలు ఎదురయినా లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా ఎంతో సంయమనంతో అధిగమించారని అన్నారు. పార్లమెంటు క్యాంటీన్‌లో కూడా ప్రతినిధులందరికీ సబ్సిడీ ఆహారాన్ని అందించగలిగామన్నారు. అంతకుముందు బిజెపి ఎంపి సత్యపాల్‌సింగ్ రామ్ మందిర నిర్మాణం, ప్రాణప్రతిష్టలకు సంబంధించి చర్చకు తీర్మానాన్నిప్రవేశపెట్టారు. రాముడు ఉన్నచోటే హిందూమతం ఉందని, ధర్మాన్నిరక్షించే వారిని దేవుడు రక్షిస్తారని, దుష్టబుద్ధితో వ్యవహరించేవారికి ఆభగవంతుడి శిక్ష తప్పదని అన్నారు. శతాధిక వర్ష పార్టీ అయిన కాంగ్రెస్ పార్టీకి నేటి దుస్థితి దయనీయంగా మారిందని సత్యపాల్ అన్నారు. నిరంతరం శ్రీరాముని విగ్రహప్రతిష్టాపనను వ్యతిరేకించారని ఆయన గుర్తుచేసారు.

# తెలంగాణ బడ్జెట్‌లో 6 గ్యారెంటీలకు ప్రాధాన్యం

## రూ. 2,75, 891 కోట్లతో ఓటాన్ అకౌంట్ ప్రవేశపెట్టిన డిప్యూటీ సీఎం భట్టి

**హైదరాబాద్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త :** భారీ ఆర్థిక వృద్ధి క్షీణత నమోదైనప్పటికీ వెరువకుండా ఆరు గ్యారంటీల అమలే ప్రధాన లక్ష్యంగా తెలంగాణ కొత్త ప్రభుత్వ తొలి బడ్జెట్ రూ. 2,75,891కోట్ల అంచనాలకు పరిమితమైంది. సంపూర్ణ ప్రజా సంక్షేమాన్ని కాంక్షిస్తూ ఆరు గ్యారెంటీలకు అనూహ్య ప్రాధాన్యతతో నిధులను కేటాయించింది, శనివారం శాసనసభలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క 2024 24 ఓటాన్ అకౌంట్ బడ్జెట్ అంచనాలకు అందకుండా చరిత్రలో ఏ ప్రభుత్వం గత బడ్జెట్‌లకంటే ఊహకందని రీతిలో బడెజ్ట్ సైజ్ భారీగా తగ్గించుకుని రియలిస్టిక్ పంథాలో ప్రవేశ పెట్టింది. రెవెన్యూ వ్యయం రూ. 2,01,178 కోట్లుగా, మూలధన వ్యయం రూ. 29,669 కోట్లతో ప్రవేశ పెట్టిన ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ప్రస్తుత ఏడాది బడ్జెట్‌కంటే రూ. 15వేలకోట్ల తగ్గుదల సంతరించుకున్నది. ఈ బడ్జెట్‌లో కాంగ్రెస్ ఎన్నికల హామీగా ఇచ్చిన ఆరు గ్యారెంటీలకు అత్యంత ప్రాధాన్యతనిచ్చింది. మొత్తం రూ. 2.75 లక్షలకోట్లలో 19శాతం అంటే నిధులుగా రూ. 53196 కోట్లను ఆరు గ్యారెంటీలకే ప్రతిపాదించింది. ఇక పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధికి రూ. 40,080కోట్లతో, వ్యవసాయానికి రూ. 19746 కోట్లతో ప్రాధాన్య తనివ్వగా, నీటి పారుదల శాఖకు రూ. 28024 కోట్లను కేటాయించింది. ఈ బడ్జెట్ రూ. 4424 కోట్ల మిగులను ప్రతిఫలిస్తుండగా, ద్రవ్యలోటు రూ. 53227కోట్లను సంతరించుకుంది. ఎప్పటి వలెనే అప్పులు, సొంత వనరులు, పన్నుల రాబడులు, పన్నేతర ఆదాయాలపై భారీ ఆశలు పెట్టుకుని ఓటాన్ బడ్జెట్‌పై ప్రభుత్వం ఆశలు పెట్టుకుంది. మహాలక్ష్మి, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, చేయూత, యువ వికాసం, గృహజ్యోతి, రూ.500లకు సిలిండర్‌అందజేత పథకాలకు నిధులను కేటాయించి చిత్తశుద్ధిని చాటుకున్నది.

**తగ్గిన ఆర్థిక వృద్ధి...**

2023 24 ఆర్థిక ఏడాదిలో తెలంగాణ రాష్ట్ర స్థూల ఉత్పత్తి ప్రసుత ధరలతో పోలిస్తే రూ. 13,02,371 కోట్ల నుంచి రూ. 14,49,708 కోట్లకు పెరిగిందని అంచనావేశారు. దీంతో రాష్ట్ర ఆర్థిక వృద్ధి 14.7శాతంనుంచి 11.3శాతానికి తగ్గింది. ఈ నేపథ్యంలో రియలిస్టిక్ బడ్జెట్‌కు ప్రభుత్వం పెద్దపీట వేసింది.

**రాకడ...పోకడ...**

ఆర్థిక వృద్ధిరేటు తగ్గినప్పటికీ రెవెన్యూ రాబడులను రూ. 2,05,601కోట్లుగా ప్రతిపాదించింది. అయితే గత ప్రభుత్వ తరహాలో ఇబ్బడి ముబ్బడిగా కాగితాలపై అసాధ్యమైన కేంద్ర పన్నుల వాటా నిధులను ఆశించలేదు. గత ప్రభుత్వం ఏడాదిలో రూ. 41వేల కోట్లను ప్రతిపాదించిన కేంద్ర పన్నుల వాటాను తాజా బడ్జెట్‌లో కేవలం రూ. 25,639కోట్లకు ప్రతిపాదించారు. దీంతో ప్రస్తుత ఏడాది రూ. 2.90 లక్షల కోట్లలో ఈ ఒక్క పద్దులోనే రూ. 20వేల కోట్ల మేర తగ్గుదల నమోదు చేశారు. ఇక తాజా బడ్జెట్‌లో పన్నుల ఆదాయం రూ. 1,38,228కోట్లలో ఎంత మేర పన్నుల పెంపు అనేది పూర్తిస్థాయి బడ్జెట్‌లో వెల్లడికానుంది.

# సిద్ధాంతాలు లేవు

>> చంద్రబాబు ఏనాడు రాష్ట్రంలో సంపద సృష్టించలేదని విమర్శించారు. రాష్ట్ర ప్రజల కొనగోలు శక్తి పెరిగిందని రిజర్వ్ బ్యాంకు మాజీ గవర్నర్ సుబ్బారావు చెప్పారని గుర్తుచేశారు. ఇక పవన్ కల్యాణ్ ఆశతో పార్టీ పెట్టారో ఆశయం కోసం పెట్టారో తేల్చి చెప్పాలని డిమాండ్ చేశారు. ఆశయాలతో వచ్చిన పార్టీలనే ప్రజలు నమ్ముతారని హితవుపలికారు. మంచి ఆశయాలతో ప్రారంభమైన ఎన్టీఆర్ పార్టీని చంద్రబాబు నాశనం చేశారని ఫైర్ అయిన ఆయన కాపు సామాజిక వర్గాన్ని ఆదుకోవాలనే ఆశయంతో చిరంజీవి పార్టీ ప్రారంభించారు. రాజ్యసభ దక్కించుకోవాలని ఆశతో పార్టీని కాంగ్రెస్‌లో కలిపేశారని దుయ్య బట్టారు. ఇక తండ్రి ఆశయాల కోసం వైఎస్ జగన్మోహన్ రెడ్డి పార్టీ ప్రారంభిం చారు. ఆరోగ్యశ్రీ ఫీజు రీయింబర్స్‌మెంట్ పెన్షన్ తండ్రి ప్రవేశపెట్టిన ప్రతి పథకాన్ని విస్తృతం చేసి చూపించారు సిఎం జగన్‌అని ప్రశంసలుకురిపించారు. రాష్ట్రంలో పేదరికం 16శాతంనుండి 4 శాతానికి తగ్గిందన్నారు.

# చీలిక రానివ్వం

>> అభిప్రాయాలు, సందేహాలు ఐమైనా ఉంటే జనసేన పార్టీ రాజకీయ కార్యదర్శి పి.హరిప్రసాద్ దృష్టికి తీసుకుని రావాలని సూచించారు. తద్వారా కార్యకర్తలు ఆలోచనలు పార్టీకి చేరుతాయన్నారు. పొత్తులపై ప్రకటనలు చేసే వారి నుంచి వివరణ తీసుకోవాలని పార్టీ నాయకులను ఆదేశించాన న్నారు. పార్టీలో ప్రతి కార్యకర్త మనోభావాన్ని అంతర్గత సమావేశాల్లో చెప్పండి.గౌరవిస్తాం, బయట మాట్లాడితే చర్యలుంటాయ న్నారు.

## పార్లమెంటు ఉభయ సభలు

# నిరవధిక వాయిదా

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10:** పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు ముగిసాయి. లోక్‌సభ రాజ్య సభలను నిరవధిక వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి ప్రహ్లాద్‌జోషి సమావేశం అనంతరం మీడియాతోమాట్లాడుతూ ఈ సమావేశాల్లో 221 బిల్లులు ఆమోదం పొందాయని, స్వల్ప అంతరాయాలు మినహా సభలు సజావుగా ముగిసాయన్నారు. ప్రధానిమోడీ నేతృత్వంలోఈఐదేళ్ల కాలం ఎంతో సజావుగా నడిచిందని, చరిత్రాత్మక బిల్లులు ఆమోదించామన్నారు. 17వ లోక్‌సభ, రాజ్యసభ సభ్యులు ఈసభలో కొనసాగడం చరిత్రలో మరిచిపోలేని కాలమని పేర్కొన్నారు. కొత్తపార్లమెంటు భవనం ప్రారంభించుకో గలిగామని, కొత్త సభ్యులంతా కూడా కొత్త పార్లమెంటు భవనానికి వచ్చారని, పాతతరం నేతలందరూ పాతభవనంలోనే గడిపారని గుర్తుచేసారు. కీలకమైన ప్రతిష్టాత్మక బిల్లులు ఆమోదించామని, మరో వెయ్యేళ్లకాలం పాటు చరిత్రలో స్మరించుకునేవిధంగా అయోధ్య రామ మందిరం గుర్తుండిపోతుందని మోడీ హయాంలోనే సాధించుకోగలిగామని ప్రహ్లాద్ జోషి చెప్పారు. మరికొద్దిరోజుల్లో లోక్‌సభ ఎన్నికలకు నోటిఫికేషన్ వెలువడనున్న నేపథ్యంలో ఈ ఐదేళ్లకాలంలో ఎన్నో విశిష్ట కార్యక్రమాలు కీలకనిర్ణయాలు తీసుకోగలిగామని, ఈ ఐదేళ్ల కాలంలో ఇదే చివరి లోక్‌సభ అవుతుందని, వచ్చే 18వ లోక్‌సభలో కూడా ఎన్డీయే కూటమిని ప్రజలు ఆశీర్వదిస్తారని కేంద్రమంత్రి ధీమా వ్యక్తంచేసారు.

# ఆలోచిస్తున్నాం..

>>పోటీ చేస్తామన్నారు.అక్కడ కొన్ని రాష్ట్రాలో తమ పార్టీ ఆధ్వర్యంలోని ఎన్డీఏ కూటమి అత్యంత సామర్థ్యవంతంగా ఎదురులేని స్థితిలో ఉందన్నారు. అక్కడ తమ కూటమి ఎప్పటి మాదిరిగానే విజయం దిశలో ఉంటుందన్నారు.దక్షిణాది రాష్ట్రాల్లోను ప్రధాని మోడీ సమ్మోహిత శక్తి గణనీయంగా ఉందన్నారు.ఆ రాష్ట్రాలో ఇప్పుడు తమ పార్టీ నిర్ణయాత్మక శక్తిగా ఉందన్నారు.ఈ రాష్ట్రాలో తమ పార్టీ ఒంటరిగా పోటీ చేసిన గణనీయ విజయాన్ని సాధించే అవకాశాలు లేకపోలేదన్నారు. టిడిపితో ఆంధ్రాలో పొత్తు, చంద్రబాబు ఇటీవల ఆయనతో కలిసిన అంశాలను మీడియా దగ్గర ప్రత్యేకించి ప్రస్తావించలేదు.

ఈ క్రమంలో టిడిపి బిజెపితో పొత్తుపై ఆశలు పెట్టుకునే ఉందని ఆ పార్టీ వర్గాలు చెబుతున్నా, అమిత్‌షా వ్యాఖ్యలు మరో ఉన్నాయి.

# ఘోర ప్రమాదం

>> రహదారిపై శనివారం తెల్లవారుజామున 2.30 గంటల సమీపంలో మూడు వాహనాలు ఢీకొన్న సంఘటనలో ముగ్గురు డ్రైవర్లు, నలుగురు ప్యాసింజర్లు మృత్యువాత పడ్డారు. 30 మంది పైచిలుకు ప్రయాణీకులు క్షతగాత్రులయ్యారు. కావలి సమీపంలోని ముసునూరు జాతీయ రహదారిపై హైదరాబాద్ నుంచి కాళహస్తికి వెళుతున్న పశువుల లారీని వెనుకనుంచి వస్తున్న ఐరన్‌తీగల లోడు లారి ఢీకొట్టింది. దీంతో లారీ అదుపు తప్పి డివైడర్‌ను దాటి చెన్నయ్ నుంచి హైదరాబాద్‌కు వెళుతున్న కావేరి ట్రావెల్ బస్సు ను ఢీకొట్టింది. ఈ ఘోర రోడ్డు ప్రమాదంలో 7 మంది చనిపోయారు. రెండు లారీలు, బస్సు నుజ్జునుజ్జు అయ్యాయి. హాహాకారాలతో ఆ ప్రాంతం శోక సముద్రమైంది. ట్రాఫిక్ జామ్ అయ్యింది. పశువుల లోడులారి తిరగబడిపోయింది. పశువులు కూడా కొన్ని మృత్యువాతపడ్డాయి. ఐరన్ తీగల చుట్టలు రోడ్డుమీద పడిపోయాయి. చిమ్మచీకట్లో కొంత మంది ట్రావెల్‌బస్సు అద్దాలుపగలగొట్టుకుని బయటపడి ప్రాణాలను కాపాడుకున్నారు. కొంత మంది అక్కడినుంచే మెరుగైనచికిత్స కోసం వెళ్లిపోయారు. కావలి, నెల్లూరు, ఒంగోలు వైద్య శాలలకు మెరుగైన వైద్యం కోసం ప్రయాణీకులను తరలించారు.

**రోడ్డు ప్రమాదంలోని మృతులు వీరే...**

ఈ ప్రమాదంలో చెన్నయ్ కాంచీపురానికి చెందిన బస్సు డ్రైవర్ మునుస్వామి తంబిరాన్ (36), పశువుల లారీ క్లీనర్ పోలీసు పటేల్ దీపక్ (29), ఐరన్ తీగలలోడు లారీ డ్రైవర్ సోంటి వేణు (23), కృష్ణాజిల్లా ఏసుపురం నాగాయలంక గ్రామానికి చెందిన ప్రయాణీకుడు కొప్పోడి తమ్మిస్వామి (30), హైదరాబాద్‌కు చెందిన అటల్ రూప (30), నర్సాపురంకు చెందిన అంజు సురేష్ (33), గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందారు. వీరిలో ఇద్దరు అక్కడికక్కడే చనిపోయారు. మరో ఐదు మంది వైద్యశాలలకు తరలిస్తుండగా చనిపోయారు. కావేరి ట్రావెల్ బస్సు లో ఇద్దరు డ్రైవర్లు క్లీనర్‌తో సహా 45 మంది ప్రయాణిస్తు న్నారు. పశువుల లారీలో ముగ్గురు, ఐరన్ తీగలలోడులారీలో ఇద్దరు ప్రయాణిస్తున్నారు. ఈ ప్రమాదంలో ముగ్గురు డ్రైవర్లు, నలుగురు ప్యాసింజర్లు మృతిచెందారు. బంధువుల రాకపోకలతో కావలి వైద్యశాలలో రోదనలమయమైంది. సంఘటన ప్రదేశానికి జిల్లా ఎస్పీ డాక్టర్ తిరుమలేశ్వరరెడ్డి, అడిషనల్ ఎస్పీ సౌజన్య, జాయింట్ కలెక్టర్, ఆర్డీఓ శీనానాయక్, కావలి డిఎస్పీ వెంకటరమణ, ట్రాన్స్‌పోర్ట్ అధికారులు, కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి, కావలి టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి కావ్య క్రిష్ణారెడ్డి, రూరల్ సిఐ శ్రీనివాస గౌడ్, పోలీసు సిబ్బంది సంఘటన ప్రదేశాన్ని పరిశీలించి చర్యలు చేపట్టారు.

**మూడు గంటల పాటు స్తంభించిన ట్రాఫిక్....**

కావలి సమీపంలోని ముసునూరు జాతీయ రహదారిపై జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో దాదాపు మూడు గంటలపాటు ట్రాఫిక్ స్తంభించిపోయింది. జాతీయ రహదారికి ఇరువైపులా వాహనాలు రోడ్డు మీద నిలబడడంతో వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగింది. అధికారులు భారీ క్రేన్ల సహాయంతో ప్రమాదంలో చిక్కుకున్న మూడు వాహనాలను పక్కన పెట్టించారు. దీంతో వాహనాల రాకపోకలకు సుగమమైంది.

SINGAM KUIL WHITE SATURDAY
DrawDate on:10/02/24

| DAY - SINGAM SERIES Dr No:225 | DAY - KUIL SERIES Dr No:225 |
|---|---|
| 1st Prize Rs.100000/- 472381 | 1st Prize Rs.100000/- 681242 |
| 2nd Prize Rs.7000/- 02138 | 2nd Prize Rs.7000/- 85044 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 00934 07694 13404 29376 37459 | 04853 18733 27456 31697 36404 |
| 47290 89462 72210 72428 90042 | 42143 73165 82214 89246 89580 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1010 1219 2327 2462 2602 3357 9940 | 5423 1359 2157 2646 4080 5328 5581 |
| 7355 7464 8051 | 5882 8234 9380 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0189 0313 2343 4136 4711 5739 5983 | 0313 1983 4078 4277 5887 8267 8952 |
| 7726 8627 8160 | 7407 9560 9821 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0036 2026 3315 4741 6330 7563 8595 | 0003 1366 3107 4650 5610 7159 9615 |
| 0158 2062 3529 4864 6259 7723 8707 | 0288 1695 3240 4658 5674 7208 9080 |
| 0327 2224 3345 4906 6478 7938 8921 | 0731 1751 3309 4688 6007 7331 9161 |
| 0601 2247 3386 5096 6525 7956 8954 | 0753 1925 1465 4800 6013 7486 9198 |
| 0647 2259 3457 5181 6506 8004 9110 | 0784 1941 1478 4947 6057 7528 9311 |
| 0956 2271 3785 5223 6560 8086 9152 | 0816 2196 1499 5256 6077 7569 9333 |
| 1093 2350 3880 5456 6604 8093 9271 | 0887 2203 3546 5278 6166 7676 9530 |
| 1158 2610 3888 5493 6780 8160 9667 | 1116 2296 3801 5295 6233 8066 9603 |
| 1376 2822 4058 5563 6773 8284 9782 | 1156 2567 4051 5316 6242 8295 9822 |
| 1524 2553 4130 5591 4897 8306 9716 | 1181 2813 4137 5335 6360 8414 9842 |
| 1613 2625 4138 5608 6919 8364 | 1172 2890 4151 5366 6513 8459 |
| 1618 2678 4275 5783 6972 8374 | 1285 2837 4212 5408 6663 8656 |
| 1632 3084 4196 6123 7160 8437 | 1350 2930 4219 5463 6698 8872 |
| 1836 3085 4566 6126 7313 8484 | 1395 2990 4615 5476 6838 8956 |
| 1977 3135 4685 6134 7538 8594 | 1401 3002 4645 5553 7099 9002 |

ROSA DEAR DIAMOND SATURDAY
DrawDate on:10/02/24

| DAY - ROSA SERIES Dr No:225 | DAY - DEAR SERIES Dr No:225 |
|---|---|
| 1st Prize Rs.100000/- 995143 | 1st Prize Rs.100000/- 568268 |
| 2nd Prize Rs.7000/- 09475 | 2nd Prize Rs.7000/- 66328 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| [illegible] | [illegible] |

THANGAM VAIRAM SKILL SATURDAY
DrawDate on:10/02/24

| DAY - THANGAM SERIES Dr No:225 | DAY - VAIRAM SERIES Dr No:84 |
|---|---|
| 1st Prize Rs.100000/- 328904 | 1st Prize Rs.50000/- 313493 |
| 2nd Prize Rs.7000/- 15218 | 2nd Prize Rs.7000/- 29711 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| [illegible] | [illegible] |

MALLANGHAM MANI SKILL SATURDAY
DrawDate on:10/02/24

| DAY - MALLANGHAM SERIES Dr No:225 | DAY - MANI SERIES Dr No:84 |
|---|---|
| 1st Prize Rs.100000/- 157752 | 1st Prize Rs.50000/- 761945 |
| 2nd Prize Rs.7000/- 02530 | 2nd Prize Rs.7000/- 92338 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| [illegible] | [illegible] |

KUBARAN VISHNU NAVE SATURDAY
DrawDate on:10/02/24

| DAY - KUBARAN SERIES Dr No:225 | DAY - VISHNU SERIES Dr No:225 |
|---|---|
| 1st Prize Rs.50000/- 824438 | 1st Prize Rs.50000/- 762407 |
| 2nd Prize Rs.7000/- 42575 | 2nd Prize Rs.7000/- 32956 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.1800/- |
| [illegible] | [illegible] |

SWARNALAKSHMI LION GOLD SATURDAY
DrawDate on:10/02/24

| DAY - SWARNALAKSHMI SERIES Dr No:84 | DAY - LION SERIES Dr No:84 |
|---|---|
| 1st Prize Rs.50000/- 351431 | 1st Prize Rs.50000/- 858137 |
| 2nd Prize Rs.3500/- | 2nd Prize Rs.7000/- 26795 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.1500/- |
| [illegible] | [illegible] |

## వారం - వర్జ్యం

తేది : 11-02-2024, ఆదివారం.
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
మాఘ మాసం, ఉత్తరాయణం
శిశిర ఋతువు, శుక్లపక్షం
శు.విదియ రా.9.09, శతభిష సా.5.38
వ.రా.11.19-12.44
దు.సా.4.39-5.25 ధనిష్ఠ కార్తె
శుభసమయం ఉ.7.00-8.00
రాహుకాలం-సా.4.30-6.00 వరకు

## వార్తాఫలం

**మేషం :** సంఘంలో హోదా, పలుకుబడి కలిగిన వారితో పరిచయాలు పెంచుకుంటారు.

**వృషభం :** దీర్ఘకాలికంగా వేధిస్తున్న సమస్యలకు గాను పరిష్కార మార్గం లభిస్తుంది. ఋణాలను తీరుస్తారు.

**మిథునం :** సహోదర వర్గంతో స్వల్పమైన ఘర్షణలు చోటు చేసుకుంటాయి.

**కర్కాటకం :** మిత్రుల ద్వారా ఉపయుక్తమైన సమాచారం తెలుసుకుంటారు.

**సింహం :** ఉద్యోగాల్లో విజయం సాధిస్తారు. భాగస్వామ్య వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి.

**కన్య :** విద్యాపరంగా నూతన కోర్సులను అభ్యసించే విషయంపై దృష్టిని కేంద్రీకరిస్తారు.

**తుల :** సిద్ధాంతాలకు కట్టుబడే వ్యక్తిగా మంచి పేరును సంపాదిస్తారు.

**వృశ్చికం :** రాజకీయ పారిశ్రామిక రంగాల వారికి విదేశీ పర్యటనలు ఉంటాయి. నూతన అవకాశాలు.

**ధనుస్సు :** ఉద్యోగులకు హోదాలు లభిస్తాయి. పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు.

**మకరం :** స్థిర భూముల క్రయవిక్రయాలలో లాభాలు పొందుతారు. వాహన యోగం.

**కుంభం :** కుటుంబ సభ్యులను కలిసి ఆనందంగా గడుపుతారు. కళాకారులను ప్రోత్సహిస్తారు.

**మీనం :** సినీ స్పోర్ట్స్ వంటి రంగాలు ఒకింత పురోభివృద్ధిలో ఉంటాయి.

- శ్రీమతి [illegible], హైదరాబాద్



# ఎన్నికల్లో సీఎం జగన్‌ను ఎదుర్కొనే దమ్ము టిడిపికి లేదు

## - మాజీ మంత్రి పేర్నినాని

**విజయవాడ,ఫిబ్రవరి10,ప్రభాతవార్తప్రతినిధి:** ఎన్నికల్లో సీఎం జగన్‌ను ఎదుర్కొనే దమ్ము, దౌర్యం టీడీపీకి లేదని మాజీ మంత్రి.వైకాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి పేర్నినాని వ్యాఖ్యానించారు. ఒకప్పుడు ప్రధాని నరేంద్రమోడీ దోసెడుమట్టి,చెంబుడు నీరు ఇచ్చి ఏపీని మోసం చేసారని టీడీపీ ఆరోపంచిందన్నారు. కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేసిన చంద్రబాబు ఇప్పుడు ఎన్నికల్లో ఒంటిరిగా నిలబడేశక్తి లేక పవన్‌ను,బీజేపీని తీసుకొస్తున్నారని ఎద్దేవా చేశారు.ఏపీకి బిజేపీ ఏం చేసిందో చెప్పాలని డిమాండ్ చేశారు.ప్రత్యేక హోదా ఇచ్చిందా, పోలవరం పూర్తి చేసిందా,కడప సీల్ట్ ప్లాంట్ కట్టిందా,రైల్వే జోన్ ఇచ్చిందా?అని ప్రశ్నించారు. అమరావతి కోసం దోసెడుమట్టి, చెంబుడునీరు ఇచ్చారని కేంద్రప్రభుత్వంపై టీడీపీనే చేసిన విమర్శలు గుర్తున్నాయన్నారు. .రాష్ట్రానికి చేసిన పాపాలకు చంద్రబాబు,బీజేపీ క్షమాపణలు చెపుతారా అని ప్రశ్నించారు.లేదా సిగ్గు,ఎగ్గు లేకుండా జనం మధ్యకు వస్తారా అని అన్నారు.అధికారం కోసం చంద్రబాబు ఏ గడ్డైనా కరుస్తారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. భార్యాపిల్లలు లేని వ్యక్తి మోదీ అని చంద్రబాబు తిట్టారన్నారు. ఇప్పుడు ఆయనతో కలిసి పోటీ చేయడపై ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.చంద్రబాబు ప్రజలను నమ్మించడానికి ఢిల్లీ వెళ్ళి ఫెక్ సర్వే చేయించుకున్నారన్నారు.



# పద్మావతిఅమ్మవారికి లక్ష్మీకాసుల హారం

**తిరుపతి,ఫిబ్రవరి 10ప్రభాతవార్తప్రతినిధి:** తిరుచానూరులో కొలువైన పద్మావతిఅమ్మవారికి విదేశీ భక్తులు లక్ష్మీకాసుల హారాన్ని బహుకరించారు. శనివారం మధ్యాహ్నం యుఎస్‌లో స్థిరపడిన హైదరాబాద్‌కు చెందిన అశ్వినీపుప్పాల కుటుంబం తిరుచానూరుకు చేరుకున్నారు. పద్మావతి అమ్మవారికి తయారుచేయించిన 120 గ్రాముల బంగారు లక్ష్మీకాసుల హారం 9.22 లక్షల రూపాయలు విలువైనది అమ్మ వారికి సమర్పించారు. ఆలయంలో డిప్యూటీ ఇఒ రాజ గోపాల్, సూపరింటెండెంట్ శేషగిరి, ఆలయ అధికారులకు దాతలు ఈ కాసుల హారం అంద జేసి అమ్మవారి కుంకుమార్చనలో పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణతోనే ప్రజారోగ్యం

## సమాజ ఆరోగ్య ప్రాథమిక సూత్రాలను గుర్తించాలి

## వైద్యఆరోగ్యప్రత్యేక ప్రధాన కార్యదర్శి కృష్ణబాబు



**విజయవాడ ఫిబ్రవరి 10 ప్రభాతవార్త ప్రతినిధి :** పర్యావరణ పరిరక్షణతోనే ప్రజారోగ్యం ముడిపడి వుందని వైద్య ఆరోగ్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ముద్వాతిరుమల కృష్ణబాబు స్పష్టం చేశారు. విజయవాడలోని సమావేశ మందిరంలో నిర్వహించిన మల్టీ స్టేక్ హోల్డర్స్ సెన్సిటైజేషన్ వర్క్ షాప్ ఫర్ ఒన్ హెల్త్ యాక్షన్ ప్లాన్ ఫర్ ఆంధ్రప్రదేశ్ వర్క్ షాప్ లో ముఖ్య అతిధిగా పాల్గొన్న ఆయన కీలక ప్రసంగాన్ని చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్క్ షాప్ కు హాజరైన వారి ఆలోచనా విధానాలు, నైపుణ్యాల కలయిక, సహకార బహుళ రంగాల విధానం ద్వారా మనం ఎదుర్కొంటున్న సంక్లిష్ట ఆరోగ్య సవాళ్లను పరిష్కరించడంలో భాగస్వాయనయ నిబద్ధతను ప్రతిబింబిస్తోందన్నారు. సమాజ ఆరోగ్య యొక్క ప్రాథమిక సూత్రాలను గుర్తించడం చాలా అవసరమన్నారు. ఈ విధానం మానవ, జంతువు ఆరోగ్య మరియు పర్యావరణం యొక్క పరస్పర అనుసంధానాన్ని నొక్కి చెబుతోందన్నారు. విభాగాలు మరియు ఆయా రంగాలలో సమన్వయంతో కూడిన చర్య యొక్క అవసరాన్ని నొక్కి చెబుతుందన్నారు. ఒన్ హెల్త్‌ని అవగాహన చేసుకోవటం ద్వారా మన జనాభా యొక్క ఆరోగ్య మన పర్యావరణ వ్యవస్థలు మరియు వాటిలో నివసించే జంతువుల శ్రేయస్సుతో ముడిపడి ఉందన్న విషయం మనకు అర్థమవుతుందన్నారు. అనేక ఇతర రాష్ట్రాల మాదిరిగానే ఆంధ్రప్రదేశ్ కూడా సాంప్రదాయ సరిహద్దులను దాటి అనేక ఆరోగ్య సవాళ్లను ఎదుర్కొంటోందన్నారు. జంతు సంబంధిత వ్యాధుల నుండి యాంటీమైక్రోబయల్ రెసిస్టెన్స్ వరకు మరియు పర్యావరణ కాలుష్యం నుండి ఆహార భద్రత వరకూ మన సవాళ్ల పరిధి చాలా విస్తృతమైనదని ఆయన స్పష్టం చేశారు. ఒన్ హెల్త్ ద్వారా ఈ సవాళ్లను అర్థం చేసుకోవడం మరియు పరిష్కరించడం ద్వారా నివారణ గుర్తించడం మరియు ప్రతిస్పందన కోసం మరింత ప్రభావ వంతమైన వ్యూహాలను అభివృద్ధి చేయవచ్చునని ఆయన అభిప్రాయపడ్డారు. సహకార మరియు సమన్వయం యొక్క ప్రాముఖ్యతను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర స్థాయి జూనోసిస్ కమిటీలను ఏరానపటు చేయడానికి నిర్ణయాత్మక చర్యలు తీసుకుంటోందని ఆయన చెప్పారు. ఆరోగ్యం మరియు కుటుంబ సంక్షేమం పశుసంవర్థక పర్యావరణం మరియు వాతావరణ మార్పులు అటవీ మరియు వన్యప్రాణులు, మత్స్య మరియు ఆక్వాకల్చర్ పంచాయితీ రాజ్ మరియు మున్సిపల్ కార్పొరేషన్‌తో సహా కీలక శాఖల ప్రతినిధులతో కూడిన ఈ కమిటీలు ఒన్ హెల్త్ విధానానికి మూలస్తంభంగా పనిచేస్తాయన్నారు. విభిన్న దృక్కోణాలు మరియు నూపుణ్యాన్ని ఒకచోట చేర్చడం ద్వారా, విస్తరిస్తున్న ఆరోగ్య ప్రమాదాలను బాగా గుర్తించగలమని నివారణా విధానాలకు ప్రాధాన్యతనిచ్చి వాటిని పరిష్కరించుకోగలమని అన్నారు. ఆరోగ్య ప్రమాదాల యొక్క డైనమిక్ స్వభావం చురకైన మరియు అనుకూల ప్రతిస్పందనను కోరుతుందని ఆయన గుర్తు చేశారు.


ఇటీవలి కాలంలో నిపా వైరస్ మరియు గ్లాండర్స్ వంటి జంతు సంబంధిత వ్యాధుల వ్యాపినత ఇతర ఆరోగ్య ప్రమాదాల పట్ల అప్రమత్తంగా వుండటం మరియు ప్రతిస్పందించడం యొక్క ప్రాముఖ్యతను మనకు గుర్తు చేస్తోందన్నారు. కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ యొక్క సిఫార్సులను ప్రభావితం చేయడం ద్వారా మరియు తమ ప్రాధాన్యతలను నిరంతరం తిరిగి అంచనా వేయడం ద్వారా తమ ప్రతిస్పందన ప్రయత్నాలు బలంగా మరియు ప్రభావవంతంగా ఉన్నాయనే విషయన్ని తాము నిర్ధారించుకోగలుగుతున్నామన్నారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఒన్ హెల్త్ యాక్షన్ ప్లాన్ కేవలం డాక్యుమెంట్ మాత్రమే కాదని ఆయన స్పష్టం చేశారు. ఇది పరిస్థితిని మరింత మెరుగుపర్చటానికి మరియు తమ సమూహాల శ్రేయస్సును మెరుగుపరచడానికి ఒక బ్లూప్రింట్ గా ఉపయోగపడుతుందని ఆయన

# తిరుమలలో మఠం అక్రమనిర్మాణాలపై విచారణ !

## - హైకోర్టుఅడ్వకేట్ కమిషనర్ తనిఖీలు

## - అయిదంతస్తులు నిర్మిస్తుండటంపై హైకోర్టులో ఫిర్యాదు



**తిరుపతి,ఫిబ్రవరి 10ప్రభాతవార్తప్రతినిధి:** సాక్షాత్తు కలియుగవైకుంఠవాసుడు శ్రీవేంకటేశ్వరస్వామి కొలువైన తిరుమలకొండపై నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేటు వ్యక్తులు,మఠాల నిర్వాహకులు భవనాలను నిర్మించడం నిషేధం, అలాంటిది ఓ మఠానికి తిరుమలతిరుపతి దేవస్థానం గత పాలకమండలి, అధికారులు ఏకంగా నిబంధనలకు విరుద్ధంగా స్థలాన్ని కేటాయించి, ఇదివరకు ఉన్న మఠం భవనానికి అనుబంధంగా ఐదంతస్తులభవన నిర్మాణానికి అనుమతివ్వడం ప్రజాసంఘాలు, ప్రతిపక్ష పార్టీలు భగ్గుమాన్నాయి. అధికారపార్టీకి చెందిన స్వామిగా చలామణి అవుతున్న ఆయనకు చెందిన ఈ మఠం విస్తరణకు టిటిడి స్థలాన్ని ఇవ్వడం, ఆపై చట్టవిరుద్ధంగా అనుమతులివ్వడంపై గతంలోనే ఈ విషయంపై ఆందోళన వ్యక్తమయ్యాయి. అయితే ఇప్పటివరకు ఐదంతస్తుల భవనం నిర్మాణం కూడా చకచకా పూర్తయ్యింది. టిటిడి దీనిపై చూసీచూడనట్లు ఉండటంతో కొందరు హైకోర్టును ఆశ్రయించారు. హైకోర్టు ఆదేశాలతో నిర్మాణపనులు కూడా ఆగాయి. ఈ నేపధ్యంలో తిరుమలలో ఉన్న ఇతర మఠాల కంటే ఏకంగా ఓ మఠానికి ప్రాధాన్యతనిస్తూ నిబంధనలు ఉల్లంఘించడంపై శనివారం హైకోర్టు అడ్వకేట్ కమిషనర్ వివేకానందవిరూపాక్షి తిరుమలకు చేరుకున్నారు. ఆ మఠం అక్రమనిర్మాణాలపై టిటిడి రెవెన్యూవిభాగం అధికారులతో కలసి మఠం పరిసరాల్లో ఉన్న స్థలాన్ని, మరో మఠానికి చెందిన స్థలం కూడా ఆక్రమించుకున్నారనే ఆరోపణలపై ఆ స్థలాన్ని తనిఖీ చేశారు. పూర్తిగా మఠంకు సంబంధించిన వివరాలు సేకరించారు. ఈ వివరాలన్నీ హైకోర్టు అడ్వకేట్‌కు నివేదించనున్నారు. ఓ మఠం అక్రమనిర్మాణాలపై హైకోర్టులో 14వతేదీ విచారణ జరగనున్న నేపధ్యంలో శనివారం కమిషనర్ రావడం, ఇక్కడ పరిశీలించడం ఇప్పుడు సంచలనంగా మారింది. తిరుమలలో ప్రతిపక్షపార్టీలతో బాటు అమ్‌ఆద్మీకి చెందిన పార్టీ నేతలు కూడా అడ్వకేట్ కమిషనర్‌ను కలసి వివరాలు వెల్లడించారు. ఇప్పుడు తిరుమలలో ఏ మఠానికి లేనంత ప్రాధాన్యత ఓ మఠంకు కేటాయించడం, అందులోనూ అధికారపార్టీ నేతలకు ఆ స్వామి అంటకాగుతుండటం మరీ చర్చనీయాంశంగా మారింది. ఈ విషయంపై తిరుమలలోని మఠం నిర్వాహకులు మాత్రం ఈ స్థలం కొనుగోలుచేశామని ,అందులోనే నిర్మాణాలు చేపట్టామని చెబుతున్నారు. మరీ 14వతేదీ హైకోర్టులో ఈ కేసు విషయంగా ఏమి తేలనుందనేది వేచిచూడాల్సిందేనని అమ్‌ ఆద్మీపార్టీ నేతలు చెబుతున్నారు.

## తిరుపతి లోక్‌సభ ఉపఎన్నికల దొంగ ఓట్ల వ్యవహారంలో

# మరొకరు సస్పెన్షన్

**విజయవాడ,ఫిబ్రవరి10,ప్రభాతవార్తప్రతినిధి:రుపతి** లోక్‌సభ ఉప ఎన్నికల సందర్భంగా దొంగ ఓట్ల వ్యవహారం ఇప్పటికి అధికారులను టెన్షన్‌కు గురిచేస్తోంది.ఎన్నికల కమీషన్ ఆదేశాలకు అనుగుణంగా పలువురు అధికారు సస్పెండ్ అయ్యారు.మరొకరు తాజా సస్పెండ్ అయ్యారు. బయటి వ్యక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి తిరుపతిలో ఓటేశారంటూ విపక్షాలు ఆరోపించాయి. ఈవ్యవహారంలో ఇప్పటికే అన్నమయ్య జిల్లా కలెక్టర్ గిరీషాను సస్పెండ్ చేశారు. తాజాగా మరో అధికారిపై వేటు పడింది. విజయవాడ మెప్మా అసిస్టెంట్ డైరెక్టర్ చంద్ర మౌళీశ్వరరెడ్డి నేడు సస్పెండ్ అయ్యారు. 2021లో తిరుపతి ఉప ఎన్నికలు జరిగిన సమయంలో చంద్రమౌళీశ్వరరెడ్డి తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ అసిస్టెంట్ కమిషనర్ గా ఉన్నారు. ఆతర్వాత ఆయన విజయవాడ మెప్మా అసిస్టెంట్ డైరెక్టర్‌గా బదిలీ అయ్యారు.

# తిరుమల సమాచారం

## నగరసంకీర్తనంతో పురందరదాసు ఆరాధన మహోత్సవాల ముగింపు



**తిరుమల,ఫిబ్రవరి 10ప్రభాతవార్తప్రతినిధి:** అఖిలాండకోటి బ్రహ్మాండనాయకుడు శ్రీవేంక టేశ్వరస్వామి ప్రియభక్తుడు పురందరదాసు ఆరాధన మహోత్సవాలు నగరసంకీర్తనతో శని వారం ముగిశాయి. మూడురోజులపాటు జరి గిన పురందరదాసు ఆరాధనమహోత్సవాల్లో శనివారం ఉదయం ఆస్థానమండపంలో సుప్ర భాతం, సామూహిక భజన, నగం సంకీర్తనం, హరిదాస రంజని కళాకారులతో సంగీత కార్యక్రమం నిర్వహించారు. టిటిడి దాస సాహిత్య ప్రాజెక్టు ప్రత్యేక అధికారి ఆనంద తీర్థాచార్యులు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణా, కర్నాటక, తమిళనాడుకు చెందిన దాస సాహిత్య భజన మండళ్ళ సభ్యులు పాల్గొన్నారు.

## టిటిడిలో పనిచేయడం పూర్వజన్మసుకృతం

### - బదలీ అయిన జెఇఒ సదాభార్గవి



**తిరుమల,ఫిబ్రవరి 10ప్రభాతవార్తప్రతినిధి:** హిందూ ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానంలో పనిచేయడం పూర్వజన్మ సుకృతమని టిటిడి జెఇఒగా సుదీర్ఘకాలం పనిచేసి బదిలీఅయిన సదాభార్గవి తెలిపారు. దాదాపు నాలుగేళ్ళపాటు సమర్థవంతంగా విదులు నిర్వహించానన్నారు. టిటిడిలో ఆరోగ్యం,విద్య విభాగాలతో బాటు ఇతర విభాగాలను ఆమె చక్కగా నిర్వహించారు. టిటిడిలో మొదటి మహిళ ఐఎఎస్ అధికారిణిగా సదాభార్గవి తనదైన ముద్ర వేసుకున్నారన్నారు. ఇంతకాలం తనకు అన్ని విధాలా సహకరించిన ఉన్నతాధికారులు, ఉద్యోగులు, వివిధ విభాగాల అధికారులకు ఆమె దన్యవాదాలు తెలిపారు. విద్యాసంస్థలను, ఆస్పత్రులను చక్కగా అభివృద్ధిలోకి తీసుకెళ్ళారని పలువురు కొనియాడారు. టిటిడి నుండి బదిలీపై వెళ్ళిన సదాభార్గవికి తిరుపతిలో ఘనంగా వీడ్కోలు సభ నిర్వహించారు. టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, జెఇఒ వీరబ్రహ్మం, సివిఎస్ఒ నరసింహకిశోర్, సంక్షేమ విభాగం డిప్యూటీ ఇఒ స్నేహలత, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి, పిఆర్ఒ నీలిమ తదితరులు జెఈఒ సదాభార్గవి సేవలను, టిటిడికి అందించిన సమర్థవంతమైన బాధ్యతలు గురించి కొనియాడారు. సదాభార్గవిని ఘనంగా సన్మానించి ఆత్మీయ వీడ్కోలు పలికారు.

# న్యాయ వాద వృత్తిని నైతిక విలువలతో కొనసాగించాలి

## న్యాయమూర్తులు, న్యాయవాదులు కలిసి పని చేయాలి

## సుప్రీం కోర్టు ఆఫ్ ఇండియా జడ్జి జస్టిస్ ఆశానుద్దీన్ అమానుల్లా

**అనంతపురం, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త బ్యూరో** న్యాయవాద వృత్తిని నైతిక విలువలతో కొనసాగించాలి. కక్షిదారులకు న్యాయం అందించే విషయంలో న్యాయవాదులకు, న్యాయ మూర్లకు సమాన పాత్ర ఉంటుంది. న్యాయ వాదులు, న్యాయమూర్తులు వేరువేరు కఆదని ఇద్దరూ కలిసి పని చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని సుప్రీం కోర్టు ఆఫ్ ఇండియా జడ్జి జస్టిస్ ఆశానుద్దీన్ అమానుల్లా పిలుపునిచ్చారు. అనంతపురం నగరంలోని జెఎన్టఇయు ఎన్టీఆర్ ఆడిటోరియంలో శనివారం వర్క్‌షాప్ ఫర్ యంగ్ అడ్వకేట్స్ కార్యక్రమం నిర్వహించారు.



సదస్సులో మాట్లాడుతున్న సుప్రీం కోర్టు ఆఫ్ ఇండియా జడ్జి జస్టిస్ ఆశానుద్దీన్ అమానుల్లా

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సుప్రీం కోర్టు ఆఫ్ ఇండియా జడ్జి జస్టిస్ అశానుద్దీన్ అమానుల్లా, గౌరవ అతిథులుగా న్యూఢిల్లీ, సుప్రీం కోర్టు ఆఫ్ ఇండియా జడ్జ జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్రా, న్యూఢిల్లీ సుప్రీం కోర్టు ఆప్ ఇండియా జడ్జ జస్టిస్ ఎస్‌విఎన్ భట్టి తదితరులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆహ్వానితులుగా హై కోర్టు ఆఫ్ ఆంధ్రప్రదేశ్ జడ్జిలు జస్టిస్ ఆకుల వెంకట శేషసాయి, జస్టిస్ వి.దుర్గా ప్రసాద్‌రావు, జస్టిస్ కె.సురేష్‌రెడ్డి, జస్టిస్ డాక్టర్ కె.మన్మథరావు, జస్టిస్ కె.శ్రీనివాసరెడ్డి, జస్టిస్ బి.శ్యామసుందర్, చెన్నై బార్‌కౌన్సిల్ ఆఫ్ ఇండియా వైస్ చైర్మన్ అండ్ అడ్వకేట్ ఎస్.ప్రభాకర్, ఏపీ స్టేట్ బార్ కౌన్సిల్ చైర్మన్ ఘంటా రామారావు, ఏపి స్టేట్ బార్‌కౌన్సిల్ వైస్ చైర్మన్ కె.రామజగదీశ్వరరావు, అనంతపురం జిల్లా అండ్ సెషన్స్ జడ్జి జి.శ్రీనివాస్, బార్ అసోషియేషన్ ప్రెసిడెంట్ కె.విశ్వనాథ్‌రెడ్డి, బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా మెంబర్, బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ట్రస్ట్ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ ఏ.రామిరెడ్డి, సీనియర్ అడ్వకేట్ గురు ప్రసాద్, సీనియర్, యువ న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుప్రీం కోర్టు ఆఫ్ ఇండియా జడ్జి జస్టిస్ అశానుద్దీన్ అమానుల్లా ఇంపార్టెన్స్ ఆఫ్ ఎథిక్స్ ఇన్ లీగల్ ప్రొఫెషన్ అనే అంశంపై ప్రసంగించారు. గత రెండు, మూడు దశాబ్దాల కిందట న్యాయవాదులే ప్రజా ప్రతినిధులుగా, కీలకమైన రంగాల్లో రాణించేవారని, కారణం న్యాయవాద వృత్తిపట్ల ప్రజలకు ఉన్న గౌరవం, నమ్మకం అలాంటిదని, తాజాగా యువ న్యాయవాదులు ఆ తరహా నైతిక విలువలు పెంపొందించుకోవాలని కోరారు. సామాజిక స్పృహతో పాటు నైతిక విలువలు పెంపొందించుకుంటేనే న్యాయవాదులు వృత్తిలో రాణిస్తారన్నారు. సమాజంలో అత్యంత విలువైన, సమాజ సేవకు దోహదపడే న్యాయవాద వృత్తిలో నైతిక విలువలు పాటించడం ముఖ్యమన్నారు. వృత్తిలో అత్యున్నతంగా ఎదగడానికి ఎలాంటి సత్వర మార్గాలు లేవని, అవి కేవలం తాత్కాలికంగా మాత్రమే ఉపశమనం కలుగుతుందని, సుదీర్ఘకాలం పాటు అంకితభావంతో కృషి చేస్తేనే విజయం సాధిస్తుందన్నారు. అంతిమంగా ఉత్తమ న్యావాదిగా గుర్తింపు దక్కితేనే వృత్తిలో సఫలీకృతమైనట్లు భావించాలన్నారు. మనకు కక్షిదారుడు (క్లైయింట్) ముఖ్యం కావచ్చు, కానీ మనం వాదిస్తున్న కేసు కచ్చితమైనదా..? కాదా..? అనే అంశం మనకు మాత్రమే తెలుస్తుందన్నారు. న్యాయవాద వృత్తి సవాళ్లతో కూడుకున్న పని అని, కేసులోతుల్లోని వివరాలు తెలుసుకునేందుకు న్యాయమూర్తులు, న్యాయవాదులకు పలు ప్రశ్నలు వేస్తుంటారని, ప్రశ్నలు వేసిన కారణంగా కోర్టు తమకు వ్యతిరేకంగా ఉందని న్యాయవాదులు భావించకూడదన్నారు. ఇరువైపులా వాదనలు విన్న న్యాయమూర్తులు, తీర్పులిచ్చే విషయంలో తీవ్ర ఒత్తిడికి గురువుతుంటారని పేర్కొన్నారు. తమ తీర్పుల ద్వారా కక్షిదారులకు అన్యాయం జరగకూడదని భావిస్తుంటారని తెలిపారు. తీర్పు చెప్పడం తేలికైన విషయం కాదని వ్యాఖ్యానించారు.


**న్యాయవాదులకు కట్-కాఫీ-పేస్ట్ వద్దు-జస్టిస్ ప్రశాంత్‌కుమార్ :** న్యూఢిల్లీ, సుప్రీం కోర్టు ఆఫ్ ఇండియా జడ్జ జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా ఎఫెక్టివ్ కోర్టురూమ్ అడ్వొకసీ అనే అంశంపై మాట్లాడుతూ.. సమర్థవంతమైన న్యాయవాదం దక్కాలంటే చట్టం దృష్టిలో అందరూ సమానమేనని భావనతో న్యాయవాదులు వృత్తిని ఆరంభించాల న్నారు. కేసు గురించి న్యాయమూర్తిని కేవలం 4 నుంచి 5 నిమిషాల్లోనే ఒప్పించగలన్నారు. ప్రస్తుత కాలంలో న్యాయవాదులు కట్, కాపీ, పేస్ట్ విధానం వినియోగిస్తున్నారని, ఈ విధానంతో సబ్జెక్టు పట్ల నిష్ణాతులు కాలేరని, కృత్రిమ మేదస్సు వినియోగించకుండా అంకితభావంతో కృషి చేయాలన్నారు.

# ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల నిర్వహణపై శిక్షణ

**విజయవాడ ఫిబ్రవరి 10 ప్రభాతవార్త ప్రతినిధి :** రాష్ట్రంలో త్వరలో జరుగనున్న సాధారణ ఎన్నికల నేపథ్యంలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల నిర్వహణపై రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు చెందిన ఇవీఎంల నోడల్ అధికారులకు సాంకేతిక సహాయకులకు రాష్ట్ర సచివాలయంలో శిక్షణా కార్యక్రమం జరిగింది.బీహార్ గోవా రాష్ట్రాలతో పాటు లడక్ లక్షద్వీప్ పుదుచ్చేరి చండీఘర్ కేంద్రపాలిత ప్రాంతాలకు చెందిన నోడల్ అధికారులు సాంకేతిక సహాయకులు ఆన్ లైన్ ద్వారా ఈ శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్నారు. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయం ఆధ్వర్యంలో నిర్వహిచబడిన ఈ శిక్షణా కార్యక్రమంలో ఆద్వర్యంలో నిర్వహించబడిన ఈ శిక్షణా కార్యక్రమంలో అదనపు సి ఇ ఓ ఎమ్ ఎన్ అధికారుల బృందం పాల్గొని ఇ వి ఎం ల నిర్వహణపై నోడల్ అధికారులకు సాంకేతిక సహాయకులకు సమగ్రమైన అవగాహన కల్పించారు. ఇ వి ఎం ల నిర్వహణలో ఎటువంటి సాధారణ సాంకేతిక సమస్యలు ఉత్పన్నమైనా వాటిని తక్షణమే ఏ విధంగా ఎదుర్కోవాలనే అంశాలను ఈ శిక్షణా కార్యక్రమంలో వివరించారు. ఎన్నికలకు ముందు, తదుపరి ఇ వి ఎం లను ఏ విధంగా భద్రపర్చాలి ఎన్నికల సమయంలో వాటిని ఏ విధంగా తరలించాలి, ఇ వి ఎం ల మొదటి స్థాయి తనిఖా కమిషనింగ్ తోపాటు మొదటి, రెండవ రాండమైజేషన్ ఏ విధంగా చేయాలి, పనిచేయని ఇ వి ఎం లను ఏ విధంగా మరమ్మత్తు చేయాలి ఎన్నికల రోజు ఓట్ల లెక్కింపు రోజు వాటిని ఏ విధంగా వినియోగించాలి అనే పలు అంశాలపై శిక్షణ నివ్వడం జరిగింది. హైద్రాబాదు ఇ సి ఐ ఎల్ కు చెందిన సీనియర్ డి జి ఎం ఎ పి రాజు టిక్నికల్ మేనేజర్ ఎం శంకర్ ఇంజనీరు సి జి ఆధిత్య తదితరులతో పాటు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయపు పలువురు అధికారులు ఈ శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఢిల్లీలో చంద్రబాబు అమిత్‌షాను కలువలేదు

## నందమూరి లక్ష్మీపార్వతి



**విజయవాడ,ఫిబ్రవరి10,ప్రభాతవార్తప్రతినిధి:** టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ఢిల్లీలో కేంద్ర హోంమంత్రి అమిత్ షాను కలవలేదని ఆంధ్రప్రదేశ్ తెలుగు,సంస్కృతి అకాడమి చైర్‌పర్సన్ నందమూరి లక్ష్మీపార్వతి ఆరోపించారు. ఆమె విజయవాడలో మీడియాతో మాట్లాడుతూ ..టీడీపీ నుంచి చంద్రబాబు కార్యకర్తలే తరిమేయాలని పిలుపునిచ్చారు. టీడీపీ,జనసేన పార్టీల మధ్య ఇప్పటికీ సయోధ్య లేదని వ్యాఖ్యానించారు.పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల దారి తప్పిన బాణం అంటూ విమర్శించారు.చంద్రబాబు అంటేనే అవినీతి, అక్రమాలకు చిరునామా.ఎన్టీఆర్ స్దాపించిన టీడీపీ ఇప్పుడు ఎలా ఉంది?చంద్రబాబు దుర్మార్గాలను టీడీపీ కార్యకర్తలు గ్రహించాలి.టీడీపీలో నుండి కార్యకర్తలే చంద్రబాబును తరిమేయాలి.బీజేపీ అధికారంలోకి వస్తుందని మోదీ పార్లమెంట లో చెప్పగానే చంద్రబాబు ఢిల్లీ వెళ్లారు.గంటసేపు ఢిల్లీలో చంద్రబాబు కనపడలేదు.వెంటనే ఒకఫేక్ సర్వే బయటకు వచ్చింది.అలాంటి వ్యవహారాలు చేయటంలో చంద్రబాబు దిట్ట.ఎన్టీఆర్‌కీ,ఆయన పిల్లలకీ మధ్య చిచ్చు పెట్టిన వ్యక్తి చంద్రబాబు.ఇప్పుడు జగన్ కుటుంబంలోనూ చిచ్చు పెట్టాడు.జగన్ లాంటి వ్యక్తిని మళ్ళీ సీఎం చేసుకోవాలి.ఢిల్లీ వెళ్లిన చంద్రబాబు అమిత్‌షాను కలవలేదు.. కలిస్తే ఆఫోటో చూపించాలి.

చంద్రబాబు అందరికీ ఒంగి ఒంగి నమస్కారాలు పెడుతున్నారు. చంద్రబాబుకు గెలుపు మీద ఆశలు లేవు.అందుకే అన్ని సీట్లనూ బీజేపీకి ఇచ్చేందుకు సిద్ధపడ్డారు.టీడీపీకి ఈఎన్నికలతో ఎండింగ్ కార్డు పడుతుంది.షర్మిల దారి తప్పిన బాణం..చంద్రబాబు ఇచ్చిన స్క్రిప్టు చదవటమే షర్మిల పని అన్నారు.

# తిరుపతిలో ఓటరు ఎఫిక్ కార్డుల తయారీలో రాజకీయనేతల పేర్లు బయటకు రావాలి


**తిరుపతి,ఫిబ్రవరి 10ప్రభాతవార్తప్రతినిధి** దేశంలోనే ఎక్కడా,ఎన్నడూ జరగని విధంగా తిరుపతినగరంలో 2021లో జరిగిన ఎంపి ఉప ఎన్నికల్లో ఎఫిక్ కార్డులు తయారు చేసి దొంగ ఓటర్లు సృష్టించి ఓట్లు వేయించడంలో ఉన్న రాజకీయ నేతల పేర్లు బయటకు రావాలని తెలుగుయువత నాయకులు డిమాండ్ చేశారు. ఉప ఎన్నికల్లో విధులు నిర్వహించిన అప్పటి కమిషనర్ ఐడి లాగిన్‌తో ఉప కమిషనర్ చంద్రమౌళీశ్వర్‌రెడ్డి ఎఫిక్‌కార్డులు బోగస్‌వి సృష్టించి దొంగ ఓటర్లు నమోదు చేయించారన్నారు. ఈ ఆరోపణలతో ఎన్నికల కమిషన్ ఇప్పటికే అప్పటి ఈఆర్ఒ ,కమిషనర్ గిరీషాను, తాజాగా ఉప కమిషనర్ చంద్రమౌళీశ్వరరెడ్డిని సస్పెండ్ చేయడంతో రాజకీయ నాయకుల పేర్లు బయటకు రావాలని తెలుగుయువత నాయకులు గగ్గోలుపెట్టారు. శనివారం ఈ వ్యవహారంపై పాత నగరపాలకసంస్థ కార్యాలయం వద్ద తెలుగుయువత రాష్ట్ర అధికారప్రతినిధి కంకణాల రజినీకాంత్‌నాయుడు, తెలుగుయువత కార్యదర్శి ఆర్‌పి శ్రీనివాసులు, సందీప్,ఖాజాషేక్, గాలిపవన్, ప్రశాంత్, ప్రసన్న,గోపి తదితరులు ప్లకార్డులు చేతబట్టి నిరసన తెలిపారు. దొంగ ఓటర్లను తయారుచేసి ఓట్లు వేయించిన వైసిపి నేతలు ఎవరనేది ఎన్నికల కమిషన్ వెలుగులోకి తేవాలని కోరారు.

NATIONAL SEEDS CORPORATION LIMITED
(A Government of India Undertaking)
Dated: 09.02.2024
Notice Inviting Tender
National Seeds Corporation Limited (A Govt. of India Undertaking) Pune invites Online tender two bid System for purchase of ... Seed ... www.indiaseeds.com and https://indiaseeds.eniviida.com
Regional Manager, NSC, Pune

# భార్యా బిడ్డలను చంపిన రామకృష్ణ ఆత్మహత్య

## యాడికిలో జరిగిన ఘటన

**యాడికి(తాడిపత్రి), ఫిబ్రవరి10, ప్రభాతవార్త:** 'నేను కూడా శాశ్వతంగా లేకుండా పోతున్నాను. నన్ను క్షమించు చంద్రావత్జి' అంటూ చేతిపై చివరి రాతలు రాసుకొని రైలు కిందపడి బలవన్మరణం పొందాడు యాడికిలో భార్య, బిడ్డలను చంపిన హంతకుడు రామకృష్ణ. అంతర్జాల జూదమనే వ్యసనానికి బానిసై, ఆర్థిక ఒత్తిళ్లు తాళలేక భార్య, బిడ్డను చంపి తాను కూడా బలవన్మరణానికి పాల్పడటంతో వారి పెద్దకూతురు శానిత కృష్ణ సర్వం కోల్పోయి అనాథలా మిగిలింది. చరవాణిలో ఆన్‌లైన్ బెట్టింగ్ ఆడుతూ చేసిన కష్టమంతా అందులోనే కోల్పోతుంటే చూడలేక ఆవేదన వ్యక్తం చేసిన భార్య చంద్రావతిని చంపి, అభం శుభం తెలియని 9 నెలల చైత్రిక కృష్ణపై 10 కిలోల బియ్యం బస్తా ఉంచి ఊపిరి తీసిన రామకృష్ణ మానసిక స్థితి ఎంత దౌర్భల్యంగా మారిందోనని బంధువులు శుక్రవారం ఆవేదన వ్యక్తం చేశారు. హతులు చంద్రావతి, చైత్రిక కృష్ణల మృతదేహాలను చూసిన తర్వాత రామకృష్ణ బంధువుల్లో ఒకరు అతను కూడా ఎక్కడో చోట చనిపోయి ఉంటాడని శుక్రవారమే వ్యాఖ్యానించడం గమనార్హం. భార్య, బిడ్డల మృతదేహాలకు శవపరీక్ష కూడా పూర్తి కాకనే రామ కృష్ణ కూడా తాడిపత్రి మండలం పెద్దపొలమడ వద్ద రైలుకింద పడి బలవన్మరణం పొందాడు. ఆత్మహత్యకు పాల్పడుతూ చేతిపై "నేను కూడా శాశ్వతంగా లేకుండా పోతున్నాను. నిన్ను కాపాడుకోలేక పోయాను. నన్ను క్షమించు చంద్రావత్జి" అంటూ రాసుకొని రైలుకింద పడ్డాడు. సమా చారం అందుకున్న రైల్వే పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. తల్లి, చెల్లి ఎందుకు చని పోయారో తెలి యని అయోమయంలో ఉన్న పెద్దకూతురు శానిత కృష్ణ ఇప్పుడు తండ్రిని కూడా కోల్పోయి అనాథగా మిగిలింది. ఒక వ్యక్తి వ్యసనానికి మూడు ప్రాణాలు బలయ్యాయని స్థానికులు చర్చించుకోవడం కనిపించింది.



రామకృష్ణ (ఫైల్‌ఫొటో)

## అనారోగ్యంతో న్యాయాధికారి మృతి



గురజాల, ఫిబ్రవరి 10 ప్రభాతవార్తః గురుజాల కోర్టు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ న్యాయాధికారి షర్మిల శనివారం తెల్లవారుజామున అనారోగ్యంతో మృతిచెందారు. వారం రోజులుగా అనారోగ్య కారణాలతో బాధపడుతూ హైదరాబాద్‌లోని ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. న్యాయాధికారి షర్మిల మృతిపట్ల న్యాయవాదులు సంతాపం వ్యక్తం చేశారు.

## ప్రతిభ కనబరిచిన టూరిజం విద్యార్థులు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, ఫిబ్రవరి 10,ప్రభాతవార్త : వర్సిటీలోని ఎంబిఏ,టూరిజం ట్రావెల్ మేనేజ్‌మెంట్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారని విభాగాధిపతి డాక్టర్ పి.పూర్ణచంద్రరావు తెలిపారు.ఒంగోలులోని క్విస్ కళాశాల్లో ఈనెల 7నుంచి 9వ తేది వరకు జరిగిన వార్షికోత్సవ పోటీల్లో పాల్గొన్ని పతకాలు సాధించారన్నారు.ఏకో టూరిజం అంశంలో ప్రథమ బహుమతి పొందినట్లు



పేర్కొన్నారు.అలాగే ఎక్స్‌పో విభాగంలో ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్ టూరిజం,ట్రైబల్ అంశాల్లో నిర్వహించిన పోటీల్లో మొదటి స్థానాన్ని కైవసం చేసుకోవడంతోపాటు మంచి ప్రదర్శన చేశారు.ఈ సందరర్భంగా మొదటి బహుమతి సాధించిన విద్యార్థులకు రూ.12,500లు నగదు బహుమతితో పాటు ధృవపత్రాలు వచ్చాయి.ఈ సందర్భంగా ఉపకులపతి ఆచార్య పి.రాజశేఖర్,రెక్టార్ ఆచార్య పి.వరప్రసాదమూర్తి,రిజిస్ట్రార్ ఆచార్య బి.కరుణ లు టూరిజం విద్యార్థులను అభినందించారు.ఈ కార్యక్రమంలో విభాగ అధ్యాపకులు డాక్టర్ గీతా సోని,డాక్టర్ జాకీర్ హుస్సేన్,డాక్టర్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## సౌత్‌జోన్ నేషనల్ రోప్ స్కిప్పింగ్ పోటీలు ప్రారంభం

గుంటూరు స్పోర్ట్స్,ఫిబ్రవరి 10,ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్ రోప్ స్కిపింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక శ్రీమాజేటి గురవయ్య డిగ్రీ కళాశాల ఆడిటోరియంలో సౌత్ జోన్ రోప్ స్కిప్పింగ్ పోటీలు శనివారం ప్రారంభమయ్యాయి.ఈ సందర్భంగా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.బోస్‌బాబు అధ్యక్షతన ప్రారంభ సభ జరిగింది.ఏపి రోప్ స్కిప్పింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి




ఈ.ప్రభాకర్ మాట్లాడుతూ ఈ పోటీలకు సుమారుగా 150మంది తమిళనాడు, తెలంగాణా,ఆంధ్రప్రదేశ్,తదితర రాష్ట్రాల నుండి పాల్గొన్నారు.రెండురోజులు ఈ పోటీలు జరగనున్నాయి.ఈ సభలో గురవయ్య డిగ్రీ కళాశాల పాలకమండలి అధ్యక్షుడు గుడివాడ రూపచంద్రరావు జాతీయ క్రీడాకారిణి రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత తాళ్ళూరు భాగ్యశ్రీ,గుంటూరు జిల్లా వైఎస్సార్‌సిపి జిల్లా అధ్యక్షురాలు జి.ఝాన్సీరాణి అసోసియేషన్ సహాయం కార్యదర్శి తిరుపతిరావు ఫెడరేషన్ అఫీషియల్ ఎన్.సాగర్,గురవయ్య కళాశాల పిఈటి శంకర్రావు,కళాశాల ఇంగ్లీస్ లెక్చలర్ కె.శ్రీనివాస్ కుమార్,వివిధ రాష్ట్రాలనుంచి వచ్చిన కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.సభానంతరం విజేత ఐఐటి ఫౌండేషన్ స్కూల్ చిన్నారులు నృత్యం చేశారు.

## యుక్త వయస్సువారు డిజిటల్ టెక్నాలజీ వినియోగం తగ్గించాలి

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, ఫిబ్రవరి 10,ప్రభాతవార్త : ప్రపంచీకరణ పేరుతో సాంకేతికత అత్యధికమవుతున్న ఈ రోజుల్లో డిజిటల్ టెక్నాలజీ వల్ల ఎంత ఉపయోగాలు ఉంటాయో అన్ని చెడు ప్రభావాలు కూడా ఉంటాయనేది స్పష్టమవుతుంది.ముఖ్యంగా యువత డిజిటల్ టెక్నాలజీ వినియోగాన్ని అవగాహన మేరకు మాత్రమే,అవసరాల కొరకు వినియోగించుకోవాలని యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ కు చెందిన హెల్త్ సైకాలజి విభాగాధిపతి ప్రొఫెసర్ పి.పద్మజ అన్నారు.ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,స్పందన ఈద ఇంటర్నేషనల్ ఫౌండేషన్ లు సంయుక్తంగా నిర్వహిస్తున్న




మూడు రోజుల అంతర్జాతీయ సదస్సు రెండవ రోజు ముగిసింది.ఈ సదస్సులో పాల్గొన్న పద్మజ మాట్లాడుతూ యుక్త వయస్సు పిల్లల మానసిక స్థితిపై తల్లిదండ్రులు శ్రద్ధ చూపాలన్నారు.ఉస్మానియా విశ్వవిద్యాలయ సైకాలజీ విభాగాధిపతి ఆచార్య స్వాతి మాట్లాడుతూ డిజిటల్ టెక్నాలజీ యువతపై చూపించే అనుకూలతలు ప్రతికూలతలను వివరించారు.డిజిటల్ టెక్నాలజీ యొక్క ప్రతికూలతను తగ్గించుకోవడానికి తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు వివిధ మార్గదర్శకాలను పాటించాలన్నారు. అమెరికా నుండి పాల్గొన్న పీటర్ విగ్ మాట్లాడుతూ డిజిటల్ టెక్నాలజీ ఒక తరం నుంచి మరొక తరానికి ఎంత ప్రభావం చూపిస్తుందో వివరించారు.సదస్సులో ఇండోనేషియా, ఉగంఢా,బంగ్లాదేశ్,వెస్ట్ ఆఫ్రికా,కాంగో తదితర దేశాలకు చెందిన ప్రతినిధులు వారి పరిశోధన పత్రాలను సమర్పించారు.సదస్సు డైరెక్టర్ డాక్టర్ నాగరాజు,కన్వీనర్ డాక్టర్ టిడి విమల,ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ ఎం.వసంతరావు,డాక్టర్ చంద్రిక,కృష్ణమోహన్,సైకాలజీ విభాగం అధ్యాపకులు,స్పందన ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ శామ్యూల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నాటకోత్సవాలు ప్రారంభం

గుంటూరు కల్చరల్, ఫిబ్రవరి 10,ప్రభాతవార్త : స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణం అన్నమయ్య కళావేదికపై కెఆర్‌కె ఈవెంట్స్ నిర్వహణలో డాక్టర్ కాసరనేని సదాశివరావు కళాసమితి 11వసంతాల కళారంగ ప్రస్థానం సందర్భంగా 12వ నాటకోత్సవాలు శనివారం ప్రారంభమయ్యాయి.రెండు రోజుల పాటు జరిగే ఈ ఉత్సవాల్లో భాగంగా తొలిరోజు రంగస్థల నటుడు,దర్శకుడు కావూరి సత్యనారాయణ అధ్యక్షత జరిగిన సభలో అతిథులుగా విద్యావేత్త పాతూరి





కోటేశ్వరరావు,నాగార్జున ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షుడు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్,లేబర్ బోర్డు చైర్మన్ వల్లూరి జయప్రకాష్ నారాయణ,పోలిమెట్ల చారిటబుల్ ట్రస్ట్ పొలిమెట్ల గోపిచంద్,డాక్టర్ కాసరనేని శ్రీవల్లి రాణి,డాక్టర్ పాతూరి ఉషాబాల,ఆలయ కమిటీ సహాయ కార్యదర్శులు ఊటుకూరి నాగేశ్వరరావు,పుట్టగుంట ప్రభాకర్‌రావు,రామకృష్ణప్రసాద్ కాట్రగడ్డ తదితరులు పాల్గొని డాక్టర సదాశివరావు వైద్యరంగానికి చేసిన సేవలు కొనియాడారు.సంస్థ కన్వీనర్ ముప్పా అంకమ్మరావును ఘనంగా సత్కరించారు.సభానంతరం సిరిమువ్వ కల్చరల్ అసోసియేషన్,హైదరాబాద్ అడారి సోమశేఖర్ రచనకు మంజునాథ్ దర్శకత్వం వహించిన హక్కు,నాటికను ప్రదర్శించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు.ఇందులో మంజునాథ్,శ్రీదేవి, సతీష్,మాధవి,శివరావు,వేణుగోపాల్ నటించారు.నాగరాజు సంగీత సహకారాన్ని అందించారు.

# గుంటూరు వార్త





కొండవీడు కోట-2024 ఫెస్ట్ ప్రారంభం . 8లో

# సిటీలో కలుషిత నీరు కలకలం!

## -వాంతులు విరోచనాలతో ఇద్దరు మృతి

### -అధికారుల నిర్లక్ష్యం అంటూ నగర ప్రజల ఆగ్రహం

గుంటూరు నగరపాలక సంస్థ, ఫిబ్రవరి 10,ప్రభాతవార్త : నగరంలోని పలు ప్రాంతాల్లో ప్రజలు నగరపాలక సంస్థ సరఫరా చేస్తున్న మంచినీటి పైపులైను ద్వారా వచ్చిన నీటిని తాగి ఆ నీరు కలుషితం వలన వాంతులు విరోచనాలతో ఇద్దరు మృతి చెందగా పలువురు గుంటూరు ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.కమీషనర్ కీర్తి చేకూరి విషయం తెలుసుకున్న వెంటనే హుటాహుటిన ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్ళి బాధితులను పరామర్శించారు.మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు.గుంటూరు నల్లచెరువు,శారదాకాలనీ తదితర ప్రాంతాల్లోని ప్రజలు కలుషిత నీరు త్రాగటం వల్ల అస్వస్థతకు గురై అనారోగ్యంతో ప్రభుత్వ ఆస్పత్రిలో చేరి ఇద్దరు మృతిచెందిన సంఘటన నగర ప్రజల్లో తీవ్ర చర్చనియాంశంగా మారింది.గతంలో ఇదే మాదిరి కలుషిత నీటితో వాంతులు విరోచనాలు అనారోగ్యంతో దాదాపు ఆనందపేట తదితర ప్రాంతాల్లో 23మంది చనిపోయిన సంఘటన నగర ప్రజలకు చేదు అనుభవంగా మిగిలిపోయిందని అప్పట్లో ఈ సంఘటనకు కమీషనర్ అనురాధను ప్రభుత్వం వేంటనే బదిలీ చేసింది.నీటి సరఫరా కి సంబంధించి ఇంజనీర్ విభాగం సూపరింటెండెంట్ ఇంజనీర్ పోస్టు ఖాళీగా ఉండడం ఆ పోస్టును ఇన్‌చార్జ్ చూడడం,తదితర అంశాల్లో తీవ్ర నిర్లక్ష్యత నీటి సరఫరాలో ఏర్పడిందని ఆరోపణలు తీవ్రంగా వినిపిస్తున్నాయి.గుంటూరు నగరానికి నీటి సరఫరా విషయంలో ఉండవల్లి నుంచి ప్రధాన పంపిణీ ద్వారా తక్కెళ్ళపాడు నీటి శుద్ధి పాయింట్‌కు చేరుకుంటాయి.ఈ నేపథ్యంలో నీటితో బురద ఎక్కువగా కలసి రావడం వలన నీరు ఫిల్టర్ పూర్తిస్థాయిలో జరగని అంశాల్లో నగర కమీషనర్ ఈ మేరకు గత కొన్ని రోజుల క్రితం సమస్యని పత్రికా ముఖంగా వివరిస్తూ నీటిని కొద్ది రోజులపాటు కాచి చల్లార్చుకొని తాగాలని సూచించారు.ఇలాంటి సూచనలు చేశారే తప్ప క్షేత్రస్థాయిలో వీధి కుళాయిలు,ఇంటి కుళాయిలు నుంచి సరఫరా జరిగే మంచినీటిలో టర్బిటి,క్లోరిన్,పిహెచ్ వాల్యూల పరిశీలించడానికి నమూనాలు తీసే క్షేత్రస్థాయి సిబ్బంది కరువైపోయారు.కలుషిత నీరు కలకలం అంశంలో జనసేన పార్టీ నగర నాయకులు గవర్నమెంట్ హాస్పటల్లో చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించి ప్రభుత్వంపై పెద్దఎత్తున విమర్శలు గుప్పించారు.రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజిని రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.



### బాధితులకు ప్రత్యేక వైద్యసేవలు : జిజిహెచ్ సూపరింటెండెంట్



గుంటూరు, ఫిబ్రవరి 10,ప్రభాతవార్త : కడుపు నొప్పి, వాంతులు,లూజు మోషన్స్ వ్యాధికి గురైన బాధితులకు ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రత్యేక వైద్యసేవలు అందిస్తున్నామని సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్‌కుమార్ అన్నారు.శనివారం నగరంలోని పలు ప్రాంతాల్లో విరోచనాలతో అశ్వస్థతకు గురైన 21మంది ప్రభుత్వ ఆస్పత్రికి వచ్చారని ఆయన తెలిపారు.ఆసుపత్రికి వచ్చిన ప్రతి ఒక్కర్ని వార్డుల్లో చేర్పించి వైద్యసేవలు అందించామని ఆయన చెప్పారు.ముఖ్యంగా సీరియస్‌గా ఉన్న బాధితులను ప్రత్యేకవార్డు కేటాయించి వైద్యులన నియమించి నిరంతర పర్యవేక్షణ ఉండేవిధంగా చర్యలు తీసుకున్నామన్నారు.ఈ ఘటనలో ఒకరు మృతి చెందగా మరో 20మంది ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.ప్రస్తుతం 20మంది ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని ఆయన చెప్పారు.ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వారందరికీ ఎలాంటి ఇబ్బందులు లేకుండా వైద్యం అందిస్తున్నామని ఆయన చెప్పారు.మధ్యాహ్నం నుంచి బాధితులు ఎవరూ రాలేదన్నారు.బాధితులను ఆదుకునేందుకు 20మంది వైద్యులు జూనియర్ డాక్టర్లు,నర్సింగ్ సిబ్బంది కంటికి రెప్పలా కాపాడుతున్నామని ఆయన చెప్పారు.

## నాక్ పర్యటనలకు సంసిద్ధం కావాలి

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, ఫిబ్రవరి 10,ప్రభాతవార్త : రానున్న 50రోజుల్లో వర్సిటీని సందర్శించనున్న న్యాక్ బృంద పర్యటనకు సంసిద్ధులుగా ఉండాలని ఏఎన్‌యు ఉపకులపతి ఆచార్య పట్టేటి రాజశేఖర్ ఆదేశించారు.శనివారం వర్సిటీలో ఉన్నతాధికారులు,ప్రిన్సిపాల్స్ విభాగాధిపతులు,అధ్యాపకులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు.మనం పంపించే సెల్ఫ్ స్టడీ రిపోర్టు కొద్ది రోజుల్లో పంపనున్నామని పేర్కొన్నారు.విద్యార్థులు ఇచ్చే సమాచారం పై వారికి కనీస అవగాహన కల్పించాలని సూచించారు.అన్ని విభాగాలు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ లు సిద్ధం



చేసుకోవాలని సూచించారు. అధ్యాపకుల్లో గానీ,ఉద్యోగుల్లో కానీ,అధికారులు కానీ అలసత్వ దోరణి ఉండకూడదని సూచించారు.విభాగాలకు అవసరమైన మౌలిక సదుపాయాల విషయంలో ఇంజనీర్‌ను సంప్రదించాలని పేర్కొన్నారు.వర్సిటీ ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్న న్యాక్ రీ అక్రిడేషన్ గ్రేడ్‌లో ఉన్నతమైన న్యాక్ డబుల ప్లస్ సాధనే లక్ష్యంగా పనిచేయాలన్నారు.మనకు ఉన్న 50రోజుల్లోనే న్యాక్ పర్యటన పూర్తవుతుందని సూచించారు.సమావేశంలో రెక్టార్ ఆచార్య పి.వరప్రసాద్ మూర్తి,రిజిస్ట్రార్ ఆచార్య బి.కరుణ,ప్రిన్సిపాల్స్ ఆచార్య స్వరూపరాణి,ఆచార్య ప్రమీలరాణి,ఆచార్య పి.జాన్సన్,ఆచార్య శ్రీనివాస్‌రెడ్డి,ఆచార్య పి.సిద్దయ్య,న్యాక్ డైరెక్టర్ ప్రొఫెసర్ సంధ్యకోల్,డాక్టర గోపికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నంబూరు తబ్లీక్ ఇజతిమకు ఉచిత ప్రయాణ సౌకర్యం: నశీర్

గుంటూరు, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త ప్రతినిధి: నంబూరులో జరుగుతున్న తబ్లీక్ ఇజతిమకు విచ్చేసిన రాష్ట్రవ్యాప్త ముస్లీం సోదరులకు స్వాగతం పలుకుతూ గుంటూరు తూర్పు టిడిపి ఇన్‌చార్జి మొహమ్మద్ నశీర్ పెద్దఎత్తున ఏర్పాట్లు చేశారు. ఈసందర్భంగా గుంటూరు బస్టాండ్ వద్ద నుంచి విచ్చేసిన ముస్లీం సోదరుల సౌకర్యం కోసం 30 టాటా ఏస్ ఆటోలను ఏర్పాటు చేసినట్టు తెఇపారు..





రావటానికి పోవటానికి ఉచిత ప్రయాణం కల్పించినట్టు తెలిపారు.. వేర్వేరు జిల్లా నుంచి రైళ్లలో వచ్చేయాత్రీకులను ఐచర్ లారీలు ఏర్పాటు చేసి వారిని సభా ప్రాంగణం వరకు దించే ఏర్పాటు చేశామన్నారు.. ఈసందర్భంగా స్థానిక పెద్దలు, నిర్వాహకులు నశీర్‌కు అల్లాహ్ అనుగ్రహం ప్రసాదించాలని ప్రార్థనలు చేశారు.. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఈ సదుపాయం ఆదివారం కూడ బస్టాండ్ వద్ద ఉచిత రవాణా సౌకర్యం కల్పించినట్టు ప్రతిఒక్కరూ వినియోగించుకోవాలని నశీర్ కోరారు.

## ఘనంగా కెనరా బ్యాంక్ మెగా రిటైల్ ఎక్స్‌పో

అమరావతి, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త ప్రతినిధి: కెనరా మెగా రిటైల్ ఎక్స్‌పో కార్యక్రమాన్ని విజయవాడలో శనివారం ఘనంగా నిర్వహించారు. హెడ్‌ఆఫీస్ ఇచ్చిన కార్పొరేట్ పిలుపుమేరకు విజయవాడ క్షేత్రియ అధిపతి, జనరల్ మేనేజర్ పి.రవివర్మ నాయకత్వంలో విజయవాడ ప్రాంతీయ కార్యాలయంలో ఆధ్వర్యంలో రెండు ఆర్‌ఏహెచ్‌ల సహకారంతో జరిగింది. ఇక్కడి సిద్ధార్థ హోటల్





మేనేజ్‌మెంట్ గ్రౌండ్స్ ఈకార్యక్రమాన్ని నిర్వహించారు. అన్ని స్థానిక శాఖల అధిపతులు, కస్టమర్లు హాజరయ్యారు. విజయవాడకు చెందిన 20 మంది ప్రముఖ బిల్డర్లు, డెవలపర్స్, 8మంది వాహన డీలర్లు ఎక్స్‌పోలో పాల్గొన్నారు. కార్యక్రమంలో సార్‌పియాసి వేలం కింద ఉన్న ఆస్తులు కూడ ప్రదర్శించబడ్డాయి.. దాంతోపాటు కెనరా డిజిటల్ ఉత్పత్తులు, ఎస్ఎస్ఎంఇ ఉత్పత్తులను కూడ ప్రదర్శించారు.కార్యక్రమంలో కస్టమర్లు, బిల్డర్లు, డీలర్‌లకు బ్యాంకు రిటైల్ స్కీమ్‌లు, ఉత్పత్తుల గురించి తెలియజేశారు.. కస్టమర్లకు పంపిణీ చేసిన మంజూరు, నూతన ప్రాయంగా మంజూరు లేఖలు , కస్టమర్ ఫీడ్‌బ్యాక్, సూచనలు పొందటం జరిగిందని తెలిపారు. మొత్తం 104 మంజూరు పత్రాలు సుమారుగా రూ.50.00 కోట్లు ఈ ఈవెంట్‌లో కస్టమర్లకు పంపిణీ చేసినట్టు తెలిపారు.

## 'మరణాలకు కారణం నగరపాలక సంస్థ కమిషనర్ నిర్లక్ష్యమే'

గుంటూరు, ఫిబ్రవరి 10,ప్రభాతవార్త : కలుషిత నీరు త్రాగి గుంటూరు తూర్పులో చనిపోయిన వారి మరణాలకు ముమ్మాటికి నగరపాలక సంస్థ కమీషనర్ నిర్లక్ష్యమే కారణమని తెలుగుదేశం పార్టీ గుంటూరు తూర్పు ఇన్‌చార్జ్ మహ్మద్ నసీర్ అన్నారు.ఈ సందర్భంగడా ఆయన మాట్లాడుతూ గుంటూరులో కలుషిత నీరు తాగి పద్మ అనే మహిళ మృతిచెందడం చాలా బాధాకరమని శారదాకాలనీలో



మున్సిపల్ నీళ్ళు తాగి పలువురికి తీవ్ర అస్వస్థతకు గురయ్యారని గుంటూరు జిజిహెచ్‌లో చికిత్స పొందుతూ 10మంది బాధితులున్నారని,3రోజులు క్రితం కలుషిత నీటి వల్ల సంగడిగుంటలో ఓబులు అనే వ్యక్తి చనిపోయారని వారి కుటుంబం మొత్తం హాస్పటల్లో చికిత్స పొందుతున్నారని ఇది ముమ్మాటికి ప్రభుత్వం,నగరపాలక సంస్థ నిర్లక్ష్యమని ముఖ్యంగా ఈ మరణాలన్నింటికి కారణం నగర కమీషనర్ అని ఎన్నిసార్లు కంప్లైంట్ ఇచ్చినా పట్టించుకున్న దాఖాలు లేవని కమీషన్‌లకు కక్కుర్తి పడి అధికారపార్టీ నాయకులకు దాసోహంగా మారి దోచుకునే పనిలో నిమగ్నమైందని సమస్యలపై ప్రతిపక్ష నాయకులు ఇన్నిసార్లు ఫోన్‌లు చేసిన స్పందించని పరిస్థితులు లేవని ప్రభుత్వ నాయకులు మొద్దు నిద్రపోతు ఈరోజు ఈ పరిస్థితులు తెచ్చారని ప్రభుత్వం వారి కుటుంబాలను ఆదుకోవాలని చికిత్స పొందుతున్నవారికి మెరుగైన వైద్యం అందివ్వాలని ప్రభుత్వ నాయకులను నిలదీసిన తెలుగుదేశం పార్టీ గుంటూరు తూర్పు ఇన్‌చార్జ్ మొహమ్మద్ నసీర్ బాధితులకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు.

# బీసీలకు ఏం చేశారని మీకు ఓటేయాలి సిఎం సారూ : ప్రత్తిపాటి

చిలకలూరిపేట,ఫిబ్రవరి10,ప్రభాతవార్త: వైకాపా అయిదేళ్ల పాలనలో బీసిలకు ఏం చేశారని ఆ వర్గాలు మళ్లి జగన్‌కు ఓటేయాలని మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు ప్రశ్నించారు. శనివారం పట్టణంలోని టిడిపి కార్యాలయంలో జరిగిన జయహో బీసి సభలో ప్రత్తిపాటి ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసిలు అంటే బ్యాక్‌వర్డ్ క్లాసెస్ కాదు, బ్యాక్ బోన్ వర్గాలంటే వారి వెన్ను విరిచినందుకా అని అన్నారు. 30కి పైగా బీసి సంక్షేమ పధకాలు రద్దుచేసి 74మంది బీసిల నాయకులను క్రూరంగా నరికిచంపినందుకా, 5వేలమంది బీసిలపై దాడులు, అక్రమకేసులు పెట్టినందుకా, వాళ్లే వైకాపాకు ఎందుకు ఓటు వేయాలో ఒక్క కారణం చెప్పగలవా అని జగన్‌ను ఉద్దేశించి ప్రత్తిపాటి ప్రశ్నించారు. టిడిపి హయంలో ఆత్మగౌరవంతో, అన్నింటా



అవకాశాలతో తలెత్తుకొని బతికిన వెనుకడిన వర్గాల వారిని అన్ని విధాలుగా మోసం చేసి రోడ్డున పడవేసిన దుర్మార్గుడు జగన్ అని ప్రత్తిపాటి దుయ్యబట్టారు. టిడిపి వ్యవస్ధాపకుడు ఎన్టీఆర్, మాజీ సిఎం చంద్రబాబు బీసిలకు అధిక ప్రాధాన్యత కల్పించారని తెలిపారు. టిడిపి అధికారంలోకి వచ్చిన 1983 తర్వాతే బీసిలకు నిజమైన స్వాతంత్ర్యం వచ్చిందన్నారు. అత్యదిక జనాభా కలిగిన బీసిలకు టిడిపి రాజకీయ ప్రాధాన్యత,ఆర్ధిక పరమైన వెసులుబాటు, కల్పించిందని అన్నారు. అలాంటి పరిస్ధితులనుంచి గడిచిన 5 సంవత్సరాలలో 56 బీసి కార్పోరేషన్లు అంటూ ప్రచారం చేసిన వైకాపా నేటికి పైసా విదల్చకపోగా బీసి సబ్‌ప్లాన్‌కు సంబందించిన దాదాపు 75 కోట్లు నిధులు దారి మళ్లించడం వారి కుటిలనీతికి నిదర్శనం అని అన్నారు. ఇప్పుడు టికెట్ల కేటాయింపు లో కూడా జగన్ అత్యధికంగా అన్యాయం చేసింది బీసిలకే అని అన్నారు. అందుకే రాష్ట్ర వ్యాప్తంగా బీసిలంతా ఈ సారి తమ రాజకీయ అవకాశాలు పుట్టినిల్లు తెలుగుదేశంతో కలిసి నడవాలని కృతనిశ్చయంతో ఉన్నారని ప్రత్తిపాటి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ సమన్వయకర్త తోట రాజారమేష్, టిడిపి, జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 'వైకాపాకు చరమగీతంగా లోకేష్ శంఖారావం నిలవనుంది '

చిలకలూరిపేట,ఫిబ్రవరి10,ప్రభాతవార్త: రాష్ట్రం నుంచి వైకాపాను పూర్తిగా తుడిచిపెడితే తప్ప ప్రజల కష్టాలు తీరవని, అంతగా వారి ఉసురు పోసుకుంటున్న జగన్ పాలన,ఆ పార్టీకి చరమగీతంగా లోకేష్ శంఖారావం యాత్ర నిలవబోతుందని మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. శనివారం తన నివాసంలో ఎర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తండ్రి పేరు చెప్పుకొని విశ్వనీయతకు మారుపేరంటూ ప్రజల్ని వంచించి అధికారంలోకి వచ్చి, వారిని ఎన్నివిధాల మోసం చేశారో, ఈ ప్రభుత్వం ఎన్నివిదాల దురాగతాలకు పాల్పడిందో అందరికి తెలియచేయడమే శంఖారాదం ఉద్దేశం అని ప్రత్తిపాటి తెలిపారు. ఒక్కఛాన్స్ అన్నమాటలను నమ్మిన పాపానికి జగన్‌చేసిన దౌర్జన్యాలు, దురాగతాలను అందరికి వివరించేందుకు రానున్న 40-50 రోజులపాటు 120 అసెంబ్లీ నియోజకవర్గాలలో ఈ యాత్ర సాగబోతుందని ప్రత్తిపాటి వివరించారు. ఆదివారం ఉత్తరాంధ్ర నుంచి ప్రారంభం కానున్న లోకేష్ శంఖారావం సభలను విజయవంతం చేయాలని ప్రత్తిపాటి తెలిపారు.

## పట్టణంలో ప్రత్తిపాటి పర్యటన

చిలకలూరిపేట,ఫిబ్రవరి10,ప్రభాతవార్త: పట్టణంలోని ఎన్ఆర్‌టి సెంటర్ వద్ద ఆర్‌టి టీస్టాల్‌ను పార్టీ నాయకులతో కలిసి శనివారం ప్రత్తిపాటి సందర్శించారు. ఈ సందర్భంగా టీస్టాల్ యజమానితో మాట్లాడి టీస్టాల్ నడపటానికి వారు పడుతున్న కష్టాలు, ఆలోచనలు, ఆశయాల గురించి వివరంగా అడిగి తెలుసుకున్నారు. ప్రతిరోజు ఉదయం ఎన్నింటికి వస్తారు, సాయంత్రం ఎన్నిగంటలవరకు ఉంటారు, ఎంతమంది కష్టమర్లు వస్తారు అనే విషయాలను వారితో చర్చించారు. ప్రజల ఆదరణ ఎ విధంగా ఉందని కూడా వారిని అడిగి తెలుసుకున్నారు. కొంతమంది యువకులు ఉద్యోగాలు రాకపోయినా వ్యాపారం



చేసుకొని పైకిరావాలన్న తపనతో టీస్టాల్ పెట్టి కలసికట్టుగా వ్యాపారం చేసుకుంటున్న వారిని ప్రత్తిపాటి అభినందించారు. వీరికి రానున్న కాలంలో ఏ విధంగా సహాయపడే అవకాశం ఉంటుంది అనే విషయాలను కూడా వారితో చర్చించారు. అనంతరం ఆ టీస్టాల్ వద్ద పార్టీ నాయకులతో కలిసి ప్రత్తిపాటి టీ త్రాగారు. ప్రత్తిపాటి ఆ టీస్టాల్ వద్ద ఉండటంతో ఆ ప్రాంత ప్రజలంతా ఆక్కడకు చేరుకున్నారు. దీనితో టీ స్టాల్ యజమాని తన టీస్టాల్‌కు ప్రత్తిపాటి వచ్చిన ఆనందానికి తబ్బిఉబ్బైపోయారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ చిలకలూరిపేట ప్రజలు, రాష్ట్ర ప్రజలు రానున్న ఎన్నికలలో తెలుగుదేశం, జనసేన ప్రభుత్వం కావాలని కోరుకుంటున్నారని తెలియచేశారు.

### పాతులూరులో పలు కుటుంబాలకు పరామర్శ

నాదెండ్ల,ఫిబ్రవరి10,ప్రభాతవార్త: మండలంలోని సాతులూరు గ్రామంలో శనివారం పలు కుటుంబాల సభ్యులను మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు పరామర్శించారు. తొలుత పార్టీ కార్యకర్త మర్రి సాంబయ్య ఇటీవల మృతిచెందారు. వారి నివాసానికి వెళ్లి సాంబయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. అదేవిధంగా అదే గ్రామానికి చెందిన పార్టీ కార్యకర్త గొట్టిపాటి శ్రీరాములు ఇటీవల మృతిచెందారు. కాగా ఆయన పెదకర్మ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించగా, ఆ కార్యక్రమంలో ప్రత్తిపాటి పాల్గొని శ్రీరాములు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమాలలో నాదెండ్ల మండల టిడిపి అధ్యక్షుడు బండారుపల్లి సత్యనారాయణ, చిలకలూరిపేట మండల టిడిపి అధ్యక్షుడు జవ్వాజి మదన్‌మోహన్, గ్రామ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని నివాళులు అర్పించారు.

### పోలేరమ్మ ఆలయంలో పూజలు

చిలకలూరిపేట,ఫిబ్రవరి10,ప్రభాతవార్త: పట్టణంలోని 14వ వార్డు పెదనందిపాడు రోడ్డులో ఉన్న శ్రీనివాసాకాలనీ వద్ద వేంచేసియున్న జ్వాలాముఖి పోలేరమ్మ తల్లి 4వ వార్షికోత్సవ కార్యక్రమంలో ప్రత్తిపాటి సతీమణి వెంకటకుమారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవాలయ అర్చకులు, కమిటి సభ్యులు వెంకటకుమారికి స్వాగతం పలికారు. అనంతరందేవాలయంలో ప్రత్యేక పూజలలో వెంకటకుమారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెంకటకుమారిని కమిటి సభ్యులు సత్కరించారు.



ఆమె మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలందరికి అమ్మవారి ఆశీస్సులు ఉండాలని, అన్ని శుభాలు జరగాలని రానున్న ఎన్నికలలో రాష్ట్రంలో, నియోజకవర్గంలో టిడిపి,జనసేన అధికారం చేపట్టేలా జరగాలని ఆకాంక్షించారు. వెంకటకుమారితోపాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### టిడిపి కార్యకర్తకు ఆర్ధికసాయం



చిలకలూరిపేట, ఫిబ్రవరి10, ప్రభాతవార్త: పట్టణంలోని 13వ వార్డుకు చెందిన పార్టీ కార్యకర్త మొద్దు శ్రీను ఇటీవల అనారోగ్యానికి గురిఅయ్యారు. విషయం తెలుసుకున్న మాజీమంత్రి ప్రత్తిపాటి సతీమణి వెంకటకుమారి శనివారం వారి నివాసానికి వెళ్లి శ్రీనును పరామర్శించారు. అనంతరం అతనికి రూ10వేలు ఆర్ధిక సహాయాన్ని అందించారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### టిడిపి కార్యకర్త మృతికి నివాళి

చిలకలూరిపేట,ఫిబ్రవరి10,ప్రభాతవార్త: మండలంలోని గంగన్న పాలెం గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త కోమటినేని కృష్ణయ్య శనివారం మృతిచెందారు. విషయం తెలుసుకున్న మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు ఆ గ్రామానికి వెళ్లి కృష్ణయ్య భౌతికకాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. ప్రత్తిపాటితోపాలు మండల టిడిపి అధ్యక్షుడు జవ్వాజి మదన్‌మోహన్, గ్రామ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని నివాళులు అర్పించారు.

### ఐటిడిపి రూపొందించిన 'నా పేట- నా ప్రజలు' పోస్టర్ ఆవిష్కరణ

చిలకలూరిపేట,ఫిబ్రవరి10,ప్రభాతవార్త: నా పేట-నా ప్రజలు పేరుతో తెలుగుదేశం పార్టీ అనుభంధసంఘం అయిన ఐటిడిపి చిలకలూరిపేట శాఖవారు రూపొందించిన పోస్టర్‌ను శనివారం మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు సతీమణి ప్రత్తిపాటి వెంకటకుమారి వారి నివాసంలో ఆవిష్కరించారు. రానున్న ఎన్నికలలో అభివృద్దే తారకమంత్రంగా నాపేట-నాప్రజలు అనే నినాదంతో ప్రత్తిపాటి ప్రజల ముందుకు



రాబోతున్నారని ఈ సందర్భంగా వెంకటకుమారి వివరించారు. ఈ పోస్టర్‌ను రూపొందించిన ఐటిడిపి బృందాన్ని వెంకటకుమారి అభినందించారు.

### శ్రీసంత్ సేవాలాల్ జయంతిని శెలవుదినంగా ప్రకటించాలి : గిరిజన సంఘం

చిలకలూరిపేట,ఫిబ్రవరి10,ప్రభాతవార్త: తెలంగాణా, కర్ణాటక, హర్యానా, ఒరిస్సా రాష్ట్రాలలో సుగాలీ ప్రజల ఆరాధ్యదైవమైన శ్రీ సంతసేవాలాల్ జయంతి కార్యక్రమాన్ని ఈనెల 15వ తేదీన రాష్ట్ర ప్రభుత్వం శెలవుదినంగా ప్రకటించాలని గిరిజన సంఘాల రాష్ట్ర అధ్యక్షుడు బి శ్రీనునాయక్ శనివారం డిమాండ్ చేశారు. ఈనెల 15వతేదీన శ్రీ సంత్ సేవాలాల్ జయంతిని పట్టణంలోని రైతుబజార్ ఎదురుగా ఉన్న ఏకలవ్య విగ్రహం వద్ద నిర్వహించి, అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటుచేయనున్నట్లు తెలిపారు. ఎస్‌టి సంఘ నాయకులు చినినాయక్, పి శ్రీనివాసరావు, శివశ్రీను, దేవరడేవిడ్, రాంబాబు నాయక్, మోగిలి సాంబయ్య, కొండ్రముట్ల నాగేశ్వరరావు, పుట్టా వెంకట్, బుల్లోడు, బి వెంకట్‌లు పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,

# 14న వైకాపా ఎంపి అభ్యర్ధి అనీల్‌కుమార్ యాదవ్ రాక: ఘనంగా స్వాగత ఏర్పాట్లు

నరసరావుపేట, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త : నరసరావుపేట వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ పార్లమెంట్ అభ్యర్ధి అనీల్‌కుమార్ యాదవ్‌కు ఈ నెల 14న ఘన స్వాగతం పలకాలని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పిలుపునిచ్చారు. శనివారం స్ధానిక పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎం.పి.అభ్యర్ధిగా పోటీ చేయనున్న అనీల్‌కుమార్ యాదవ్ తొలిసారిగా నరసరావుపేట ఎన్నికలకు ముందు నరసరావుపేటకు వస్తున్న సందర్భంగా పట్టణంలో భారీ బైక్ ర్యాలీ, బహిరంగ సభ జరుగుతాయన్నారు. సిఎం వై.ఎస్.జగన్ మోహన్‌రెడ్డి బిసిలకు పెద్దపీఠ వేసే క్రమంలో ఆయనను ఎం.పి. అభ్యర్ధిగా



ఇక్కడ నిలబెట్టారని తెలిపారు. ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ బిసిలకు రాజకీయంగా పెద్దపీఠ వేయడం జరిగిందన్నారు. సిఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ బిసి, ఎస్.సి, ఎస్.టి, మైనార్టీ నాయకులు అనీల్‌కుమార్ యాదవ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. అదే విధంగా మండలంలోని కాకాని, పెట్లూరివారిపాలెం తదితర గ్రామాల నుండి బైక్ ర్యాలీ ప్రారంభం అవుతుందన్నారు. పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో ఆయనకు ఘన స్వాగతం పలుకుతూ విజయవంతం చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పిలుపునిచ్చారు.

**పి.వి.కి భారతరత్న పట్ల ఎమ్మెల్యే హర్షం...**

మాజీ ప్రధానమంత్రి పి.వి.నరసింహారావుకు భారతరత్న కేంద్ర ప్రభుత్వం ప్రకటించడం పట్ల ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తెలుగువారైన పి.వి.నరసింహారావుకు ఈ అవార్డును ప్రకటించి అందరిని గౌరవించిందన్నారు.

### సిఎం సహాయ నిధి నుండి రూ.10 లక్షల ఆర్ధిక సహాయం

నరసరావుపేట, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త : ముఖ్యమంత్రి సహాయనిధి నుండి విడుదలైన రూ.10 లక్షల విలువైన చెక్కులను ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి లబ్దిదారులకు శనివారం అందజేశారు. పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పేదలకు భరోసాను, ధైర్యాన్ని కల్పించిన ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అని అన్నారు. నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన 10 మంది లబ్దిదారులకు రూ.10



లక్షల విలువైన చెక్కులను అందజేశామన్నారు. పేద ప్రజలకు కార్పోరేట్ స్ధాయి వైద్యం కోసం సిఎం వై.ఎస్.జగన్ సిఎంఆర్ఎఫ్ కింద ఆర్ధిక సహాయం అందజేస్తున్నారని తెలిపారు. అతి కొద్దిమందికి మాత్రమే గత ప్రభుత్వ కాలంలో సిఎంఆర్ఎఫ్ కింద అరకొరగా సహాయం చేసేవారని తెలిపారు. రూ.కోటిన్నరకు పైగా నియోజకవర్గంలో లబ్దిదారులకు సిఎంఆర్ఎఫ్ నిధులను అందజేశామని, ఆదుకున్నామని ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలియజేశారు. లబ్దిదారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## వైకాపా అవినీతికి ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెబుతారు: డాక్టర్ అరవింద్‌బాబు

నరసరావుపేట, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త :"వైకాపా అవినీతికి ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్తారని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. శనివారం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలో అన్ని అంశాలలో అవినీతి చేశారని ఆరోపించారు. నిబంధనలకు విరుద్ధంగా వెంచర్లు, రియల్‌ఎస్టేట్ వ్యాపారాలు జరిగాయన్నారు. దీనిపై విచారణ చేయాలన్నారు. అన్ని ఆధారాలు



తమ వద్ద ఉన్నాయన్నారు. ఎన్ని కుట్ర కేసులు పెట్టినా తగ్గేది లేదన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీని ఓడించడమే తమ క్ష్యమన్నారు. ఖచ్చితంగా రాబోయే రోజుల్లో అధికారపార్టీ అవినీతిపై విచారణ చేయిస్తామన్నారు. ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అయినట్లు తెలిపారు. అవినీతిపై బహిరంగ చర్చకు సిద్ధమని, అనుమతులు ప్రభుత్వశాఖల నుండి తీసుకోవాలని డాక్టర్ అరవింద్‌బాబు ఈ సందర్భంగా పేర్కొన్నారు. సమావేశంలో నాయకులు గూడూరు శేఖర్, కడియం కోటి సుబ్బారావు, కొక్కెర గంగాధర్, మాబు, రఫీ, మీరావలి తదితరులు పాల్గొన్నారు.




### ఈశ్వర్ ఫెస్ట్ - 2024 గోడ పత్రికల ఆవిష్కరణ

నరసరావుపేట, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త : ఈశ్వర్ ఇంజనీరింగ్ కళాశాలలో జరిగే ఈశ్వర్ ఫెస్ట్ - 2024 ఈ నెల 23,24 తేదీలలో నిర్వహిస్తున్నామని, ఇందుకు సంబంధించిన గోడ పత్రికలను శనివారం ఛైర్మన్ షేక్.మీరావలి ఆవిష్కరించారు. కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి కరీమ్, డైరెక్టర్ షరీఫ్, ప్రిన్సిపాల్ జి.నాగమల్లేశ్వరరావు పాల్గొని మాట్లాడారు. ఈశ్వర్ ఫెస్ట్‌లో పోస్టర్ ప్రజంటేషన్, పేపర్ ప్రజంటేషన్, ప్రాజెక్ట్ ఎక్స్‌పో, జనరల్ క్విజ్, క్రికెట్, వాలీబాల్, చెస్, రన్నింగ్, బ్యాడ్మింటన్, మ్యూజిక్, డ్రామా, విచిత్ర వేషధారణ తదితర పోటీలు జరుగుతాయన్నారు. పాల్గొనేవారు తమ పేర్లను కళాశాలలో నమోదు చేసుకోవాలన్నారు.

## సిద్ధార్ధ ఫార్మసీ కళాశాలలో లైఫ్ సైన్స్ క్యాంపస్ ఇంటర్వ్యూలు

నరసరావుపేట, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త : సిద్ధార్థ ఫార్మసీ కళాశాలలో కేటాలిస్ట్ హెల్త్‌కేర్ మరియు లైఫ్ సైన్స్ సంస్ధల ఆధ్వర్యంలో శనివారం క్యాంపస్ ఇంటర్వ్యూలు జరిగాయి. వివరాలను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.ఎస్.కె.ప్రసాదరావు, వైస్ ప్రిన్సిపాల్ అజయ్, రమేష్ తదితరులు తెలియజేశారు. ఇంటర్వ్యూలకు 200 మంది అభ్యర్థులు వివిధ కళాశాలల నుండి పాల్గొంటారని తెలిపారు. 45 మంది విద్యార్థులు ఇతర కళాశాలల నుండి, తమ కళాశాల నుండి 54 మంది విద్యార్థులు పాల్గొన్నట్లు తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు రూ.15 వేల నుండి రూ.50 వేలు వేతనం వరకు లభిస్తాయని ఇంటర్వ్యూలు నిర్వహించిన బి.వెంకట్ తెలిపారు. 30 మంది ఉద్యోగాలకు ఎంపికైనట్లు వారు తెలిపారు.

### లోకేష్ శంఖారావంను విజయవంతం చేయాలి : నాగోతు శౌరయ్య



నకరికల్లు, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త : టిడిపి యువ నాయకులు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ నిర్వహించనున్న శంఖారావం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మాజీ ఎంపిపి, టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు నాగోతు శౌరయ్య కోరారు. శనివారం ఆయన తన కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడారు. తెలుగుదేశంపార్టీ నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. గడిచిన నాలుగున్నరేళ్ళ కాలంలో రాష్ట్రంలో సర్వనాశనం అయ్యిందన్నారు. నారా లోకేష్‌కు అండగా నిలిచి ఆయనను ముందుకు నడిపే బాధ్యత రాష్ట్ర ప్రజలపై ఉందన్నారు. శంఖారావం కార్యక్రమాన్ని పార్టీ శ్రేణులు విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# కొండవీటి చరిత్రను భావితరాలకు తెలియజేయాలన్నదే ఉద్దేశ్యం: జెసి

యడ్లపాడు, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త : చరిత్ర కలిగిన కొండవీడు కోట ప్రాంత విశిష్టత నాటి పురాతన శిలాసంపద, కట్టడాలు, భావులు, చెరువులు, చరిత్రను భావితరాలు తెల్సుకోవల్సిన అవసరం ఉందని, అందులో భాగంగానే కొండవీడు కోట ఫేస్ట్ 2024 కార్యక్రమాన్ని ఏర్పాటుచేయటం జరిగిందని జిల్లా జాయింట్ కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ పేర్కొన్నారు. మండల పరిధిలోని కొండవీడు కోటలో శనివారం నిర్వహించిన ఉత్సవాల కార్యక్రమంలో పాల్గొన్నారు. తొలుత జాయింట్ కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్, మాజీ ఎమ్మేల్సీ టిజివి కృష్ణారెడ్డి, ట్రెయినీ కలెక్టర్ కల్పశ్రీ, అర్‌డివో సరోజిని, ఇతర జిల్లా స్దాయి అధికారులు పాల్గొని జ్యోతి ప్రజ్వలన గావించారు. అనంతరం జరిగిన సభలో ప్రసంగించారు. తదుపరి కార్యక్రమాన్ని ప్రారంభించుతున్నట్లుగా అనవేమారెడ్డి విగ్రహం వద్ద




బెలూన్‌లను వదిలి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ 1314వ శతాబ్దంలో నాటి రెడ్డి రాజుల చరిత్ర పై విద్యార్దులకు అవగాహన కలుగజేయటం జరుగుతుందని, వీటితోపాటు అనేక రకాల సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటుచేయటం జరిగిందని తెలిపారు. తదుపరి మాజీ ఎమ్మెల్సీ టిజివి కృష్టారెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఉత్సవాలను నిర్వహించటం జరిగిందని, తిరిగి మరలా చాలా కాలానికి ఉత్సవాలను నిర్వహించటం చాలా అభినందనీయమని, నాటి చరిత్ర తెల్సుకొనేందుకు ఎంతో అవకాశం ఉంటుందన్నారు. వివిధ పాఠశాలల నుండి విచ్చేసిన విద్యార్దిని, విద్యార్దులు, కళాకారులు పలు రకాల సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించటం జరిగింది.

## లయోలా హై స్కూల్ గోల్డెన్ జూబ్లీ వేడుకలు




వినుకొండ,ఫిబ్రవరి10,ప్రభాతవార్త: పట్టణంలోని లయోలా హై స్కూల్ గోల్డెన్ జూబ్లీ వేడుకలు మొదటి రోజు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు, మాజీ ఎమె ్మల్యేలు జీ.వీ ఆంజనేయులు, మకె ్కన మల్లికార్జునరావులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సభను ఉద్దేశించి వారు మాట్లాడుతూ విద్యతో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చన్నారు. ప్రతి ఒక్కరి జీవితంలో విద్యార్థి దశ ఎంతో కీలమని ప్రాముఖ్యమని పేర్కొన్నారు. లయోలా విద్యా సంస్థల్లో విద్య అభ్యసించిన వారు రాజకీయ, క్రీడా, వ్యాపార రంగాల్లో మంచి ఉన్నత స్థాయిల్లో స్థిరపడటం గర ్వకారణమన్నారు. కార్యక్రమంలో దేశ, విదేశాల నుంచి పూర్వ విద్యార్థులు అనేక మంది పాల్గొన్నారు.

## నిరుద్యోగులకు మద్ధతుగా 13న పట్టణంలో ర్యాలీ



వినుకొండ,ఫిబ్రవరి10,ప్రభాతవార్త: డిఎస్సీ, నిరుద్యోగ అభ్యర్థుల పట్ల వైకావ ప్రభుత్వం అనుసరిస్తున్న దుర్మార్గపు విధానాలను నిరసరసిస్తూ తెలుగుదేశం పార్టీ యువ విభాగం ఆధ్వర్యంలో ఈ నెల 13న పట్టణంలో నిరసన ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలుగు యువత నాయకులు పేర్కొన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో జిల్లా తెదేపా అధ్యక్షులు జీ.వీ ఆంజనేయులు పాల్గొంటారని వెల్లడించారు. కార్యక్రమంలో తెలుగు యువత అధికార ప్రతినిధి లగడపాటి శ్రీనివాసరావు, నియోజకవర్గ టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు బోడిపూడి శంకర్, నర్రా కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## 'ఎల్ఐసి అభివృద్ధికి కృషి చేయాలి'

వినుకొండ,ఫిబ్రవరి10,ప్రభాతవార్త: ప్రజలు ఎల్ఐసిలోనే పెట్టేందుకు ఏజెంట్లు కృషి చేయాలని ఎల్ఐసి ఏజెంట్స్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షులు టి. కోటేశ్వరరావు అన్నారు. స్థానిక బ్రాంచి కార్యాలయంలో ఎల్ఐసి ఏఓఐ ఏజెంట్ల సర్వసభ్య సమావేశం సీనియర్ ఏజెంట్ ఎస్. కోటేశ్వరరావు అధ్యక్షతన శనివారం జరిగింది. ఈ సందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడుతూ సంస్థలో మార్పుల వల్ల



ప్రయోజనాలు దెబ్బతినడంతోపాటు ఏజెంట్లకు అనేక రకాల ఇబ్బందులు రానున్నాయని అన్నారు. ఏజెంట్లు ఐక్యంగా ఉండి వాటన్నింటిని ఎదుర్కోవాలని చెప్పారు. ఏజెంట్లకు ఇచ్చే గ్రాడ్యుటి లెక్కింపు విధానంలో మార్పులు తీసుకురావాలనే తదితర డిమాండ్లను ప్రస్థావించారు. కార్యక్రమంలో బ్రాంచి ఏవోఐ కార్యదర్శి బొంకూరి వెంకటేశ్వర్లు, గల్లా సీతారామయ్య, పి. శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. నూతన కమిటీ ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. గౌరవ అధ్యక్షులుగా సన్నేగంటి

### పవన్‌కళ్యాణ్ పర్యటన ప్రాంతాలను పరిశీలించిన జనసేన నేత బాలాజీ

చిలకలూరిపేట,ఫిబ్రవరి10,ప్రభాతవార్త: జనసేన పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ త్వరలో ఉమ్మడి గుంటూరు జిల్లాలో పర్యటించనున్నారు. కాగా దీనికి సంబంధించి సభాస్థలి, హెలీప్యాడ్ స్థలాలను ఎంపికచేసేందుకు జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్రా కో కన్వీనర్ పెంటేల బాలాజీ పార్టీ నాయకులతో కలసి శనివారం పర్యటించారు. గురజా ల, పిడుగురాళ్ల ప్రాంతంలో వీటిని వారు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ



రాష్ట్రంలో అరాచకపాలన తాండవిస్తున్నదని, వైసిపి హయంలో రాష్ట్రం పదేళ్ల వెనుకకు పోయిందని విమర్శించారు. గ్రామాలలో కనీసం మౌళిక వసతులు కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందని, దీనితో ప్రజలలో తీవ్ర వ్యతిరేకత ఎర్పడిందని ఆయన అన్నారు. రానున్న ఎన్నికలలో వైసిపికి బుద్ది చెప్పటానికి ప్రజలంతా సిద్దంగా ఉన్నారని, జనసేన, తెలుగుదేశం పార్టీలకు పట్టం కట్టటానికి సంసిద్దులై ఉన్నారని బాలాజీ వివరించారు. సెంట్రల్ ఆంధ్రా ఎలక్షన్ కమిటి కో కన్వీనర్ నిశ్శంకర శ్రీనివాస్, గురజాల నియోజకవర్గ సమన్వయకర్త కటకం అంకారావు, ఖాసీం, జనసేన నాయకులు కొసనా పిచ్చయ్య, గోపి తదితరులు పాల్గొన్నారు.

### అమరవీరుల ఆశయాల సాధనకు అందరం కృషిచేయాలి


చిలకలూరిపేట,ఫిబ్రవరి10,ప్రభాతవార్త:అమరవీరుల ఆశయాల సాధనకు అందరూ కృషిచేయాలని సిపిఐ ఏరియాకార్యదర్శి నాగబైరు సుబ్బాయమ్మ పిలుపునిచ్చారు. మండలంలోని వేలూరు గ్రామంలో పార్టీ నాయకులు బొంతా దానియేలు 46వ వర్ధంతి, బొంతా మస్తాన్ 34వ వర్ధంతిని నిర్వహించారు. సిపిఐ నాయకులు బొంతా సుబ్బారావు, కందిమళ్ల వెంకటేశ్వర్లు, తాళ్లూరి బాబూరావు, పేలూరి రామరావు, సురభీ రాజు, బొంతా ధనరాజ్, శేషయ్య, రాజారావు, తన్నీరు వెంకటేశ్వర్లు, ఆరాధ్యుల రామకృష్ణ, కాసా సాంబయ్య జీవరత్నం, అయ్యమ్మరావు, భగత్‌సింగ్, నాగేశ్వరరావు నాయుడు శివకుమార్, కోటేశ్వరరావు, నాని, మదు తదితరులు పాల్గొన్నారు

### ప్రత్తిపాటి ఫౌండేషన్ ఆర్ధికసాయం

చిలకలూరిపేట,ఫిబ్రవరి10,ప్రభాతవార్త: పట్టణంలోని 33వ వార్డు సంజీవనగర్‌కు చెందిన పాశం కొండమ్మ మృతిచెందారు. విషయం తెలుసుకున్న మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు వారి కుటుంబానికి ప్రత్తిపాటి ఫౌండేషన్ ద్వారా రూ10వేలు ఆర్ధిక సహాయాన్ని పార్టీ నాయకుల ద్వారా పంపించారు. ఈ సహాయాన్ని పార్టీ నాయకులు ఎస్‌కె కరిముల్లా, ఇనగంటి జగదీష్‌బాబు, పఠాన్ సమద్‌ఖాన్, మద్దుమాల రవి, మూకిరి వీరంజనేయులు, మూకిరి సతీష్, తులశమ్మ, సుభాషిణి, ప్రేమయ్య, సుబ్బయ్యలు శనివారం అందచేశారు.

## పబ్లిక్ ప్రాసిక్యూటర్ దేశిరెడ్డి మల్లారెడ్డికి సత్కారం

నరసరావుపేట టౌన్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త : ప్రముఖ న్యాయవాది, 13వ అదనపు జిల్లా పబ్లిక్ ప్రాసిక్యూటర్ దేశిరెడ్డి మల్లారెడ్డిని శనివారం పలువురు పట్టణ ప్రముఖులు సన్మానించారు. గోపిరెడ్డి యువసేన నాయకులు పంగులూరి విజయ్‌కుమార్ ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా మల్లారెడ్డి నియామకం ఎంతో సంతోషమన్నారు. ప్రతి పేదవానికి కోర్టుల్లో న్యాయం జరిగేందుకు ఆయన నియామకం దోహదపడు తుందన్నారు. ఎన్నో సంవత్సరాలుగా న్యాయవాద వృత్తికి ఆయన గౌరవం పెంచారని తెలిపారు. ఉచితంగా న్యాయ సేవలను అందించే గొప్ప మనస్సు న్యాయవాది మల్లారెడ్డిది అని వక్తలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.



# ఎంతమందిపెయిడ్ ఆర్టిస్టులు వచ్చినా జగన్‌ను ఏమీ చేయలేరు: కోనా రఘుపతి

బాపట్ల,ఫిబ్రవరి10,ప్రభాతవార్త: అపర చాణీక్యుడు,రాజకీయాల్లో తనకు తానే సాటి మాజి ప్రధాని పివి నరసింహారావుకు భారతరత్న అందించడం చాలా సంతోషదాయకమని శాసన సభ్యులు,మాజి డిప్యూటీస్పీకర్ కోనా రఘుపతి అన్నారు. స్ధానిక కోనా చాంబర్‌లోని వైసిపి కార్యాలయంలో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారత దేశం ఆర్ధికంగా నిలదొక్కుకుందంటే దానికి ి కారణం మాజి ప్రధాని పీవి నరసింహారావే




నన్నారు.ప్రపంచం మొత్తం ఆర్ధిక మాద్యంతో ఇబ్బందులు పడుతున్న సమయంలో పివి నరశింహారావు చెపట్టిన ఆర్ధిక సంస్కరణల వలననే మనదేశం ఆర్ధికంగా అభివృద్ధి చెందిందన్నారు.ఆయన బహుబాష కోవిదుడు,మృదు స్వబావిఅని అన్నారు.అటువంటి వ్యక్తికి బిజెపి నేతృత్వంలో ప్రభుత్వం ఆయనను భారత రత్న సత్కరించడం యావత్ తెలుగుజాతిని మనందరి గౌరవించడమేన్నారు. ఆయన స్పూర్తితో ముందుకు వెల్లాలన్నారు.

**షర్మిల కాబట్టే బాపట్ల నుంచి వెళ్ళగలిగారు:**

వైఎస్ షర్మిల కాబట్టే బాపట్ల నుంచి బయటకు వెళ్ళగలిగారని,అమె కుటుంబంతో తనకు న్న అనుభందం కారణంగా అమె ఏమి అనలేక పో యామే కాని చేతకాక కాదన్నారు.రాష్ట్రంలో చనిపోయిన,భూస్ధాపితం అయినపార్టీ కాంగ్రెస్‌పార్టీ అని అన్నారు.అటువంటి పార్టీ నుంచి మేమున్నామంటూ వారి ఉనికిని చాటుకుంటూ జాతియపార్టీ అయిన పార్టీ చిన్న స్ధానిక పార్టీల కనుసన్నలలో వారి చెప్పు చేతల్లోమనరాష్ట్రంలో నడుస్తుందన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌ను ఇబ్బంది పెట్టాలనే ద్యేయంతో పనిచేస్తుందన్నారు. కాంగ్రెస్‌పార్టీ మన రాష్ట్రానికి చేసినటువంటి నష్టాన్ని ఏవ్వరూ కూడా మర్చిపోలేదన్నారు. కాని హస్తాన్ని మాత్రం మర్చిపోయారన్నారు. రాష్ట్రం విడిపోయన తరువాత రూ.1లక్ష40వేల కోట్ల నష్టంలోఉంది దానికా కారణం కాంప్రెస్‌పార్టీనేన్నారు. అటువంటి పార్టీకి షర్మిల వత్తాసు పలకడం అసహ్యంగా ఉందన్నారు.చనిపోయిన వ్యక్తి రాజశేఖర్‌రెడ్డిని చార్జ్‌షీటులో వేసి అకుటుంబం మొత్తాన్నినాశనం చేయడానికి కాంగ్రెస్‌పార్టీ ప్రయత్నించిందన్నారు.అదే విధంగా సిగ్గు,ఎగ్గు లేకుండా వైఎస్ విగ్రహాల గురించి మాట్లాడటం సమజంసంగాలేదన్నారు.రాజశేఖర్ రెడ్డి గురించి మాట్లాడు హాక్కు వారు కోల్పోయారన్నారు.ఏవ్వడో మాట్లాడుతుంటాడు రాజశేఖర్‌రెడ్డి బోమ్మ తగలపెట్టాడని కాని అరోజున 2004న తనకు సీటు రాలేదని అభిమానులు పార్టీ కార్యాలయంలోని చాపలు,కుర్చిలను తగలబెట్టడం మాత్రమే జరిగిందన్నారు.ఏమి తెలియని అజ్ఞానులు పార్టీలో పదవులను అలంకార ప్రాయంగా పెట్టుకుని మాట్లాడుతున్నాడని వాటిని మానుకోవాలన్నారు. అనాడు రాజశేఖర్‌రెడ్డి ని పిసిసి ప్రసిడెంట్ చేసింది కోనాప్రభాకరరావు అని అన్నారు.మరళా పార్టీ విదానాలకు వ్యతిరేకంగా కార్యక్రమాలు చేసినందుకు ఆ రోజున చంద్రబాబును,రాజశేఖర్‌రెడ్డిని,దాసులను సస్పెండ్ చేసింది కోనా ప్రభాకరరావు అని తెలుసుకోవాలన్నారు.ఈ రోజు రాజకీయాల్లో చెత్త సంస్కృతిని చూస్తున్నామన్నారు. బిజెపి ,పవన్‌కళ్యాణ్‌ను పెట్టుకుని పోటీచేసినా డిపాజిట్‌లు కూడా రాలేదన్నారు. షర్మిలకు అవగాహన లేక బాపట్లలో అభివృద్ధి జరగలేదని మాట్లాడుతున్నారన్నారు. అదే విదంగా ఇసుక మాఫియా అంటూ మాట్లాడారు ఇక్కడ దోరికేతి కేవలం బుసక మాత్రమే ఇదికట్టుబడికి పనికిరాదు ఫిల్లింగ్‌కుమాత్రమే పనికి వస్తుందన్నారు. రాజకీయ ఉనికిని కాపాడు కోవడం కోసం రఘుపతిని అనాలనే లేదా మాట్లాడాలని మాత్రమే మాట్లాడుతున్నారన్నారు. ఆయన ఏం పీకారు అనడం అసభ్య పధం అనిఅన్నారు. బాపట్లలో షర్మిల కాబట్టే బాపట్లను దాటనిచ్చామన్నారు. వేరే వారైతే ఇంకోక రకంగా ఉండేదన్నారు.రాష్ట్రంలో చంద్రబాబు ప్రజలకు ఏది ఇచ్చే ఉద్దేశ్యం లేదు అందుకే ఏది పడితేఅ ది మాట్లాడుతున్నాడన్నారు. రాజకీయ ఉన్మాదులు,స్వార్ధపరులను కట్టడి చేయాలన్నారు.అదే విధంగా పెయిడ్ ఆర్టీస్టులు ఎంత మందివచ్చినా జగన్‌ను ఏమి చేయలేరన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చేజర్ల నారాయణరెడ్డి,కోకి రాఘవరెడ్డి,డేవిడ్,నర్రావెంకటరావు,జోగిరాజా,మాల్యాద్రి, పాల్గొన్నారు.

## 'పేదల సొంతింటి కలను నేరవేర్చింది బీజేపీనే'

కొల్లిపర,పిబ్రవరి 10 ప్రభాతవార్త: భారతీయ జనతాపార్టీ ప్రధానమంత్రి ఆవాస్ యోజన పధకం ద్వారా పేద ప్రజలకు సొంతింటి కల నేరవేర్చిందని బీజేపీ రాష్ట్ర ఉపాద్యక్షుడు చందు సాంబశివరావు పేర్కొన్నారు.శనివారం మండల పరిధిలోని దావులూరులో బీజేపీ నాయకులు పల్లెకు పోదాం



కార్యక్రమం నిర్వహిం చారు. గ్రామంలో బీజేపీ నాయకులు తిరుగుతూ కేంద్ర ప్రభుత్వం ద్వారా పేద ప్రజలకు చేసిన సదుపాయాలు గురించి వివరించారు.ఈ సందర్భంగా సాంబశివరావు మాట్లాడుతూ దేశంలో అన్ని రంగాలు అభి వృద్ధి చెందాలంటే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వం ఎంతైనా అవసరముందన్నారు.రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని కేంద్ర ప్రభుత్వం ఏడాదికి రూ.6 వేలు రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నట్లు చెప్పారు.అనంతరం పార్టీలో చేరిన వారిని కండువాతో ఆహ్వానించారు.కార్యక్రమంలో బీజేపీ మండల అద్యక్షుడు మునగాల కృష్ణమూర్తి,తెనాలి అసెంబ్లీ కన్వినర్ కఠారు వాసుదేవనాయుడు,జిల్లా కార్యదర్శి కన్నెగంటి ప్రశాంతి,మండల ప్రధాన కార్యదర్శి అశ్వనీకుమార్,జిల్లా ఉపాద్యక్షుడు మంద్రు మురళి తదితరులు పాల్గొన్నారు.

## నెహ్రూనికేతన్ స్వర్ణోత్సవ వేడుకల భారీ ర్యాలీ

తెనాలి,పిబ్రవరి 10 ప్రభాతవార్త: స్ధానిక బోస్‌రోడ్డు లోని నెహ్రూనికేతన్ విద్యాసంస్ధను స్థాపించి 50 సంవత్సరాలు కావటంతో స్వర్ణోత్సవ వేడుకల్లో దిగ్విజయంగా నిర్వహించిన సందర్భంలో శనివారం ఉదయం పురవీధుల్లో భారీ విజయోత్సవ ర్యాలీని జరిపారు.పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్ మురళీకాంత్ వి




దాసరి,ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీమతి గీతాకాంత్, నెహ్రూ నికేతన్ వ్యవస్థాపకులు దాసరి ప్రకాశరావు జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు.ర్యాలీ బోస్‌రోడ్డులోని నెహునికేతన్ నుండి ప్రారంభమై గాంధీచౌక్, మెయిన్‌రోడ్డు, గంగా నమ్మ పేట, ప్రకాశంరోడ్డు, రజక చెరువు, జయప్రకాష్‌చౌక్, కొత్తపేట,దేవిచౌక్ మీదుగా తిరిగి పాఠశాలకు చేరింది.ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో బాలబాలికలు,ఉపాధ్యాయులు,నెహునికేతన్ బోధనేతర సిబ్బంది బ్యానర్లు,రంగు రంగుల జెండాలు చేతపట్టి స్వర్ణోత్సవ నినాదాలు చేస్తూ ర్యాలీలో పాల్గొన్నారు.దైనందిన కార్యక్రమాలకు భిన్నంగా తాము ఇటువంటి భారీ ర్యాలీలో పాల్గొనటం ఆటవిడుపుగా ఉందని బాలబాలికలు తమ సంతోషాన్ని వ్యక్తపరిచారు.

## దేశం గర్వించదగ్గ మహనీయులు పివి ,చరణ్‌సింగ్,ఎం.ఎస్.విశ్వనాథన్

గుంటూరు కల్చరల్, ఫిబ్రవరి 10,ప్రభాతవార్త : భారతరత్న పురస్కారాలు అందుకున్న మాజీ ప్రధానులు పివి నరసింహారావు,చౌదరి చరణ్‌సింగ్,సుప్రసిద్ధ వ్యవసాయ శాస్త్రవేత్త ఎం.ఎస్.స్వామినాథన్‌లకు భారతరత్న పురస్కారాన్ని ప్రకటించడం గొప్పవిషయమని ఆముగ్గురు




భారతదేశం గర్వించదగ్గ బిడ్డలని అవగాహన సంస్థ సభ్యులు హర్షం ప్రకటించారు.సంస్థ కార్యాలయంలో భారతరత్న పొందిన ఆ ముగ్గురు చిత్రపటాల వద్ద పూలమాలలు ఉంచి అవగాహన సంస్థ సభ్యులు ఘనంగా నివాళులర్పించారు.కార్యక్రమంలో అవగాహన సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి మాట్లాడుతూ పురస్కారాలు అందుకున్న ముగ్గురు ఈ అత్యున్నత గౌరవానికి సంపూర్ణంగా అర్హులని,ఈ పురస్కారాల ప్రధానంతో ఆ పురస్కారానికే గౌరవం వచ్చిందని చెప్పవచ్చన్నారు.కార్యక్రమంలో విద్యావేత్త ఆర్.వి.సింగరయ్య,సంస్థ సభ్యులు వెంకటరత్నం,భావన్నారాయణ,మురళీకృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

# బాపట్ల జిల్లా వార్త



• వేమూరు • రేపల్లె • బాపట్ల • పర్చూరు • అద్దంకి • చీరాల

## 'భూ యాజమాన్య హక్కుచట్టం న్యాయవిరుద్ధం'

గుంటూరు కల్చరల్, ఫిబ్రవరి 10,ప్రభాతవార్త : ప్రభుత్వం తీసుకొచ్చిన భూయాజమాన్య హక్కుచట్టం-2023 జాతీయ చట్టాలకు,రాజ్యాంగానికి ప్రజాస్వామ్య విధనాలకు విరుద్ధమైందని అవగాహన సంస్థ సభ్యులు పేర్కొన్నారు. సామాన్య,మధ్య తరగతి ప్రజలకు అనేక కష్టనష్టాలకు కారణమవుతుందని అన్నారు. సమావేశంలో పలువురు సీనియర్ న్యాయవాదులు, మేధావులు ప్రభుత్వం తెచ్చిన చట్టం విధానాన్ని విమర్శించారు. సంస్థకార్యాలయంలో




నిర్వహించబడిన చర్చా కార్యక్రమాన్ని రాజ్యాంగ చర్చావేదిక కార్యదర్శి అవధానుల హరి అధ్యక్షత వహించారు.

# లోకేష్ 'శంఖారావం'ను విజయవంతం చేయాలి

బాపట్ల,ఫిబ్రవరి 10,ప్రభాతవార్త: తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి ,యువ నాయకుడు నారా లోకేష్ చేపట్టిన శంఖారావం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలుగుదేశం పార్టీ ఎంపి అభ్యర్ధిగా ప్రయత్నాలు చేస్తున్న వరప్రసాదరావు కోరారు. పట్టణంలోని ఒక లాడ్జిలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నారా లోకేష్ గతంలో చేపట్టిన యువగళం కార్యక్రమానికి విశేష స్పందన వచ్చిందన్నారు. యువగళం పేరుతో లోకేష్ రాష్ట్రాన్ని నిద్రలేపారన్నారు. అదే విధంగా మరళా శంఖారావం పేరుతో కార్యక్రమాన్ని తలపెట్టారన్నారు. ఈ కార్యక్రమన్ని గ్రామాలు,మండలాలు,నియోజకవర్గాల్లో ప్రజలు విజయవంతం చేయాలన్నారు. గత ఐదేళ్ళ క్రితం లోకేష్‌బాబుకు ప్రస్తుత లోకేష్‌కు చాలా వ్యత్యాసం ఉదన్నారు. రానున్న రోజుల్లో చంద్రబాబు వారసత్వాన్ని లోకేష్ తీసుకుంటారన్నారు.పార్లమెంట్ నియోజవర్గ పరదిలోని శాసన సభ్యులు,ఇన్‌చార్జ్‌లను కలవకుండా మీరే స్వయంగా పార్టీ కార్యాక్రమాలు నిర్వహిస్తున్నారని ఇది ఎందుకు జరుగుతుందని అడిగిన ప్రశ్నకు సమాదానంగా నాకు రాజకీయ అనుభవంలేదు నేరు రాజకీయాల్లో ఎంత వరకు ఉండగలను,తనకంటూ సొంతగా ఎంత వరకు బలముంది.రాజకీయాలు నేను చేయగలనా అనే ప్రశ్నలకు సమాదానంగా నేను సొంతగా కార్యక్రమాన్ని నిర్వహించానని దానిలో తాను విజయంసాదించినట్లేనన్నారు. పార్టీ తరుపున అనుమతి తనకు ఉన్నట్లయితే అందరూ కలిసి పనిచేయడానికి సిద్దంగా ఉన్నారన్నారు.తాను తరచూ వారితో మాట్లాడుతూనే ఉన్నానన్నారు. అందరూ నాతో టచ్‌లోనే ఉన్నారన్నారు. తనకు సీటు కేటాయించకపోయినా తెలుగుదేశం పార్టీ




గెలుపుకోసం కృషి చేస్తానన్నారు.అంతేకాదు ఈ పార్లమెంట్ నియోజకవర్గంలో తాను సేవాకార్యక్రమాలను కొనసాగిస్తూనే ఉంటానన్నారు. జనసేన పార్టీ అధ్యక్షులు పవన్‌కళ్యాన్ మంచి నాయకుడన్నారు.తనకున్న ఢిల్లీలో ని పరిచయాలతో నియోజకవర్గాన్ని మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానన్నారు. నేను సేవ చేయడానికే రాజకీయాల్లోకి రావడం జరగిందన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు రాజశేఖర్,జంగం ప్రవీణ్,డేటా జోసఫ్,కొండేపు శ్రీనివాసరావు,దేవరకొండ బాబూరావు,డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు ప్రయోజనాలే ప్రభుత్వ ధ్యేయం: కిలారి

పొన్నూరు, ఫిబ్రవరి 10,ప్రభాతవార్త: రైతు ప్రయోజనాలే ధ్యేయంగా వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య అన్నారు. మండల పరిధిలోని కసుకర్రు గ్రామంలో ఉద్యానశాఖ ఆధ్వర్యంలో మంజూరైన తైవాన్ స్ప్రేయర్లను రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కిలారి మాట్లాడుతూ గత ప్రభుత్వాలు రైతులను పూర్తిగా నిర్లక్షం చేశాయన్నారు. ముఖ్యమంత్రి



జగన్మోహనరెడ్డి అధికారంలోకి వచ్చాక రైతులకు మంచి చేయాలన్న ఉద్దేశంతో అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నారన్నారు. దళారీ వ్యవస్థ నిర్మూలనకు ప్రతి సచివాలయం పరిధిలో రైతు భరోసా కేంద్రాన్ని ఏర్పాటు చేసి రైతులకు అవసరమైన వాటిని సంబంధిత కేంద్రం నుండి అందిస్తున్నారన్నారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా నాణ్యమైన విత్తనాలు, పురుగుమందులు, ఎరువులు సకాలంలో నిల్వ ఉంచి అందిస్తున్నట్లు చెప్పారు. గత టిడిపి ప్రభుత్వ హయాంలో ఎరువుల కోసం రైతులు క్యూలో నిలబడి నిరీక్షించి అనారోగ్యం పాలైన సందర్భాలు కూడా ఉన్నాయన్నారు. రైతులకు గిట్టుబాటు ధరను కూడా ముందే ప్రకటించిన ఘనత జగన్‌దన్నారు. రానున్న ఎన్నికల్లో మళ్ళీ జగన్మోహనరెడ్డిని ముఖ్యమంత్రిని చేసేందుకు ప్రజలంతా సిద్దంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యనశాఖాధికారి పీట ఉష, నాయకులు నాగిశెట్టి నరసింహా, కుర్రాపాములు తదితరులున్నారు.

## ప్రజల మన్ననలు పొందిన తహశీల్దార్ గోపాలకృష్ణ

**-అభినందన సభలో తహశీల్దార్ శ్రీకాంత్ కేదార్‌నాథ్**

పొన్నూరు, ఫిబ్రవరి 10,ప్రభాతవార్త: అనతి కాలంలోనే విశేషమైన సేవలందించి చేబ్రోలు మండల ప్రజల హృదయాలను గెలుచుకున్న ఘనత కోటంరాజు వెంకట గోపాలకృష్ణకే దక్కుతుందని తహశీల్దార్ ఎస్ శ్రీకాంత్ కేదార్‌నాథ్ అన్నారు. చేబ్రోలు తహశీల్దార్‌గా పనిచేసి ఎన్నికల నేపథ్యంలో తిరుపతి జిల్లాకు బదిలీ అయిన కెవి గోపాలకృష్ణకు కార్యాలయ సిబ్బంది ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ కేదార్‌నాథ్ మాట్లాడుతూ ఎన్నో ఏళ్ళుగా చెదలు పట్టిన




పైళ్ళకు కూడా చెక్ పెట్టిన ఘనత గోపాలకృష్ణకే దక్కుతుందన్నారు. సర్వేయర్ వీరాంజనే యులు మాట్లాడుతూ గోపాలకృష్ణ ఇక్కడ పనిచేసిన కాలంలో నునున్నానంటూ అండగా నిలిచి తోటి ఉద్యోగుల మనసుల్లో ధైర్యాన్ని నింపారన్నారు. గోపాలకృష్ణ పనిచేసిన కాలంలో పేదల సమస్యలను పరిష్కరించడంలో చూపిన కృషి ఎనలేనిదన్నారు. చేబ్రోలులో గాడి తప్పిన పాలనను ట్రాక్‌పైకి తెచ్చిన ఘనుడు గోపాలకృష్ణ అని చెప్పారు. కొంత మందికి పదవులు అలంకరణ అయితే గోపాలకృష్ణ మాత్రం పదవులకే వన్నె తెచ్చే విధంగా వ్యవహరించారన్నారు. రెవెన్యూ వ్యవస్థపై పూర్తి అవగాహన ఉండడం వల్లే ఎన్నో చిక్కు సమస్యలకు పరిష్కారాన్ని చూపి ఈ ప్రాంత ప్రజల మన్ననలు పొందారన్నారు. చేబ్రోలు తహశీల్దార్ ఈగా రమాదేవి మాట్లాడుతూ ఈ ప్రాంత ప్రజల అభిమానాన్ని చూస్తుంటే గోపాలకృష్ణ ఈ ప్రాంతంలో ఎలాంటి సేవలు అందించారో తెలుస్తుందన్నారు.అనంతరం గోపాలకృష్ణ దంపతులను శాలువాలతో, బొకేలతో, మెమొంటోలతో ఘనంగా సత్కరించారు. సన్మాన గ్రహీత తహశీల్దార్ గోపాలకృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వం సూచించిన విధంగా విధులు నిర్వహించడం ప్రభుత్వాధికారుల విధియని, ఆ విధానంలో రాజీలేకుండా ముందుకు సాగానన్నారు. ప్రభుత్వ ఫలాలను ప్రజలకు చేరవేసిన ఏ అధికారినైనా ప్రజలు గుర్తిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్లు రసపుత్ర సూర్యనారాయణ సింగ్, నాగిరెడ్డి, ఎంపిడిఓ బాబూరావు, ఈఓపిఆర్డీ శ్రీనివాసరావు, మండల స్థాయిఅధికారులు, సర్పంచులు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

## పాల ఉత్పత్తిదారులను ఆదుకోవడమే సంగం ధ్యేయం

**-సంగం డెయిరీ డైరెక్టర్ బొర్రు రామారావు**

పొన్నూరు, ఫిబ్రవరి 10,ప్రభాతవార్త: సంగం డెయిరీ పాల ఉత్పత్తిదారులను ఆదుకోవడమే ధ్యేయంగా పనిచేస్తోందని సంగం డెయిరీ డైరెక్టర్ బొర్రు రామారావు అన్నారు. మండల పరిధిలోని



నండూరు గ్రామానికి చెందిన పాల ఉత్పత్తిదారుడు పారి సుబ్బారావు అకాల మరణం చెందారు. విషయం తెలుసుకొన్న సంగం డెయిరీ డైరెక్టర్ రామారావు, సిబ్బంది గ్రామానికి వెళ్ళి సుబ్బారావు మృతికి సంతాపం తెలిపారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. పాల ఉత్పత్తిదారుల కుబుంబాలకు వర్తించేవన్ని వర్తింపచేస్తామన్నారు.ప్రస్తుతం మట్టి ఖర్చుల నిమిత్తం రూ.10వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అప్పికట్ల చిల్లింగ్ సెంటర్ మేనేజర్‌కాట్ర నరేష్‌బాబు, బుడ్డా బీరయ్య, వేణు గ్రామస్తులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియో అందించాలి

గుంటూరు, ఫిబ్రవరి 10,ప్రభాతవార్త : ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతూ వారి మృతులకు కారణమైన వైసీపీ నాయకులు తక్షణమే రాజీనామా చేయాలని తెలుగుదేశం పార్టీ గుంటూరు నగర అధ్యక్షుడు డేగల ప్రభాకర్ డిమాండ్ చేశారు.నగరంలో కలుషిత నీరు తాగి పద్మ (18) బాలిక మృతి చెందడం చాల బాధాకరం అన్నారు.3రోజుల క్రితం సంగడిగుంటకు చెందిన కొర్రపాటి ఓబులు కలుషిత నీరుతాగి మృతిచెందారు.రాష్ట్ర వైద్య,ఆరోగ్యశాఖ మంత్రి,మేయర్ నగరంలోనే ఉంటున్నారు.రాజకీయ ప్రచార ఆర్భాటాలు ప్రతిపక్షాలపై అవాకులు చవాకులు పేలడం తప్ప ప్రజల ఆరోగ్యాలు ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు.గత వారం రోజులుగా నగరంలో నీరు కలుషితమై ప్రజలు డయేరియా బారిని పడితే ఆరోగ్యశాఖ మంత్రి గానీ,మేయర్ గానీ కన్నెత్తి చూడలేదని ఆరోపించారు.

## అవినీతిపరుడైన కోనాను ఓడించి బాపట్లను

# కాపాడుకుందాం

**కోనాకు బాపట్ల సీటు ఇస్తే ఓడించి తీరుతా : మాజీ ఎమ్మెల్సీ, భాజపా నేత అన్నం సతీష్ ప్రభాకర్**

బాపట్ల,ఫిబ్రవరి 10,ప్రభాతవార్త: అవినీతి పరుడైన బాపట్ల శాసన సభ్యుడు కోనా రఘుపతిని రానున్నసార్వత్రిక ఎన్నికల్లో ఓడించి బాపట్లను కాపాడుకుందామని మాజి ఎమ్మెల్సీ,బిజెపి నాయకులు



అన్నం సతీష్‌ప్రభాకర్ అన్నారు.పట్టణంలోని సిటెల్ హోటల్‌లోని ఆయన కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయనమాట్లాడుతూ బాపట్లలో గతంలో ఎ శాసన సభ్యులు,ఎంపిలు చేయని అవినీతి ,దుర్మార్గులు,అన్యాయాలు ప్రస్తుతం నాయకులు చేస్తున్నారన్నారు. ఈ విషయం పై తాను గత ఏడాదిక్రితం చేపట్టడం జరిగిందన్నారు.కాని ఎమ్మెల్యే నుంచి ఎటువంటి స్పందన రాలేదన్నారు. తాను రాజును,నేను చెప్పిందే వేదం అన్నట్లు అదే బావనలో ఉన్నాడన్నారు. అటువంటి వ్యక్తిని తిరిగి మరళా ఎమ్మెల్యేను చేస్తే నియోజకవర్గ ప్రజలు అనేక రకాలుగా ఇబ్బందులు పడతారన్నారు. రానున్నరోజుల్లో ఏ ప్రభుత్వంవచ్చినా తపులను బయటకు తీసి రఘుపతికి వ్యతిరేకంగా ఓటేవేసి బాపట్లను కాపాడుకుందామన్నారు. ప్రభుత్వం నీ చేతుల్లో ఉంది కనుకనే ఏవ్వరూ బయటపడటంలేదన్నారు. స్వతంనరతం వచ్చిన నాటి నుంచి ఈ నియోజకవర్గంలో కోనా వంటి అవినీతి పరుడిని చూడలేదన్నారు. బాపట్లఓ ఏది చేసిన నేను చేసాను,మా నాన్నచేశాడని చెప్పుకోడం తప్ప చేసింది ఏమిలేదన్నారు. జనాల ఆస్తులు తీసుకుని రోడ్లు పగలగొట్టడం ఇదా అభివృద్ధి అంటే నన్నారు. పెట్రోల్ బంకు మరోకటిరానివ్వనిపరిస్ధితి నేకొందన్నారు. ఇదెక్కడి దుర్మార్గం అని ప్రశ్నించారు.2014 నుంచి నియోజకవర్గంలో ఏ గ్రామంలో అభివృద్ధి చేశానో నేను చెబుతానాన్నరు. 2019 నుంచి కోనా కేమి చేశాడో చర్చకు రావాలన్నారు. బాపట్లలోని హైవే 2014 19లో రాష్ట్రంలో టిడిపి కేంద్రంలో బిజెపి ప్రభుత్వాలు మంజూరు చేశాయన్నారు. కానివాటిపనులు కోనా కాలంలో ప్రారంబమవడంతో అంతా తానే చేశానని చెప్పుకుంటున్నాడన్నారు. నీవు చేసింది కేవలం ఎసైండ్ భూముల్లో బినామీలను పెట్టిఇసుక దోచుకోవడమేన్నారు.నీ బినామీలు అందరూ బయటకు వస్తారన్నారు.ఎక్కడికి గుర్తు పెట్టుకో అనిహెచ్చరించారు.ఇసుక ఎక్కడ ఎంత తవ్వావు ఎంత తవ్వింది అన్ని బయటకు తీస్తామన్నారు. ప్రజా ప్రతినిధి అంటే ప్రజలను భయపెట్టి బెదిరించి పాలనచేయడం కాదనే విషయాన్ని గుర్తుపెట్టుకోవాలన్నారు. రైతులు నీరులేక అనేక అవస్తులు పడుతున్నారన్నారు.తన కాలంలో చివరి భూములకు కూడా నీరందించామన్నారు.రెండవ పంట కోసం సాగరు నీరు ఇవ్వలేక పోతున్నారన్నారు. రాజకీయాల్లో ఎవ్వరిని ఎవ్వరూ ఏమి చేయలేరన్నారు.అందుకే రాజకీయాల్లో హత్యలు ఉండవు,ఆత్మహత్మలే ఉంటాయన్నారు. ప్రస్తుతం ప్రజలకు దుప్పట్లు ముసుగువేస్తున్నారన్నారు. ముసుగేసి మాయ చేయడం కోనాకు పరిపాటేనన్నారు. ఎన్నికలు అయ్యేవకు నిన్ను ఇంటికి పంపే వరకు నేను ప్రజల పక్షాన పనిచేస్తానన్నారు. ప్రజలు అలోచించుకుని ఓటు వేయాలన్నారు. గంజాయిని నీ నాయకులచేత విక్రయిస్తూ చిన్నారులు,విద్యార్ధుల జీవితాలతో అటలాడుతున్నావన్నారు. బాపట్ల మున్సిపాలిటి చరిత్రలో ఫిబ్రవరి నెలలో రెండు రోజులకు ఒకసారి మంచి నీరుఇచ్చే పరిస్ధితిఏపుడూలేదన్నారు. చెరువు మానాన్న తెచ్చాడు,జిల్లానేనుతెచ్చా అని చెప్పుకోవడమేనా మిగిలిన నాయకులు ప్రజా ప్రతినిధులు ఏమి చేయలేదా అని ప్రశ్నించారు.రానున్న ఎన్నికల్లో తప్పకుండా కోనా రఘపతిని ఇంటికి పంపే వరకు నిరంత పోరాటం చేస్తానన్నారు.

## ఏఎన్‌యు డిగ్రీ మూడో సెమిస్టర్ పరీక్షా ఫలితాలు విడుదల

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, ఫిబ్రవరి 10,ప్రభాతవార్త : గత ఏడాది డిసెంబర్‌లో నిర్వహించిన డిగ్రీ మూడవ సెమిస్టర్ కోర్సుల ఫరీక్షా ఫలితాలను శనివారం ఉపకులపతి ఆచార్య పట్టేటి రాజశేఖర్ విడుదల చేశారు.బిఏ,బికామ్,బిఎసీ ్స,బిసిఏ,బిబిఎం,బిఏఓఎల్,బిహెచ్‌ఎం పరీక్షా ఫలితాలు విడుదల



చేసినట్లు పరీక్షల అదనపు నియంత్రణ అధికారి రెడ్డి ప్రకాష్‌రావు తెలిపారు.ఈ పరీక్షలకు 14969మంది విద్యార్థులు హాజరుకాగా 10,191మంది విద్యార్ధులు ఉత్తీర్ణత సాధించారని చెప్పారు.ఫలితాల కోసం యూనివర్సిటీ వెబ్‌సైట్‌ను చూడాలని సూచించారు.అలాగే ఫలితాలకు సంబంధించి సందేహాలు ఉంటే రివాల్యూయేషన్ కు ఈనెల 26వ తేది లోగా ఒక్కో పేపర్‌కు రూ.1240లు చెల్లించి దరఖాస్తు చేసుకోవాలన్నారు.ఫలితాల విడుదల కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య పి.వరప్రసాదమూర్తి,రిజిస్ట్రార్ ఆచార్య బి.కరుణ,డిగ్రీ పరీక్షల కోఆర్డినేటర్ ఆచార్య సంధ్యకోల్,ఓఎస్డీ ఆచార్య కే.సునీత,సిటిఏలు,ఏసిటిఏలు ఆచార్య సత్యనారాయణ డాక్టర్ సుధాకర్ డాక్టర భవిత,డాక్టర మాధవి పాల్గొన్నారు.

## కుట్టు మిషన్ రిపేర్‌పై శిక్షణా కార్యక్రమం

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, ఫిబ్రవరి 10,ప్రభాతవార్త : వర్సిటీలోని కమ్యూనిటి సోషల్ రెస్పాన్సిబిలిటి విభాగంలో ఈనెల 12న కుట్టుమిషన్ రిపేర్‌పై ఉచిత శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కమ్యూనిటీ సోషల్ రెస్పాన్సిబిలిటి ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ వెంకటరమణ తెలిపారు.విశ్వవిద్యాలయ పరిసర ప్రాంతాల్లో ఉన్న గ్రామాల మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.కుట్టుమిషన్ రిపేర్‌లో మెళకువలు పొందాలని సూచించారు.వివరాలకు 9848286477 నంబర్‌లో సంప్రదించాలని కోరారు.

## మహిళల ఆర్థికాభివృద్ధే వైసీపీ ధ్యేయం: ఎమ్మెల్యే పీఆర్కే

మాచర్ల, ఫిబ్రవరి 10 ప్రభాతవార్తః మహిళల ఆర్థికాభివృద్ధే వైసీపీ ధ్యేయమని ప్రభుత్వ విప్, మాచర్ల శాసనసభ్యుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రమైన వెల్దుర్తిలో నిర్వహించిన నాలుగో విడత ఆసరా చెక్కుల పంపిణీలో ఆయన పాల్గొని మాట్లాడారు. మహిళల అభ్యున్నతికి పాటుపడిన పార్టీ వైసీపీ మాత్రమే అన్నారు. అమ్మఒడి, విద్యాదీవెన, వసతి దీవెన వంటి పథకాలతో ముఖ్య మంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రతి కుటుంబానికి అండగా నిలిచారన్నారు. నవరత్నాలను అమలు చేస్తూ రాష్ట్రంలోని ప్రతి కుటుంబం మన్ననలు పొందారన్నారు. అనంతరం మండల పరిధిలోని 640 స్వయం సహాయక సంఘాల్లోని 6404 మంది మహిళలకు రూ. 3.76 కోట్ల విలువైన చెక్కులను అందజేశారు. రాష్ట్రం మరింతగా అభివృద్ధి చెందాలంటే జగన్‌మోహన్‌రెడ్డిని మరోమారు ముఖ్యమంత్రిని చేసుకోవాలన్నారు. ఇందుకోసం అందరం కలిసికట్టుగా కృషి చేద్దామని పిలుపునిచ్చారు. పద్నాలుగేళ్లపాటు ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు వరికపూడిశెలను పట్టించుకోలేదన్నారు. ఎన్నికలు సమీపించడంతో వరికపూడిశెల పూర్తి చేస్తామంటూ ఓట్లను అర్థిస్తున్నారని ఎద్దేవా చేశారు. చంద్రబాబును ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కుర్రి సాయిమార్కొండారెడ్డి, అలుగుమల్లి సంజీవరెడ్డి, తాడి వెంకటేశ్వరరెడ్డి, పుల్లారెడ్డి, చెన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## సీఎం సహాయనిధి చెక్కులు అందజేత



మాచర్ల, ఫిబ్రవరి 10 ప్రభాతవార్తః పట్టణంలోని వైసీపీ కార్యాలయంలో శనివారం ప్రభుత్వ విప్, మాచర్ల శాసనసభ్యుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సీఎం రిలీఫండ్ చెక్కులను లబ్ధిదారులకు అందించారు. దుర్గి మండలం పోలేపల్లికి చెందిన గౌర్రెడ్డి ప్రతాపరెడ్డికి రూ. 2.50 లక్షలు, చేమికల వెంకట సుజాతకు రూ. లక్ష, పట్టణంలోని ఎల్‌పీ కాలనీకి చెందిన కొణతం శ్రీనివాస్‌కు రూ. 9 లక్షలను అందజేశారు. ఎవరూ అనారోగ్యంతో అధైర్య పడవద్దని, ప్రభుత్వం ఆదుకుంటుందని చెప్పారు.

### నేడు ఉచిత మెగా వైద్య శిబిరం

గురజాల, ఫిబ్రవరి 10 ప్రభాతవార్తః పట్టణంలోని చల్లగుండ్ల గార్డెన్స్‌లో ఆదివారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు నిర్వాహకుడు నవులూరి బ్రహ్మ తెలిపారు. ఈ శిబిరంలో క్యాన్సర్, ఆర్థోపెడిక్, యూరాలజీ, జనరల్, ప్రసూతి స్త్రీల, గుండె, ఊపిరితిత్తులు, కంటి తదితర సమస్యలకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేస్తారన్నారు. ఉదయం 9 గంటలకు ఈ వైద్య శిబిరం ప్రారంభమవుతుందని, పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

## నత్తనడకన కులగణన!

కారంపూడి, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గ్రామంలో కులగణాంకాల సర్వే నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. సర్వర్ లోపం కారణం, వలంటీర్లు అందుబాటులో లేకఎపోవడం వలన సర్వే నత్తనడకన సాగుతుంది. వలంటీర్లు కూడా అధికారులకు సహకరించకఎపోవడం, కొందరు చదువులపై వెళ్లడంతో ఇప్పటికి 80 శాతం సర్వే కాలేదని అధికారులు తలలు పట్టుకుంటున్నారు. ఉన్నతాధికారులు కుల గణాంకాల సర్వే వేగవంతం చేయాలని హెచ్చరించడంతో గ్రామస్థాయిలో సర్వే సక్రమంగా జరగడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నారు. కులగణాంకాల సర్వే ఈ నెల 12 లోపు పూర్తి చేయాలని ఆదేశాలు ఉన్నాయి. సర్వే పూర్తి చేయని అధికారులకు మెమో ఇవ్వడం జరుగుతుందని, అధికారుల సమావేశం ఉన్నతాధికారులు తెలిపిన సర్వే సక్రమంగా ముందుకు సాగడం లేదు. సర్వే పూర్తిస్థాయిలో జరిగే గ్రామాల్లో ఎన్ని సామాజిక వర్గాలు ఉన్నాయి. ఏ సామాజిక వర్గంలో ఎంతమంది ఉన్నారనే లెక్కలు స్పష్టంగా తెలుస్తుందనే ఆలోచనతో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం హర్షించదగిందని పలువురు అంటున్నారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు ఏ సామాజిక వర్గానికి అందాయి, ఇంకా అందేవిధంగా కులగణాంకాల సర్వే ఉపయోగంగా ఉంటుందని అధికారులు తెలుపుతున్నారు.

## నరమాలపాడులో 'జగనన్న సురక్ష-2'



కారంపూడి, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త: మండల పరిధిలోని నరమాలపాడు గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష-2 కార్యక్రమాన్ని నిర్వహించారు. సుమారు 496 మంది రోగులకు చికిత్స చేశారు. స్పెషలిస్టు వైద్యులు డా॥జి.నాగేశ్వరరావునాయక్ ఎంఎస్ ఆర్థో, డా॥ వై.లక్ష్మి, డా॥ కె.మౌనిక, డా॥ జి.శ్రీధర్, గ్రామ సర్పంచ్ బి.రామగురవయ్య, మాజీ సర్పంచ్ కె.వెంకటేశ్వరరెడ్డి, ఎంపీటీసీ మెంబర్ భవాని, సుబ్బారావు, బి.రవీంద్రబాబు, ఎంపీపీ బి.సావిత్రి అల్లయ్య, కె.సుబ్రహ్మణ్యం, చంద్రశేఖరరెడ్డి, వై.తిరుపతిరావు, ఆశ కార్యకర్తలు, అంగన్‌వాడి కార్యకర్తలు, 104 సిబ్బంది, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గ్లోరీ ఆఫ్ క్రైస్ట్ చర్చి వార్షికోత్సవం

విజయపురిసౌత్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త: స్థానిక గ్లోరీ ఆఫ్ క్రైస్ట్ చర్చి 13వ వార్షికోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, పల్నాడు జిల్లా అభివృద్ధి మండలి చైర్మన్, పల్నాడు జిల్లా వైకాపా అధ్యక్షులు, మాచర్ల శాసనసభ్యులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్లోరీ ఆఫ్ చర్చికి మొదట నుండి ఇక్కడ జరిగే ప్రతీ కార్యక్రమాలకు ఆహ్వానిసఉన్న ఫాదర్ దానియేలుకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి ఒక్కరికి ఒక భరోసా, ఒక ధైర్యం, నమ్మకం ఆ ప్రభువు ఇస్తున్నాడు కాబట్టి ఆ ప్రభువు ఆశీస్సులు ప్రతి కుటుంబానికి ఉండాలని, ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్న నలభై రోజుల ఉపవాస దీక్షలు చేసి సంఘ జనులకు ఆదర్శంగా నిలుస్తున్న ఫాదర్ దానియేలుకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిఎపారు. అలాగే ముమ్ముందు చర్చి అభివృద్ధి పథంలో నడిపించే బాధ్యత ఎంతైనా ఉందని, అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. మందిరానికి వచ్చిన పిన్నెల్లిని పూలమాలలు వేసి సంఘప్రజలు దుశ్శాలువాలతో సన్మానించారు. అనంతరం ఫాదర్ దానియేలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు బూడిద శ్రీనివాసరావు, మాజీ జడ్పీటీసీ వ్యవసాయ శాఖ సలహా మండలి సభ్యులు శేరెడ్డి గోపిరెడ్డి, మాచర్ల మున్సిపల్ చైర్మన్ ఏసోబు, తాళ్లపల్లి సర్పంచ్ యంద్ర గాలయ్య, మాజీ సర్పంచ్ వెంకట్రామయ్య, మండల ఉపాధ్యక్షుడు పండ్ల మంగయ్య, విశ్రాంత డీఈ నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు, డీఈఈ వెంకట సుబ్బయ్య, జేఈ బాబూమియా, రామిరెడ్డి, లాకా వెంకటరమణ, మైలపల్లి నూకరాజు, సుబ్రహ్మణ్యం, బంగారు చిట్టి, సుమన్, మైలపల్లి అశోక్, సునీల్, పూరి, ఆనంద్, బూలోక పలువురు పాల్గొన్నారు.



## రోటరీ క్లబ్ మంగళగిరిచే రోటరాక్ట్ క్లబ్ ఆఫ్ విజే కాలేజీ సంస్థాపన

మంగళగిరి, ఫిబ్రవరి 10,ప్రభాతవార్త : రోటరీ క్లబ్ ఆఫ్ మంగళగిరి వారు విజే కాలేజీకి చెందిన 25మంది విద్యార్థులను ఎంపిక చేసి రోటరాక్ట్ క్లబ్ ఆఫ్ విజే కాలేజీని ప్రారంభించారు. యువతలో సేవా దృక్పదాన్ని అలవర్చడం విద్యార్థులను సమాజ సేవా కార్యక్రమాల్లో పాలుపంచుకునేలా ప్రోత్సహించడం రోటరాక్ట్ క్లబ్ ఆఫ్ విజే కాలేజీని స్పాన్సర్ చేశామని రోటరీ క్లబ్ మంగళగిరి ప్రెసిడెంట్ అందె రేవంత్ తెలియజేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా విచ్చేసిన అనే రత్నప్రభాకర్ విద్యార్థుల్లో సమాజ సేవ, ప్రజాహితం కలిగి ఉండాలని ఆకాంక్షించారు. మోహన్ యలమంచాలి విచ్చేసి రోటరాక్ట్ క్లబ్ ఆఫ్ విజే కాలేజీ చార్టర్ ప్రెసిడెంట్‌గా షావుకారు నికిత, సెక్రటరీ కాటూరి శ్యామ్, డైరెక్టర్ బృందంచే ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. కార్యక్రమంలో కాలేజీ డైరెక్టర్ ప్రేగడ రాజశేఖర్, గాజుల శ్రీనివాసరావు, అనిల్ చక్రవర్తి, డాక్టర్ వంశీకృష్ణ, అందె మురళీ, ప్రకాశరావు, పారేపల్లి నిరంజన్ గుప్తా, కౌతారపు వేణుగోపాల్, కాపారౌతు సుందరయ్య, తదితరులు పాల్గొన్నారు.



# కొండవీడు కోట-2024 ఫెస్ట్ ప్రారంభం

## భారీగా తరలి వచ్చిన పర్యాటకులు, పాఠశాల విద్యార్థులు



యడ్లపాడు, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త : చరిత్ర కలిగిన రెడ్డి రాజులు ఏలిన కొండవీడు ప్రాంతములో పల్నాడు జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి అధ్వర్యంలో పర్యాటక రంగంగా అభివృద్ధి చెందాలన్న సంకల్పంతో తలపెట్టిన కొండవీడు కోట 2024 ఫెస్ట్ కార్యక్రమాన్ని శనివారం ఘనంగా ప్రారంభించారు. ఉదయం 11గంటలకు ఉత్సవాలను అధికారాలు లాంచనంగా ప్రారంభించారు. ఉదయం కొద్దిగ మందకొడిగా ఉన్న రాను రాను విద్యార్దులు, పర్యాటకుల సందడి కనిపించింది. సాయంత్ర సమయానికి వీరి సంఖ్య భారీగా పెరగటం జరిగింది. ఇందులో భాగంగా హెలికాప్టర్ రైడ్‌కు అధికారులు గతంలో నిర్ణయించిన రేట్లును పర్యాటకుల వినతులపై పెద్దలకు 3800 వందలు, పిల్లలకు 3వేల రూపాయలు నిర్ణయించటంతో హెలికాప్టర్ రైడ్‌కు పర్యాటకులు ఉత్సాహంగా ముందుకు వచ్చారు. అంతేకాకుండా విద్యార్దులకు పలు రకాల కార్యక్రమాలను, సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించటానికి అవకాశం ఇవ్వటంతో వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్దిని, విద్యార్దులు తమ ప్రతిభను కనపర్చారు. అంతేకాకుండా కొండవీడు చరిత్రను తెలిపేందుకు ఫోటో ఎగ్జిబిషన్,











పూలతో వివిధ రకాల అకృతులతో ఏర్పాటుచేయటం జరిగింది. దీనికి తోడు చిన్నారులకు హార్స్ రైడి ంగ్ కనువిందు చేసింది. అంతేకాకుండా బోట్ షికారు, ట్రెకిలింగ్ వంటివి వాటిపై పర్యాటకులు ఎక్కువగా మక్కువ చూపారు. తదుపరి వివిధ రాకాల ఫాస్ట్ పుడ్ సెంటర్లు, వివిధ రకాల భోజనాలు, బ్యా ంబో చికెన్ వంటకాలు పర్యాటకులను అమితంగా అకర్షించాయి. వెదురు బొంగులతో బొగ్గులపై కాల్చుతున్న వంటకానికి మరియు కాకినాడ ఫేమస్ కాజా ఇక్కడికి వచ్చి పర్యాటకుల ముందు తయారు చేసి అందించటం వాటిపై ఎక్కువగా అశక్తికనపర్చారు. సాయంత్రం సమయంలో రకరకాల విద్యుత్ దీపాలతో కోట ప్రాంతమంతా సుందరంగా తీర్చి దిద్దారు. కొండపై భాగంలో చల్లటి వనమూలికలతో కూడిన గాలి పర్యాటకులను ఎంతగానో మరిపింప జేసాయి. ఘనంగా తొలిరోజు కార్యక్రమాలను అధికారులు నిర్వహించగలిగారు.





## వెన్నాదేవి గ్రామంలో కన్నా పర్యటన

సత్తెనపల్లి, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త : మండలంలోని వెన్నాదేవి గ్రామంలో టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి కన్నా లక్ష్మీనారాయణ శనివారం పర్యటించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్ళి సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు తెలియజేశారు. అదే విధంగా ప్రస్తుత ప్రభుత్వ హయాంలో జరుగుతున్న ప్రజా వ్యతిరేక విధానాలను వివరించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పార్టీ జిల్లా అధ్యక్షులు జి.వి.ఆంజనేయులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వానికి కౌంట్‌డౌన్ ప్రారంభమైందన్నారు. ప్రజాకోర్టులో శిక్ష పడే రోజులు దగ్గరకు వచ్చాయన్నారు. ప్రజలు అధికారపార్టీని ఓడించేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. నరసరావుపేట టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. తెలుగుదేశంపార్టీని బలపరచాలన్నారు. ఏ ప్రభుత్వంలోనూ ఇసుకను వ్యాపారం చేసిన ముఖ్యమంత్రి లేడన్నారు. ఎట్టి పరిస్థితులలోనూ ఈ ముఖ్యమంత్రిని కొనసాగించవద్దన్నారు. కన్నా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ రానున్నది తెలుగుదేశం ప్రభుత్వమన్నారు. రానున్న ఎన్నికల్లో నారా చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రిగా, తనను ఎమ్మెల్యేగా నియోజకవర్గ ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుంటూరు నగర మాజీ మేయర్ కన్నా నాగరాజు, నాయకులు భీమినేని వందనాదేవి, ఆళ్ళ సాంబయ్య, మార్కు, అమరేశ్వరరావు, దరువూరి నాగేశ్వరరావు, గొర్రెపాటి సుశీల, బుడే, నాగేశ్వరరావు, నాగమల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు.



## బీసిలకు అన్యాయం చేసిన సిఎం జగన్

పెదకాకాని, ఫిబ్రవరి. 10ప్రభాతవార్త: పెదకాకాని సెంటర్లో జయహో బీసీ కార్యక్రమం శనివారం సాయంత్రం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సభఅధ్యక్షులుగా పొన్నూరు నియోజకవర్గ బీసీసెల్ అధ్యక్షులుముద్రబోయిన సూరిబాబు వ్యవహరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా ఎమ్మెల్సీ దువ్వరపు రామారావు, జనసేన పార్టీ నుంచి బోనబోయినశ్రీనివాస్ యాదవ్, పలు బీసీ




సంఘనాయకులు, పొన్నూరు మాజీశాసన సభ్యులు ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ పాల్గొన్నారు. ఈసమావేశంలో ఎమ్మెల్సీ రామారావు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు బీసీలకు 20శాతం ఉన్న రిజర్వేషన్, 34శాతం రిజర్వేషన్‌ని పెంచారని. తెలుగుదేశం ప్రభుత్వంలో బీసీలకు బీసీసబ్ ప్లాన్ కింద్ర 37వేలకోట్లు ఖర్చు చేశారని, 32 సంక్షేమ పథకాలను బీసీలకు అందజేసిన ఘనత చంద్రబాబు దేనని తెలిపారు. బీసీలు తలుచుకుంటే ఏప్రభుత్వాన్నిఅయినా గెలిపించవచ్చని, ఆధికారాన్ని దూరం చేయొచ్చునని అన్నారు. జగన్‌రెడ్డి బీసీలపై అనేక దాడులు చేయించారని, రాష్ట్రనాయకుల్ని, కార్యకర్తలని, జైలుకు పంపిచారాని, అందుకే చంద్రబాబునాయుడు బీసీలకురక్షణ చట్టం తీసుకోస్తానని ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టారని గుర్తు చేశారు. రాబోయే ఎన్నికల్లో పొన్నూరు శాసనసభ నుంచి ధూళిపాళ్ళ నరేంద్రకుమార్‌ని అత్యధిక మెజారిటీతో గెలిపించి, చంద్రబాబుని ముఖ్యమంత్రిచేయాలని పలు బీసీసంఘం నాయకుల్ని కోరారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపీ, కొనగల నారాయణ, జనసేన నాయకులు మార్కండేయులు బాబు, తెలుగుదేశం బీసీసెల్ నాయకులు తాళ్ళవెంకటేష్, జంపని కోటేశ్వరరావు, గుంటుపల్లి నాగేశ్వరరావు, జిల్లా నాయకులు దర్శిభాస్కరరావు, గడ్డంశ్రీనివాసు రావు, మండలఅధ్యక్షులు వలివేటిమురళికృష్ణ, కార్యదర్శి, తాళ్ళ శ్రీనివాసు, గ్రామపార్టీ అధ్యక్షులు కె.మల్లిఖార్జునరావు, బోయపాటి రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

### 'అవినీతిలో అగ్రస్థానం సిగ్గుచేటు'

గుంటూరు కల్చరల్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త : అవినీతిలో ఆగ్రస్థానానికి ఎగబాకుతుండటం సిగ్గుచేటన అవగాహన సంస్థ సభ్యులు విమర్శించారు. అవినీతి నిర్మూలనకు వీలుగా సమస్త వ్యవస్థలను సిద్ధం చేయడానికి బదులు ఫిర్యాదుచేస్తే ప్రాణం మీదకు వస్తుందని ప్రజలు భయపడే వాతావరణం నెలకొల్పుతున్నప్పుడు అవినీతిలో అగ్రస్థానానికి ఎగబడుతూనే ఉంటామనే విషయాన్ని కేంద్ర ప్రభుత్వం గ్రహించాలని అవగాహన విజ్ఞప్తిచేస్తుంది. "ట్రాన్స్‌ఫరెన్సీ ఇంటర్నేషనల్" అనే ప్రతిష్టాత్మక సంస్థ నిర్వహించిన సర్వేలో ప్రపంచంలోని 180దేశాల్లో భారతదేశం 93వ స్థానంలో నిలిచిందని, ప్రభుత్వంలో అవినీతి పెరిగిందని, ముడుపులు ముట్టచెప్పాల్సి వస్తుందని ప్రైవేటు లబ్ది పెరిగిందని ఈ సర్వే నివేదిక బహిరంగ పరిచిందని అవగాహన సంస్థ తెలియజేస్తుంది. అవినీతిని బహిర్గతం చేయడంలో ప్రధానాస్త్రంగా ప్రజలకు ఉపకరించే సమాచార హక్కు విషయంలో కూడా ఇదే జరిగిందిన అవినీతిని అంతం చేసేంతవరకు విశ్రమించమన్న ప్రధాని మోడీ తర్వాత ఈ విషయాన్ని విస్మరించారని సర్వే తేటతెల్లం చేస్తుందని అన్నారు.

### సిఏ ఫౌండేషన్ ఫలితాల్లో మాస్టర్‌మైండ్స్ విద్యార్థుల ప్రతిభ

గుంటూరు విద్య, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త : ది ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా ఫిబ్రవరి 7న ప్రకటించిన సిఏ ఫౌండేషన్ ఫలితాల్లో మాస్టర్ మైండ్స్ విద్యార్థులు అధిక సంఖ్యలో ఉత్తీర్ణత సాధించారని మాస్టర్ మైండ్స్ అడ్మిన్ అడ్వైజర్ మట్టుపల్లి మోహన్ తెలిపారు. ఎ.హిమబిందు 400మార్కులకు గాను 347మార్కులు సాధించి అత్యుత్తమ ప్రతిభ కనబరిచినట్లు మోహన్ తెలిపారు. సుమారు 1000మంది మాస్టర్ మైండ్స్ విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని మట్టుపల్లి మోహన్ తెలిపారు. మాస్టర్‌మైండ్స్ విద్యాసంస్థ అత్యుత్తమ భోదనా విధానం, క్రమశిక్షణ విద్యార్థులు విజయానికి కారణమని మాస్టర్‌మైండ్స్ అడ్మిన్ అడ్వైజర్ మట్టుపల్లి మోహన్ తెలిపారు.



## మానవ మనుగడకు సైన్స్ దృక్పదం ఎంతో అవసరం



యడ్లపాడు, ఫిభ్రవరి 10, ప్రభాతవార్త : మానవ మనుగడకు సైన్స్ దృక్పదం ఎంతో అవసరం అని నేడు ప్రతి రంగాన సైన్స్ మిళితం కావటమే నిదర్శనమని మాజీ ఎమ్మెల్సీ లక్ష్మణరావు, డాక్టర్ ఎం గేయానంద్ పేర్కొన్నారు. జెవీవీ పతకాలను అవిష్కరించారు. యడ్లపాడు గ్రామంలో జనవిజ్ఞాన వేదిక అధ్వర్యంలో 34వ చెకుముకి సైన్స్ సంబరాలు శనివారం ప్రారంభమైన కార్యక్రమాలకు వారు విచ్చేసి ప్రసంగించారు. ఇస్రో శాస్త్రవేత్తలు పి జగదీష్ చంద్రారెడ్డి, వి శ్రీనివాసరావు, ఎన్‌యు ప్రొఫెసర్ ఎవివి ఎస్ స్వామి, జెవివి ప్రధాన కార్యదర్శి కుర్రా రామారావు, కార్యదర్శి సిహెచ్ జయప్రకాష్ పాల్గొన్నారు. అనంతరం ఇస్రో శాస్త్రవేత్తలతో విద్యార్దులు ముఖాముఖి నిర్వహించారు. శ్రీహరి కోట నుండి వచ్చిన వైజ్ఞానిక మొబైల్ బస్సును పలు పాఠశాలల విద్యార్దులు, ఉపాధ్యాయులు ఎంతో అశక్తిగా తిలకించారు. ఈ కార్యక్రమంలో జెవివి పల్నాడు జిల్లా అధ్యక్షుడు డాక్టర్ దార్ల బుజ్జిబాబు, నియోజకవర్గ అధ్యక్షులు సిహెచ్ సృజన, ఎమ్ వెంకటేశ్వరరావు, కార్యదర్శి శ్రీనివాసరెడ్డి, జెవివి అల్‌ఇండియా సైన్స్ పీపుల్స్ నెట్ వర్కు సభ్యులు కె శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## టిడిపిలో పలు కుటుంబాలు చేరిక



సత్తెనపల్లి, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త : మండలంలోని రెంటపాళ్ళ గ్రామంలో అధికార వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ నుంచి కోమెరా శ్రీను ఆధ్వర్యంలో 20 కుటుంబాల వారు శనివారం టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి కన్నా సమక్షంలో తెలుగుదేశంపార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి కన్నా కన్నా లక్ష్మీనారాయణ పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అలాగే రెంటపాళ్ళ గ్రామానికి చెందిన వైకాపా నాయకులు మక్కపాటి సుబ్బారావు తెలుగుదేశంపార్టీలో చేరారు. సుబ్బారావుకు కన్నా పార్టీ కండువాను కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా కన్నా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ పార్టీలో చేరినవారికి తగిన గుర్తింపును ఇచ్చే పార్టీ తెలుగుదేశంపార్టీ అని అన్నారు. తెలుగుదేశంపార్టీతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమన్నారు. క్యాక్రమంలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వరరావు సంస్మరణ కార్యక్రమానికి హాజరైన కన్నా



సత్తెనపల్లి, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త : పట్టణంలోని 11వ వార్డు కొండవీటి వెంకటేశ్వరరావు దశదినకర్మ కార్యక్రమానికి టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి కన్నా లక్ష్మీనారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా కన్నా వెంకటేశ్వరరావు చిత్రపటాని కి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వెంకటేశ్వరరావు లేని లోటు తీరనిలోటన్నారు. అలాగే రెంటపాళ్ళ గ్రామంలో చన్నమల్లు రాధాకృష్ణమూర్తి దశదిన కార్యక్రమంలో కన్నా పాల్గొని రాధాకృష్ణమూర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కన్నా వెంట పలువురు టిడిపి నాయకులు ఉన్నారు. ఫోటో

## అసమర్ధ ముఖ్యమంత్రిని ఓడించాలి : టిడిపి



సత్తెనపల్లి, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త : అసమర్ధ ముఖ్యమంత్రిని ఓడించాలని టిడిపి నాయకులు అన్నారు. శనివారం పార్టీ కార్యాలయంలో నాయకులు మాట్లాడుతూ అత్యంత అవినీతి కి, పక్షపాతానికి ముఖ్యమ ంత్రి పాల్పడ్డారని తెలిపారు. మరోసారి ప్రజల ముందుకు వచ్చే అవకాశం, అర్హత ఆయనకు లేదన్నారు. రాష్ట్ర మంత్రి అంబటి రాంబాబు ప్రజల నుండి తీవ్ర వ్యతిరేకతను మూటగట్టుకున్నారని తెలిపారు. అనీల్‌కుమార్ యాదవ్‌ను పల్నాడు ప్రజలపై రుద్దాలనుకోవడం హాస్యాస్పదమన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పూజల వెంకటకోటయ్య, కంభాల వెంకటేశ్వరరావు, దివ్వెల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ఎండిపోయిన మంచినీటి చెరువు

పెదకూరపాడు, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త : మండల కేంద్రంలో ప్రజలకు నీటి ఎద్దడి మొదలైంది. ఎప్పుడు కళకళలాడుతూ పుష్కలంగా ఉండే త్రాగునీటి చెరువు ఎండిపోయి దర్శనం ఇస్తుంది. త్రాగునీరుకు పట్టణ ప్రజలు ఇక్కట్లు పడుతున్నారు. కస్తాల నుంచి పెదకూరపాడుకు ఏర్పాటు చేసిన పైలాన్ ప్రాజెక్ట్ విఫలమవ్వడంతో నీరందక, చెరువు నిండక సకాలంలో ప్రజలకు నీళ్ళు లేక ఇబ్బందులు పడుతున్నామని పట్టణ వాసులు తెలిపారు.



## జైల్లో ఉన్న ఇమ్రాన్ ఖాన్‌కు

# భారీ ఊరట

### 12 కేసుల్లో బెయిల్..

### అయినా జైల్లోనే!



**ఇస్లామాబాద్, ఫిబ్రవరి 10:** పాకిస్థాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్‌కు భారీ ఊరట లభించింది. గతేడాది మే 9 నాటి అల్లర్ల కేసులో తీవ్రవాద నిరోధకకోర్టు శనివారం బెయిల్ మంజూరు చేసింది. ఇమ్రాన్‌ఖాన్ అరెస్టుకు నిరసనగా ఆయన మద్దతుదారులు సైనిక కార్యాలయాలపై దాడికి తెగబడి ఆస్తుల ధ్వంసం చేశారు. దీంతో ఇమ్రాన్‌తోపాటు పాక్ మాజీ మంత్రి షా మెహమూద్ ఖురేషీలపై డజనుకు పైగా కేసులు నమోదైనాయి. ఈ కేసులో అరెస్టయిన పాకిస్తాన్ తెహ్రీక్ ఇ ఇన్సాఫ్ అధినేతకు రూ.5 లక్షల పూచీకత్తుపై ఎటిసి జడ్జి మాలిక్ ఇజాన్ అసిఫ్ బెయిల్ మంజూరు చేశారు.

పాక్ సైనిక జనరల్ ప్రధాన కార్యాల యాలు, ఆర్మీ మ్యూజియంపై దాడి సహా 12 కేసుల్లో మాజీ ప్రధానికి బెయిల్ లభించినట్లు పాక్ మీడియా పేర్కొంది. ఈ కేసుల్లో ఇమ్రాన్‌కు బెయిల్ లభించినా ఆయనకు జైల్లో ఉండాల్సిన పరిస్థితి ఎందుకంటే ఇప్పటికే తోషఖానా, అధికారిక రహస్యాల లీక్ కేసుల్లో దోషిగా తేలిన ఆయనకు 20 యేళ్ల జైలుశిక్షపడింది. పాక్ సార్వత్రిక ఎన్నికల్లో ఇమ్రాన్‌ఖాన్ పార్టీ బలపరిచిన స్వతంత్రులు సత్తా చాటిన విషయం తెలిసిందే. పిటిఐ మద్దతుతో దాదాపు 100 మంది ఇండిపెండెంట్లు విజయం సాధించారు. ఫలితాలు వెలువడిన మర్నాడే ఇమ్రాన్‌కు ఊరట దక్కడం విశేషం.

ఇక, ఇదే కేసులో షా మొహమూద్ ఖురేషికి కూడా బెయిల్ లభించింది. ఇద్దరినీ కోర్టు ముందు హాజరు పరచగా మాజీ ప్రధాని తనను మే 9న ఇస్లామాబాద్ హైకోర్టు ప్రాంగణంలో అక్రమంగా అరెస్టు చేశారని న్యాయమూర్తికి తెలియజేశారు. అవినీతి కేసులో అరెస్టయిన తర్వాత చెలరేగిన మే 9 నాటి హింసాకాండకు సంబంధించి ఖాన్‌పై పలుకేసులు నమోదయ్యాయి. రావల్పిండిలో నమోదైన కేసుల్లో జనరల్ హెడ్‌క్వార్టర్స్ గేటుపై దాడి, కార్యాలయంలోఅల్లర్లు, ఇతర కేసులు ఉన్నాయి. ఎఫ్ఐఆర్‌లో తనపై చేసిన ఆరోపణలను ఖాన్ ఖండించారు. అంతకుముందు, అడియాలా జైలు నుంచి విడుదలైన తర్వాత ఈ దాడికి సంబంధించిన కేసులో ఖురేషిని పంజాబ్ పోలీసులు అరెస్ట్ చేశారు.

# పాకిస్థాన్‌లో నవాజ్ సంకీర్ణమే!

**ఇస్లామాబాద్, ఫిబ్రవరి 10:** రెండు రోజుల నుంచి ప్రక్రియ జరుగుతున్నప్పటికీ పాకిస్థాన్ ఇప్పటికీ ఏ పార్టీకి స్పష్టమైన మెజార్టీ రాలేదు. ఈ క్రమంలో మాజీ ప్రధాని నవాజ్ షరీఫ్ నేతృత్వంలో సంకీర్ణ ప్రభుత్వం ఏర్పడే అవకాశాలు బలంగా కనిపిస్తున్నాయి.పాకిస్థాన్ సార్వత్రిక ఎన్నికల ఫలితాలపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.ఇటు పాకిస్థాన్ తెహ్రీకే ఇన్సాఫ్ (పీటీఐ) ..అటు పాకిస్థాన్ ముస్లిం లీగ్ వేటికవే విజయాన్ని ప్రకటించుకున్నాయి. ప్రస్తుతానికి ఎవరికీ స్పష్టమైన మెజార్టీ రాకపోవడంతో సంకీర్ణ ప్రభుత్వం ఏర్పడే అవకాశాలు బలంగా కనిపిస్తున్నాయి. దేశంలో రాజకీయ, ఆర్థిక స్థిరత్వాన్ని తీసుకువచ్చేందుకు మాజీ ప్రధాని నవాజ్ షరీఫ్ నేతృత్వంలోని పీఎంఎల్-ఎన్, పాకిస్థాన్ పీపీల్స్ పార్టీ కలిసి పనిచేయాలని అంగీకారానికి వచ్చాయి. దీనిలో భాగంగా ఇరు పక్షాలకు చెందిన నేతలు లాహోర్‌లో సమావేశమయ్యారు. ఈ మేరకు స్థానిక మీడియా వెల్లడించింది. ప్రభుత్వ ఏర్పాటుపై తమ అభిప్రాయాలను పంచుకున్నారని తెలిపింది. ఇదిలా ఉండగా.. తమ పార్టీ అగ్రనేత ఇమ్రాన్ ఖాన్ ఏఐ జనరిటేటెడ్ ప్రసంగాన్ని పిటిఐ పార్టీ విడుదల చేసింది. దేశప్రజలను ఉద్దేశించి ఆయన ప్రసంగించినట్లుగా ఆ వీడియోలో ఉంది. మీ ఓట్ల వల్ల లండన్ ప్లాన్ విఫలమైంది.పాకిస్థానీ ప్రజలు ఆయన్ను విశ్వసించడంలేదు.మీ ఓటు శక్తి ప్రతి ఒక్కరూ చూశారు. ఇప్పుడు ఇప్పుడు పోలింగ్ ఫలితాన్ని రక్షించుకోవాల్సి ఉంది. భారీగా నమోదైన పోలింగ్ ప్రతి ఒక్కరినీ ఆశ్చర్యపరిచింది. ఆయన 30 సీట్లు వెనుకబడినప్పటికీ విక్టరీ ప్రసంగాన్ని చేసిన తెలివితక్కువ నాయకుడు షరీఫ్‌అని ఇమ్రాన్ అన్నారు. ఎన్నికల నిర్వహణ విజయవంతమైందంటూ ఆర్మీచీఫ్ జనరల్ ఆసీమ్ మునీర్ దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఎన్నికలు, ప్రజాస్వామ్యం ప్రజలకు సేవ చేయడానికేనని అన్నారు. 'స్వప్రయోజనాల కంటే దేశ ప్రయోజనాలకే అధిక ప్రాధాన్యం ఇవ్వాలి. 25కోట్లమంది ప్రజల కోసం ఆరాచక పాలనకు దూరంగా స్థిరమైన ప్రభుత్వం ఏర్పడాలి' అని వ్యాఖ్యలు చేశారు.మరోవైపు, కేంద్రం,రాష్ట్రాల్లో ప్రభుత్వ ఏర్పాటుకు ఇమ్రాన్ పార్టీ కూడా మిత్రపక్షాలతో చర్చలు జరుపుతోంది.ఇప్పటి వరకు ఉన్న సమాచారం ప్రకారం.. ఇమ్రాన్ బలపరిచిన అభ్యర్థులు 99 సీట్లలో విజయం సాధించారు.

పీఎంఎల్-ఎన్ 71,పాకిస్థాన్ పీపుల్స్ పార్టీ 53,ఇతర చిన్న పార్టీలు 27 స్థానాలను దక్కించుకున్నాయి. ఇంకా 15సీట్లలో ఫలితం వెల్లడికావాల్సి ఉంది. ఇదిలా ఉంటే.. ఓటింగ్ ముగిసి 40 గంటలు గడుస్తున్నా ఇంత వరకు ఎన్నికల ఫలితాలపై స్పష్టమైన ప్రకటన రాలేదు. దీనిపై అంతర్జాతీయ సంస్థలు, ప్రపంచ దేశాలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నాయి.

## పొత్తుకు భుట్టో పార్టీ ఓకే!



# అన్నిస్థానాల్లోను ఆమ్ ఆద్మీ అభ్యర్థులే పోటీ

### పంజాబ్‌లో స్పష్టం చేసిన సిఎం అరవింద్ కేజ్రీవాల్



**ఖన్నా, ఫిబ్రవరి 10:** పంజాబ్‌లోని 13 లోక్‌సభ స్థానాల్లోను ఆమ్ ఆద్మీ పార్టీ అభ్యర్థులే పోటీచేస్తారని ఢిల్లీముఖ్యమంత్రి అరవింద్‌కేజ్రీవాల్ స్పష్టంచేసారు. ఛండీఘర్‌లో ఉన్న ఒక పార్లమెంటరీ స్థానంలో కూడా ఆప్ అభ్యర్థి పోటీలో ఉంటారని స్పష్టంచేసారు. ప్రజాపంపిణీ వ్యవస్థలో ఇంటికే రేషన్ కార్యక్రమంలో పాలొనగన్న ఆప్ జాతీయ కార్యదర్శి కేజ్రీవాల్‌మాట్లాడుతూ రెండేళ్ల క్రితమే మీరు మమ్మల్ని ఆశీర్వదించారని, 117 స్థానాలకు 92 స్థానాలల్లో ఆప్ అభ్యర్థులను గెలిపించి ప్రభుత్వం ఏర్పాటు చేయాలని కోరారని అన్నారు. మళ్లీ ఈరోజు కూడా లోక్‌సభ ఎన్నికల్లో మమ్మల్ని ఆశీర్వదిస్తే ప్రజల అభీష్టాలకు అనుగుణంగా మా అభనయర్థులు నడుచుకుంటారని స్పష్టంచేసారు. పదినుంచి 15 రోజుల్లో ఆప్ తమ అభ్యర్థులను ప్రకటిస్తుందని, మొత్తం 14 స్థానాల్లోను పోటీ చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. పంజాబ్‌లోని భగవంత్‌మాన్ ప్రభుత్వం గడచిన రెండేళ్లలో ఎంతో అభివృద్ధిచేసిందని గుర్తుచేసారు. గడచిన 75 ఏళ్లలో కాంగ్రెస్ పార్టీ చేసిన ఒక మంచిపని చెప్పాలని ఆయన ప్రశ్నించారు. అకాలిదళ్‌కూడా అనేక ఏళ్లుపాలించిందని, వారు కూడా చేసిన మంచి పని ఒక్కటి చెప్పాలని ప్రశ్నించారు. అందుకోసమే ప్రజలు ఆమ్ ఆద్మీ పార్టీకి భారీ మెజార్టీ ఇచ్చి ఆశీర్వదించారని, మళ్లీ లోక్‌సభ ఎన్నికల్లోకూడా ఆప్‌ను ఆశీర్వదించాలని మరిన్ని ప్రజోపయోగ పనులుచేపట్టే వీలుంటుందని చెప్పారు.

# సల్మాన్‌కుర్షీద్ సతీమణికి ఇడి నోటీసులు!

**లక్నో, ఫిబ్రవరి 10:** కాంగ్రెస్ నాయకుడు సల్మాన్ కుర్షీద్ భార్య లూయిస్ కుర్షీద్‌పై ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు మనీలాండరింగ్ అభియోగాలునమోదుచేసారు. ఆమెస్థాపించిన ట్రస్టు ద్వారా ఇచ్చిన కృత్రిమ అవయవాల పంపిణీకింద ఇచ్చిన ప్రభుత్వ నిధులు దుర్వినియోగం చేసారన్న ఆరోపణలు ఆమెపై వచ్చాయి. ఇందుకోసం ఆమె ఈనెల 15వ తేదీ లక్నోలోని ఇడి కార్యాలయానికివచ్చి వాంగ్మూలం ఇవ్వాలని ఇడి అధికారులు సమన్లు జారీచేసారు. అవినీతి నిరోధకచట్టం, మనీలాండరింగ్ నిరోధక చట్టం సెక్షన్లకింద కేసులు నమోదుచేసారు. ఇందుకు సంబంధించి తమ వివరణ ఇవ్వాలని ఇడి నోటీసులు జారీచేసింది. రెండురోజుల క్రితమే ఉత్తర ప్రదేశ్‌లోని బరేలిలో ఉన్న ఎంపి ఎమ్మెల్యే కోర్టు లూయిస్ కుర్షీద్‌పై అరెస్టు వారంట్ జారీచేసింది. ఆమెతోపాటు మరో నిందితుడికి కూడా సమన్లు జారీచేసారు. అంతేకాకుండా ఈనెల 16వ తేదీకి విచారణను వాయిదా వేసింది. యుపిఎ హయాంలో సల్మాన్ కుర్షీద్ కేంద్రమంత్రిగా పనిచేసారు. ఇడి కొత్త కేసును 2017లో రాష్ట్ర పోలీసులు నమోదుచేసిన ఎఫ్ఐఆర్ ఆధారంగా నమోదుచేసారు. ప్రత్యేక పబ్లిక్‌ప్రాసిక్యూటర్ అచింత్య ద్వివేది మాట్లాడుతూ 2009-10 సంవత్సరంలో వికలాంగులకు డా.జకీర్ హుస్సేన్ ఛారిటబుల్ ట్రస్టు కృత్రిమ అవయవాలు ఇతర ఉపకరణాలను పంపిణీ కార్యక్రమం ఏర్పాటుచేసింది.

భోజిపుర ప్రాంతంలో ఈట్రస్టు లూయిస్ కుర్షీద్ ఛైర్మన్‌గా నిర్వహిస్తున్నారు. ట్రస్టుపై ఆరోపణలు వెల్లువెత్తడంతో ప్రభుత్వం విచారణకు ఆదేశించింది. నకలీ ముద్రలు, సంతకాలను ఉపయోగించి ప్రభుత్వ నిధులను దుర్వినియోగం చేసారన్న ఆరోపణలు నమోదయ్యాయి.

# కలుషిత ఆహారంతిని ఇద్దరుకార్మికులు మృతి

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** పెద్దపల్లి మండలం గౌరెడ్డిపేట గ్రామంలోని ఎంఎస్ఆర్ ఇటుక బట్టీ, రంగాపూర్‌లో ఎస్‌విసి ఇటుక బట్టీలో పని చేస్తున్న కార్మికులు కలుషిత ఆహారం తిని 35 మంది కార్మికులు అస్వస్తతకు గురి కావడంతో ఆసుపత్రికి తరలించారు. ఇద్దరు కార్మికులు మృతి చెందగా, 33 మందికి అస్వస్థత కాగా పలువురు కార్మికుల పరిస్థితి ఆందోళనకరంగా ఉండటంతో కరీంనగర్, పెద్దపల్లి ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ కరీంనగర్ ఆసుపత్రిలో ఇద్దరు కార్మికులు చంద్రశేఖర్ భారీహా (60) సంవత్సరాలు, లలితా మాజీ (26)లు మృతి చెందారు. కరీంనగర్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో 16 మంది చికిత్స పొందుతుండగా వారిలో నలుగురి పరిస్థితి ఆందోళనకరంగా ఉందని వైద్యులు తెలిపారు. అస్వస్థతకు గురైన మరో నలుగురు కార్మికులు పెద్దపల్లి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. చికిత్స పొందుతున్న వారిలో చంద్రకాంతి, పింగల్ ముండా, పోర్తంబిరియా, చెంచోరా ఉన్నారు. సమాచారం అందుకున్న బసంతనగర్ ఎస్ఐ ఆసుపత్రికి చేరుకొని బాధితులను అడిగి వివరాలు సేకరిస్తున్నారు. శుక్రవారం చనిపోయిన మృతురాలు చంద్రశేఖర బారీహా మృతదేహాన్ని గుట్టు చప్పుడు కాకుండా ఇటుక బట్టి యాజమానులు అంత్యక్రియలు నిర్వహించినట్లు సమాచారం. విషయం తెలుసుకున్న డిఎంహెచ్ఓ ప్రమోద్ కుమార్ రాఘవాపూర్‌లోని కార్మికులు నివసిస్తున్న ఇటుకబట్టి స్థలానికి వెళ్లి వివరాలు తెలుసుకున్నారు. వారి నుంచి ఎప్పుడెప్పుడు ఏ ఆహార పదార్థాలు తిన్నారు అని వివరాలను అడిగి తెలుసుకున్నారు.

# అమీర్‌పేట్ దారిదోపిడీపై వీడిన మిస్టరీ

### ఆరుగురు నిందితుల అరెస్టు...చోరీ సొత్తు జప్తు

**హైదరాబాద్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:** నగరంలోని అమీర్‌పేట్‌లో ఈ నెల నాలుగవ తేదీ రాత్రి జరిగిన దారిదోపిడీ కేసుపై మిస్టరీ వీడింది. ఈ దోపిడికి పాల్పడిన ఆ రుగురు నేరగాళ్లను పోలీసులు అరెస్టు చేయడంతో పాటు నిందితుల వద్దనుంచి చోరీసొత్తును జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను పంజాగుట్ట ఎపిపి మోహ న్ కుమార్ శనివారం మీడియాకు వెల్లడించారు. సంజీవరెడ్డి నగర్‌లో ఓ హాస్టల్‌లో చిన్నపాటి ఉద్యోగం చేసుకుంటున్న నేపాల్‌కు చెందిన రాజ్గీర్‌కుమార్, బీహార్‌కు చెందిన దీపక్, శ్రీబచ్చన్‌లు ఈనెల నాలుగవ తేదీన రాత్రి 11 గంటల సమయంలో పది వేల రూపాయలను తమ మిత్రుడికి ఇచ్చేందుకు వెళుతుండగా కారులో వచ్చిన ఆ రుగురు నిందితులు వారిపై దాడిచేసి గాయపరిచి నగదుతో పాటు సెల్ ఫోన్లను దోచుకుని పారిపోయారు. దీనిపై బాధితుల ఫిర్యాదుమేరకు పంజాగుట్ట పోలీసులు కేసు నమోదు చేసి విచారణచేబట్టారు. పోలీసుల విచారణలో పంజాగుట్ట ప్రాంతానికి చెందిన మహమ్మద్ జుబేర్, సయ్యద్ అఫ్రోజ్, సయ్యద్ ఆదిల్, మహమ్మద్ సమీర్, అ బ్దుల్ నదీం, షేక్ నవాజ్‌లు నిందితులుగా తేలింది. నిందితులు ఒక పథకంప్రకారం తప్పతాగి కారులో ప్రయాణిస్తూ రోడ్డుపై నడుచుకుంటూ వెళుతున్న ముగ్గురిపై దాడికి పాల్పడి వారి వద్ద నుంచి పది వేల రూపాయల నగదును, సెల్‌ఫోన్లను దోచుకునిఉడాయించారు. పదివేలరూపాయల నగదులో తలాకొంత తీసుకున్నారు. నిందితులపై దారిదోపిడీ కేసు కింద కేసు నమోదు చేసి వారి వద్దనుంచి ఏడు వేల రూపాయల నగదుతో పాటు బాధితుల సెల్‌ఫోన్లను జప్తు చేశారు.

# జీవిత ఖైదు శిక్షకు జీవితాంతం జైలేనా?

### సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు!



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10:** జీవిత ఖైదు శిక్షకు సంబంధించి దాఖలైన పిటిషన్‌ను విచారణ జరిపేందుకు సుప్రీంకోర్టు అంగీకరించింది. అయితే జీవిత ఖైదు లేదా యావజ్జీవ కారాగార శిక్ష అంటే జీవితాంతం శిక్ష అనుభవించాలా చనిపోయే వరకు జైలులోనే ఉండాలా లేదా క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ సిఆర్పిసి సెక్షన్ 432 కింద ఆ శిక్షను రద్దు చేయడంగానీ, ఆ శిక్షపై రెమిషన్ ఇవ్వవచ్చా అనే విషయంపై స్పష్టతకోరుతూ జీవిత ఖైదు శిక్షపడిన చంద్రకాంత్‌ఝా అనే వ్యక్తి సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ క్రమంలోనే దీనిపై స్పందన తెలియజేయాలని ఢిల్లీ ప్రభుత్వానికి సుప్రీంకోర్టు నోటీసులు ఇచ్చింది. ఈ క్రమంలోనే యావజ్జీవ శిక్షకు సరైన నిర్వచనం కోరుతూ దాఖలైన పిటిషన్ పరిశీలనకు సుప్రీంకోర్టు అంగీకరించింది. 2006,2007లలో తీహార్ జైలు బయట ముగ్గురిని హత్య చేసిన కేసులో చంద్రకాంత్ ఝా అనే వ్యక్తి దోషిగా తేలడంతో అతనికి కోర్టు యావజ్జీవ శిక్ష విధించింది. ఈ క్రమంలోనే జీవితఖైదు గురించి సుప్రీంకోర్టును ఆశ్రయించిన చంద్రకాంత్ ఝా ఈ యావజ్జీవ కారాగార శిక్ష గురించి ప్రశ్నించారు. ఈ జీవితఖైదు అంటే జీవితాంతం శిక్ష అనుభవించాలా లేక సిఆర్‌పిసి సెక్షన్ 432ని ఉపయోగించుకుని ఆ శిక్షను తగ్గించడం లేదా రెమిషన్ మంజూరు చేయడం చేయవచ్చా అనే విషయాన్ని స్పష్టం చేయాలంటూ సుప్రీంకోర్టులో చంద్రకాంత్ ఝా పిటిషన్ దాఖలు చేశారు. చంద్రకాంత్ ఝా పిటిషన్‌పై స్పందన కోరుతూ జస్టిస్ హృషికేశ్‌రాయ్, జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్రా నేతృత్వంలోని ద్విసభ్య ధర్మాసనం ఢిల్లీ ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. లాయర్ రిషి మల్హోత్రా ద్వారా దాఖలు చేసిన ఈ పిటిషన్‌లో ఐపిసి సెక్షన్లు 302,201 కింద తనకు శిక్ష విధించినట్లు చంద్రకాంత్ ఝా తెలిపారు. మూడు హత్యలకు సంబంధించిన కేసుల్లో తనకు ట్రయల్ కోర్టు విధించిన మరణశిక్షను ఢిల్లీ హైకోర్టు గతంలో యావజ్జీవ కారాగార శిక్షకు తగ్గించిందని పిటిషనర్ పేర్కొన్నారు. ఐపిసిలోని సెక్షన్ 302, 2 శిక్షలను స్పష్టంగా పేర్కొందని, ఒకటి మరణశిక్ష, రెండోది యాజవజ్జీవ కారాగార శిక్ష అని చంద్రకాంత్ ఝా తెలిపారు. ఈ 2 మినహా మరే ఇతర శిక్షను ఇందులో పేర్కొనలేదన్నారు. ఈ క్రమంలోనే యావజ్జీవ కారాగార శిక్షను జీవితాంతం వరకు అని పేర్కొంటే అది దోషిగా ఆ వ్యక్తి ప్రాథమిక హక్కును ఉల్లంఘించినట్లేనని పేర్కొంది. రాష్ట్ర ప్రభుత్వాలు రెమిషన్ కింద అందించే శిక్ష తగ్గింపు అవకాశాలను వారికి దక్కకుండా చేయడమేనని పేర్కొన్నారు. దీనిపై స్పందన తెలియజేయాలంటూ ధర్మాసనం ఢిల్లీ ప్రభుత్వానికి నోటీసు ఇచ్చింది.

## 'ఆర్యన్‌ఖాన్ కేసు'లో

# లంచం ఆరోపణలు

### సమీర్‌వాంఖడేపై ఇడి కేసు

**ముంబయి, ఫిబ్రవరి 10:** బాలీవుడ్ నటుడు షారుక్‌ఖాన్ కుమారుడు అర్యన్‌ఖాన్‌ను డ్రగ్స్ కేసులో నిందితుడిగా చేర్చకుండా ఉండేందుకు లంచం అడిగారంటూ ఎన్‌సిబి మాజీ జోనల్ డైరెక్టర్ సమీర్ వాంఖడేపై ఆరోపణలు వచ్చిన విషయం తెలిసిందే. దీనిపై ఇప్పటికే సిబిఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టింది. ఆ వివరాల ఆధారంగా ఇప్పుడు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కూడా కేసు నమోదు చేసింది. వాంఖడేపై మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద ఎఫ్ఆర్ఐ నమోదు చేసినట్లు అధికారిక వర్గాలు శనివారం వెల్లడించాయి. అంతేగాక, పలువురు ఎన్‌సిబి మాజీ అధికారులకు సమన్లు జారీ చేసినట్లు తెలిపాయి. వాంఖడే ఎన్‌సిబి ముంబయి జోనల్ డైరెక్టర్‌గా ఉన్నప్పుడు 2021 అక్టోబరులో డ్రగ్స్ పార్టీకి సంబంధించిన కేసులో ఆర్యన్‌ఖాన్‌ను అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. అది అప్పట్లో తీవ్ర చర్చనీయాంశమైంది. ఆ కేసులో ఆర్యన్ ఖాన్‌కు ఎన్‌సిబి క్లీన్‌చిట్ ఇచ్చింది. ఆ తర్వాత వాంఖడేపై పలు ఆరోపణలు రావడంతో జోనల్ డైరెక్టర్ పదవి నుంచి బదిలీచేసి, విచారణ చేపట్టారు. ఈ విచారణలో కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఆర్యన్‌ఖాన్‌ను డ్రగ్స్ కేసులో నిందితుడిగా చేర్చకుండా ఉండేందుకు వాంఖడేతో పాటు మరో నలుగురు షారుక్ నుంచి రూ.25 కోట్లు లంచం డిమాండ్ చేశారని సాక్షిగా ఉన్న వ్యక్తులు బయటపెట్టారు. దీంతో అంతర్గత దర్యాప్తుచేపట్టిన ఎన్‌సిబి ఆ వివరాలను సిబిఐకి అందించింది. అనంతరం వాంఖడేపై కేంద్ర దర్యాప్తు సంస్థ కేసు నమోదు చేసింది. అతడికి ఆదాయానికి మించిన ఆస్తులు ఉన్నాయని దర్యాప్తులో తేలింది.





# కర్ణాటక కాంగ్రెస్ ఎమ్మెల్యే ఇంటిపై ఇడి దాడులు

**బెంగళూరు, ఫిబ్రవరి 10:** మనీలాండరింగ్ కేసులో భాగంగా బళ్లారి నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే భరత్ రెడ్డితో పాటు మరికొందరిపైనా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దాడులు చేపట్టింది. కర్ణాటకలోని ఆరు ప్రాంతాల్లో ఏకకాలంలో శనివారం ఇడి ఈ దాడులు జరిపినట్లు అధికారిక వర్గాలు వెల్లడించాయి. మనీలాండరింగ్ కేసులో ఎమ్మెల్యేపై కర్ణాటక పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. భరత్‌రెడ్డి నివాసం, కార్యాలయంతో పాటు కర్ణాటక, తెలంగాణలోని ఆయన సన్నిహితుల ఇళ్లల్లోను సోదాలు జరుగుతున్నాయన్నారు. బళ్లారి, బెంగళూరులోని ఆయన నివాసాల్లో దర్యాప్తు సంస్థ అధికారులు సోదాలు చేశారు. భూ ఒప్పందాలకు సంబంధించి అవకతవకలు జరిగాయని నిరూపించడానికి తగిన ఆధారాలు ప్రస్తుతం ఇడి వద్దఉన్నాయి. ఆయనతో సంబంధమున్న పలు మైనింగ్, క్వారీ సంస్థలపైనా ఏజెన్సీ విచారణ జరుపుతోంది. గతంలో ఆయన తన పుట్టినరోజు సందర్భంగా బళ్లారి నగరమంతా కుక్కర్‌లను పంపిణీ చేసిన విషయం తెలిసిందే.

# కళ్లికోట రాణి సుగుణకుమారిదేవ్ కన్నుమూత

### పదిపర్యాయాలు ఎమ్మెల్యేగా చేసిన రాజకుటుంబీకురాలు



**చెన్నై, ఫిబ్రవరి 10:** ఒడిశా రాజకీయాల్లో సుదీర్ఘకాలం ఎమ్మెల్యేగా పనిచేసిన వి.సుగుణ కుమారి దేవ్ శనివారం తుదిశ్వాస విడిచారు. 1936 సంవత్సరంలో జన్మించిన సుగుణ కుమారి ఒడిశా బిజెడి రాజకీయాల్లోకీలకంగా వ్యవహరించారు. కబిసూర్యనగర్ నియోజక వర్గంనుంచే అమె అత్యధిక పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలిచారు. కళ్లికోట రాజవంశానికి చెందిన సుగుణకుమారి రాజా రామచంద్ర మర్దాజా దేవ్ కోడలుగా వచ్చారు. 15వ ఒడిశా అసెంబ్లీలో ఆమె ప్రొటెమ్ స్పీకర్‌గా కూడా పనిచేసారు. 87ఏళ్ల వయసులో ఆమె వృద్ధాప్యసమస్యలతోనే అస్వస్థతకు లోనయినట్లు చెపుతున్నారు. మొట్ట మొదటిసారిగా ఒడిశా అసెంబ్లీకి 1963లో ఎన్నికయిన ఆమె అప్పటినుంచి నిరంతరం ఎన్నికవుతూనే వచ్చారు. గంజామ్ రాజకీయాల్లో రాజకుటుంబాలకు ఎక్కువ ప్రాధాన్యం ఉంటుంది. అర్థశతాబ్దానికిపైగా ఆమె బిజెడి రాజకీయాల్లో కీలకపాత్ర పోషించారు. గంజామ్, గజపతినగరం జిల్లాల్లో అత్యంత రాజకీయ ప్రాధాన్యత ఉన్నందున ముగ్గురు రాజకుంబీకులమధ్యనే పోటీ నడిచింది. కళ్లికోట, కబిసూర్యనగర్ అసెంబ్లీ నియోజకవర్గాల్లో సుగుణకుమారిదేవ్ పరపతి పలుకుబడి ప్రతిష్ట ఎంతోకీలకంగా పనిచేసాయి. అందువల్లనే ఎనిమిది సార్లు కళ్లికోటనుంచి రెండుపర్యాయాలు కబిసూర్యనగర్ అసెంబ్లీ నియోజకవర్గాలనుంచి పోటీచేసి గెలిచారు. ఆరోగ్యం క్షీణిస్తుండటంతో ఆమె చెన్నైలోని ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్సపొందుతూ శనివారం కన్నుమూసారు.

ఒడిశా ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ మరో ఇద్దరు సీనియర్ మంత్రులు చెన్నైకు బయలుదేరి వెళ్లారు. ఆమె ఆరోగ్యంపై ఆసుపత్రి వర్గాలను వాకబుచేసారు. మంత్రిగా ఆఫర్ వచ్చినప్పటికీ ఆమె నిరాకరించారు. పార్టీరహితంగా ఆమెకు ప్రజానీకంలో ఎంతో గౌరవం ఉంది. కళ్లికోట రాణిగా ఆమెను పేర్కొంటుంటారు. అసెంబ్లీలోని స్పీకర్ ఆసనాన్ని ఈ రాజకుటుంబమే బహూకరించిందని చెపుతారు. సుగుణ కుమారి మద్రాస్ వర్సిటీనుంచి మాస్టర్స్ డిగ్రీ పొందారు. స్టాంపుల సేకరణ, ఇంటీరియర్ డెకొరేషన్, డ్రైవింగ్, పుస్తకపఠనం, రచనా వ్యాసంగం అంటే ఎక్కువ మక్కువ చూపుతారు. టెన్నిస్, సైక్లింగ్, టేబుల్‌టెన్నిస్ క్రికెట్‌పట్ల ఎక్కువ ఆసక్తిచూపించేవారు. ఆమె మృతిపట్ల పార్టీరహితంగా ప్రముఖులు ఘననివాళి అర్పించారు.

# 'ఆయన్ను అవమానిస్తే సహించన్లు: ఖర్గేపై ధన్‌ఖడ్ ఫైర్



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 10:** ఆర్ఎల్‌డీ అధినేత జయంత్ చౌదరి మాట్లాడడంపై కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే అభ్యంతరం వ్యక్తం చేయడం రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ ధన్‌ఖడ్ ఆగ్రహానికి కారణమైంది. అసలేం జరిగిదంటే.. భారత మాజీ ప్రధాని చౌధరి చరణ్‌సింగ్‌కి కేంద్ర ప్రభుత్వం 'భారత రత్న ప్రకటించిన విషయం తెలిసిందే. తన తాను పురస్కారంతో గౌరవించిన కేంద్రానికి ఆయన మనవడు జయంత్ చౌధరి కృతజ్ఞతలు తెలిపారు. పార్లమెంట్ సమావేశాలు నేటితో ముగియనున్న నేపథ్యంలో ఆయన మాట్లాడుతుండగా మధ్యలో మల్లికార్జున ఖర్గే అడ్డుకున్నారు. 'భారతరత్నతో నాయకులను సత్కరించడంపై ప్రస్తుతం చర్చ జరగడం లేదు. సభలో సభ్యుడు ఒక అంశంపై మాట్లాడులనుకుంటే. దినికి ముందు మీరు ఏ నియమం ప్రకారం మాట్లాడుకుంటున్నారు అని అడుగుతారు. ఇప్పుడు జయంత్ ఏ నియమం ప్రకారం అనుమతి పొందారో నేను తెలుసుకోవాలనుకుంటున్నారు. అలాంటి అనుమతి మాకు ఇవ్వండి. మేమూ వినియోగించుకుంటాము,రూల్స్ అనేవి న్యాయబద్ధంగా ఉండాలి. మీకు నచ్చినట్లు అమలు చేయడం కాదు. ఆయన వ్యాఖ్యలపై జగదీప్ అగ్గిమీద గుగ్గిలమయ్యారు.

'మీరు చరణ్‌సింగ్‌ను అవమానించారు. ఆయన వారసత్వాన్ని కూడా అవహేళనచేశారు. ఆయన్ను అవమానిస్తే నేనుసహించను. సభలో ఇలాంటి భాషను వినియోగించడం ఆమోదయోగ్యం కాదు. చరణ్‌సింగ్ కోసం మీ వద్ద కాస్తసమయంకూడాలేదా. మీ ప్రవర్తనతో సభలో ఇటువంటి గందరగోళ వాతావరణం సృష్టించి దేశంలోని ప్రతి రైతును బాధపెడుతున్నారు. ఈ చర్యతో మనమంతా సిగ్గుతో తలదించుకోవాల న్నారు. అనంతరం ఖర్గే మాట్లాడుతూ.. దేశ మాజీ ప్రధానులు పీవీ నరసింహారావు, చరణ్‌సింగ్ సహా శాస్త్రవేత్త ఎమ్ఎస్ స్వామినాథ్‌లను 'భారత రత్న వరించడం గర్వించదగ్గ విషయమంటూ ముగ్గురికీ సెల్యూట్ చేశారు.

# బాండ్ల రూపంలోనే బిజెపికి రూ.1300 కోట్లు

### మొత్తం విరాళాలరూపంలో 2120 కోట్లు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10:** కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపికి ఎన్నికల బాండ్లరూపంలో 1300 కోట్లరూపాయలు సమకూరాయి. 2022-23 సంవత్సరంలో అన్ని రాజకీయ పార్టీలకంటే ఎక్కువ నిధులు సమకూరాయి. కాంగ్రెస్ పార్టీకి చెందిన నిధులకంటే ఏడురెట్లు ఎక్కువ వచ్చినట్లు తేలింది. బిజెపికి మొత్తం విరాళాల రూపంలో 2022-23 సంవత్సరంలో 2120 కోట్ల రూపాయలు వచ్చాయి. ఈ మొత్తంలో 61 శాతం ఎలక్టోరల్ బాండ్ల రూపంలోనే అందినట్లు తేలింది. పార్టీ వార్షిక ఆడిట్ నివేదికను ఎన్నికల సంఘానికి నివేదించింది. అంతకుముందు ఏడాది పార్టీకి 1775 కోట్లరూపాయలు విరాళంగా వచ్చాయి. పార్టీ మొత్తం ఆదాయవనరులు 2022-23లో 2360.8 కోట్లుగా ఉన్నాయి. అంతకుముందు ఏడాది 1917 కోట్లతోపోలిస్తే రెట్టింపు మొత్తం అందినట్లు తెలుస్తోంది. కాంగ్రెస్ పార్టీపరంగాచూస్తే ఎన్నికల బాండ్లరూపంలో 171కోట్ల రూపాయలు సాధించింది. అంతకు ముందు ఏడాది వచ్చిన 236 కోట్లకంటే తక్కువ మొత్తం వచ్చింది. బిజెపి కాంగ్రెస్ పార్టీలు రెండూ కూడా గుర్తింపు పొందిన జాతీయ పార్టీలే. ఇక సమాజ్‌వాదిపార్టీ 3.2కోట్లు ఎన్నికలబాండ్లరూపంలో సాధించింది. గత ఏడాది అయితే ఎలాంటి విరాళాలు రాలేదు. ఇక రాష్ట్రస్థాయిలో గుర్తింపు పొందిన పార్టీ టిడిపికి 34 కోట్లరూపాయలు ఎన్నికల బాండ్లరూపంలో అందాయి. అంతకుముందు ఏడాదికంటే పదిరెట్లు ఎక్కువ నిధులు వచ్చినట్లు తేలింది. ఇక బిజెపికి వడ్డీరూపంలోనే 237 కోట్లరూపాయలు అందాయి. ఎన్నికలు, సాధారణ ప్రచారాలకు బిజెపి 78.2 కోట్ల రూపాయలు చెల్లించింది. ఈ మొత్తంలో విమానాలు, హెలికాప్టర్లకు చేసిన చెల్లింపులే ఎక్కువ ఉన్నాయి. అంతకుముందు ఏడాది 117.4 కోట్లు చెల్లిస్తే 20న22-23లో మాత్రం మరింత ఖర్చును తగ్గించింది. అభ్యర్థులకు 76.5 కోట్లరూపాయలు ఆర్థికసాయం అందించింది.

# నికిల్‌వాగ్లేపై దాడికేసులో పుణే పోలీసుల ఎఫ్ఐఆర్

**పుణే, ఫిబ్రవరి 10:** జర్నలిస్టు నిఖిల్ వాగ్లే కారుపై దాడికేసులో పోలీసులు బిజెపి కార్యకర్తలపై కేసునమోదుచేసారు. నిషేధపుటు త్తర్వులు ఉల్లంఘించారని కేసులోపేర్కొన్నారు. ప్రధాని మోడీ, ఎల్‌కె అద్వానిలపై నిఖిల్ వాగ్లే చేసిన వ్యాఖ్యలకు నిరసన తెలుపుతూ బిజెపి కార్యకర్తలు ఉద్రిక్తతలను రెచ్చగొట్టారు. అద్వానికి భారతరత్న పురస్కారం నేపథ్యంలో వాగ్లే చేసిన వ్యాఖ్యలపై కార్యకర్తలు రెచ్చిపోయారు. కారుపై ఇంకును జల్లారు. కారులో వాగ్లేతోపాటు అసీమ్ సరోద్, విశ్వంభర్ చౌదరి ఉన్నారని, పోలీస్ రక్షణతో నిర్భయ్‌భానో కార్యక్రమానికి హాజరవుతుండగా బిజెపికార్యకర్తలు అడ్డుకుని దౌర్జన్యంచేసినట్లు పోలీసులు ఒక మహిళ ఇచ్చిన ఫిర్యాదుతో ఎఫ్ఐఆర్ నమోదుచేసారు. పార్వతి పోలీస్ స్టేషన్‌పరిధిలో జరిగినందున ఐపిసి 147, 336 సెక్షన్లకింద కేసులునమోదుచేసినట్లు అధికారులు తెలిపారు.

# అక్కాచెల్లెమ్మల ఆర్థిక అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం

## ఎమ్మెల్యే సామినేని ఉదయభాను



ఆసరా సంబరాల్లో ప్రభుత్వవిప్,ఎమ్మెల్యే సామినేని ఉదయభాను,విమలాభాను

**జగ్గయ్యపేట, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త :** ఆంధ్రరాష్ట్రంలో అక్కాచెల్లెమ్మల ఆర్థిక అభ్యున్నతే ప్రధాన లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని ప్రభుత్వవిప్, ఎంఎల్ఏ, టిటిడి పాలక మండలి సభ్యులు సామినేని ఉదయభాను అన్నారు. ఎన్టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో శనివారం మెప్మా ఏర్పాటుచేసిన వైఎస్ఆర్ ఆసరా సంబరాల్లో ఉదయభాను, విమలాభాను దంపతులు పాల్గొన్నారు. సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహిం చారు. ఈసందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ ప్రతి మహిళ లక్షాధికారి కావాలనే సంకల్పంతో జగనన్న పాలన అడుగులు వేస్తున్నా రన్నారు. జగ్గయ్యపేట పట్టణంలో డ్వాక్రా అక్కా చెల్లెమ్మలకు 56 నెలల్లో వైఎస్ఆర్ ఆసరా ద్వారా రూ.25 కోట్ల మేరకు లబ్ధి జరిగిందన్నారు. అమ్మఒడి, చేయూత, విద్యా దీవెన, వసతి దీవెన తదితర సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందించామన్నారు. అనంతరం లబ్ధిదారులకు వైఎస్ఆర్ ఆసరా నమూనా చెక్కును అందజేశారు. నిరుపేదల ఇండ్ల స్థలాలపై టిడిపి నీచబుద్ధి బయటపడిందని వైఎస్ఆర్సిపి నియోజకవర్గ యువనేత సామినేని వెంకటకృష్ణప్రసాద్ ధ్వజమెత్తారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పేదలు ఎప్పుడూ పేదలుగానే ఉండాలనే విధానంతో జగ్గయ్యపేట తెలుగుదేశం పార్టీ నేతలు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. కుట్రపన్ని పేదలకు ఇండ్లు దక్కనీయకుండా పచ్చచొక్కా సోదరులు కోర్టుకెక్కి అడ్డుకుంటున్నారన్నారు. తమ నేత ప్రభుత్వవిప్ ఉదయభానుకు మంచి పేరు వస్తుందనే దుగ్ధతో అభివృద్ధి, సంక్షేమాలను కావాలనే అడ్డుకుంటున్నారని లబ్ధిదారులు కూడా ఆవేదన చెందుతున్నారన్నారు. తొర్రగుంటపాలెంలో సర్వేనెం.30లోని 5.68 ఎకరాల ప్రభుత్వభూమిలో 170 మంది పేదలకు ఇండ్లపట్టాలు ఇచ్చేందుకు అంతా సిద్ధం చెయ్యగా కడుపు మంటతో అడ్డుకున్నారని ఇలాంటి వారికి రాబోవు ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పటం ఖాయమని అన్నారు. ఊరచెర్వు ఆధునీకరణ పనుల్లో సైతం కోర్టుకు వెళ్ళి స్టే తెచ్చారన్నారు. ఎల్లకాలం అడ్డుకోవటం సాధ్యం కాదని, కొద్ది రోజుల్లో పేదలకు ఇండ్లపట్టాలు ఇచ్చితీరుతామని ఆయన భరోసా ఇచ్చారు.

# బెయిల్‌కు సహకరించిన వారికి ధన్యవాదాలు : కోడికత్తి శ్రీను



**విజయ వా డ, ఫిబ్ర వరి 10, ప్ర భాత'వార్త' :** తనకు బెయిల్ రావడంలో సహకరించిన మైనారిటీ పరిరక్షణ సమితి రాష్ట్ర అద్యక్షులు ఫారూఖ్ షిబ్లికి, సమత సైనిక్‌దళ్‌కు ఎంహెచ్‌సిఎస్ లకు కోడికత్తిశ్రీను అలియాస్ జనిపల్లి శ్రీను శనివారం ధన్యవాదాలు తెలిపారు. ఆయన శనివారం వారి కార్యాలయాలకు వెళ్ళి కృతజ్ఞతలు తెలిపారు. దళిత ముస్లింఐక్యత కొరకుపాటుపడుతున్న షిబ్లికి శ్రీను తో పాటు తల్లి సావిత్రి, అన్న సుబ్బరాజులు డా బిఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని కానుకగా ఇచ్చారు. రాష్ట్రంలో దళిత, ముస్లిం యూనిటీకి కోడికత్తి శ్రీను పునాదిగా మారాడని ఈ సందర్భంగా ఫారూక్ షిబ్లి అన్నారు. సమత సైనిక్‌దళ్ సహకారంతో ఒక ప్రణాళికబద్ధంగా బెయిల్ వచ్చేలా కృషి చేశామన్నారు. సమత సైనిక్‌దళ్‌కు చెందిన లీగల్ టీం శ్రీను లాయర్ అబ్దుస్ సలీం విశేషంగా కృషి చేశారన్నారు. కోడి కత్తి శ్రీను దళితుడు కనుక అలా పిలుస్తున్నారని, జగన్‌కు గొడ్డలి జగన్ అని ఎవరైనా అనగలరా అని షిబ్లి ప్రశ్నించారు. అనంతబాబు వల్ల చనిపోయిన సుబ్రహ్మణ్యం తల్లితండ్రులకు న్యాయం కోసం చూస్తున్నారని వారికి కూడా న్యాయం చేస్తామన్నారు. రానున్న రోజుల్లో దళిత, మైనార్టి సమస్యలపై ప్రశ్నిస్తామన్నారు. సమతా సైనిక్‌దళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ సైనికుడు సురేంద్ర బాబు మాట్లాడుతూ గత 30 రోజుల్లో ఎవరిని కలిసినా శ్రీను తల్లిని చూసి అందరూ ఆవేదన చెందారని, నేను క్రిస్టియన్ అని చెప్పుకునే జగన్ కరుడు కట్టిన ఒక రాయిలా వ్యవహరించారన్నారు. ప్రేమ, కరుణ, దయ అంటూ ఏమీ లేదన్నారు. కనీసం మానవత్వం, క్షమగుణం అంటే తెలియని మనిషి జగన్ మోహన్ రెడ్డి అని అందుకే ఆయన కనీసం కోర్టుకు వచ్చి సాక్ష్యం చెప్పలేదన్నారు. పెత్తందారులకు యుద్ధంలో పేదలైన కోడికత్తి శ్రీను కుటుంబసభ్యులకు తాము అండగా వుంటామని శ్రీనుకు ఏమైనా జరిగితే అది సిఎం జగన్‌దే బాధ్యత అన్నారు.

# వైఎస్సార్సీ చిత్తూరు బలిజ సంఘం తిరుగుబాటు

## - రాయలసీమ, ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లో బలిజలకు అభ్యర్థిత్వాలు కేటాయించాలి

**చిత్తూరు, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:** అధికార వైకాపాపై చిత్తూరు జిల్లా బలిజ సేవా సంఘం తిరుగుబాటు చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల్లో గెలుపు ఓటములు ప్రభావితం చేసే బలిజలకు అధికార వైకాపా తగు రీతిలో అభ్యర్థిత్వాలు కేటాయించకుంటే ఎన్నికల్లో వైకాపాను ఓడించడానికి కంకణం కట్టుకొని పని చేస్తామని బలిజ సంఘ నాయకులు స్పష్టం చేశారు. చిత్తూరు సిట్టింగ్ ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులుకు మరోసారి ఎన్నికల్లో పోటీ చేయడానికి అధికార వైకాపా అభ్యర్థిత్వం కేటాయించకపోడం, మరోసారి ఎమ్మెల్యే అభ్యర్థిత్వంకు బదులు రాజ్యసభ సభ్యత్వం ఇస్తామని చెప్పి మాట తప్పడంపై శనివారం ప్రెస్‌క్లబ్‌లో బలిజ సేవా సంఘ నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా బలిజ సేవా సంఘం అధ్యక్షుడు ఓఎం రామదాసు, నాయకులు ఎకె రవి, ఆరణి తులసీ, కుచ్చంపల్లి బాలాజీలు మాట్లాడుతూ గత ఎన్నికల్లో బలిజలకు రిజర్వేషన్లు ఇవ్వడం సాధ్యం కాదని చెప్పినా పార్టీలో బలిజలకు సముచిత స్థానం కల్పిస్తారని భావించి గత ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా బలిజలు వైకాపాకు మద్దతు ఇచ్చి గెలిపించారన్నారు. అయితే ఈ ఎన్నికల్లో రాయలసీమ, ప్రకాశం, నెల్లూరు ఉమ్మడి జిల్లాల్లో ఒక్క బలిజ అభ్యర్థికి అధికార వైకాపా అభ్యర్థిత్వం కేటాయించకపోడంతో ఆ పార్టీ నాయకత్వం బలిజలపై కక్షకట్టి ప్రవర్తిస్తోందని ఆరోపించారు. బలిజలకు ప్రాధాన్యం ఇచ్చే రాజకీయ పార్టీకి రాజకీయాలకు అతీతంగా బలిజలు మద్దతు పలకాలని నిర్ణయించినట్లు వారు స్పష్టం చేశారు. ఈ ఐదేళ్ళలో సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి బలిజ, కాపు కులస్తులకు ప్రయోజనం కలిగే ఎలాంటి చర్యలు చేపట్టలేదని వారు ధ్వజమెత్తారు. చిత్తూరులో రూ.3 కోట్లతో కాపు భవన్ నిర్మాణం చేస్తామని చెప్పి భూమి పూజ చేసిన ప్రభుత్వం ఇప్పటి వరకు నిధులు మంజూరు చేయలేదని ఆరోపించారు. అలాగే కాపు కార్పొరేషన్‌కు ఎలాంటి నిధులు మంజూరు చేయకుండా చేశారన్నారు. ఈ ఎన్నికల్లో అధికార వైకాపా బలిజ వ్యతిరేకత మూట గట్టుకోవడంతో నామరూపాయలు లేకుండా పోతుందని వారు జోస్యం చెప్పారు. రాయలసీమ జిల్లాల్లో బలిజ కులస్తులకు సరైన స్థానం కల్పించి పార్టీ అభ్యర్థిత్వాలు కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. ఏ రాజకీయ పార్టీ అయితే ఈ ఎన్నికల్లో సరైన ప్రాధాన్యత కల్పిస్తుందో ఆ పార్టీకి రాజకీయాలకు అతీతంగా బలిజలు మద్దతు తెలపాలని నిర్ణయించుకొన్నట్లు పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 32 శాతం ఓట్లు వున్న కాపు, బలిజలను అధికార వైకాపా విస్మరించడం పద్ధతి కాదని వారు తెలిపారు.

# తిరుపతి జూలో పెనుగొండ చిరుత మృతి

**తిరుపతి.ఫిబ్రవరి 10ప్రభాతవార్తప్రతినిధి:** అనంతపురం జిల్లా పెనుగొండ వద్ద రోడ్డుప్రమాదంలో గాయపడి తిరుపతి ఎస్వీ జూకు చేరిన చిరుత పులి శనివరం సాయంత్రం మృతి చెందింది. ఇటీవల పెనుగొండ వద్ద తీవ్రంగా గాయపడిన చిరుతను యఅక్కడి అటవీశాఖధికారులు తిరుపతి ఎస్వీజూలోని సంజీవిని వైద్యశాలకు తరలించారు. జూ అధికారుల, వైద్యులు ఆ చిరుతకు అవసరమైన చికిత్సలు చేశారు. అయితే బలంగా గాయ పడటంతో సెప్టిమిక్ షాక్ లింపోషాక్రోమాతో మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. చిరుతను ఎస్వీ వెటర్నరీ ఆస్పత్రిలో పోస్టుమార్టమ్ నిర్వహించి ఖననం చేశారు.

# వైఎస్సార్సీ నాయకుల అరాచకాలకు వ్యతిరేకంగా లోకేష్ శంఖారావం

## -ఎన్టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షుడు, మాజీమంత్రి నెట్టెం రఘురామ్



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎన్టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షులు, మాజీమంత్రి నెట్టెం రఘురామ్, పక్కన బిసి మహిళానేత, కౌన్సిలర్ రామలక్ష్మి, పార్టీ నేతలు మేకా, కట్టా, ముల్లంగి, గింజుపల్లి, గట్టిడి, మొగిలి తదితరులు

**జగ్గయ్యపేట, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్‌లో సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి, వైఎస్ఆర్‌సిపి నాయకుల అరాచకాలకు వ్యతిరేకంగా తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పూరించిన శంఖారావం దిగ్విజయం అవుతుందని ఎన్టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షులు, మాజీమంత్రి నెట్టెం రఘురామ్ అన్నారు. ఎన్టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని తన నివాసంలో శనివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 11వ తేదీన ఇచ్ఛాపురం నుండి శంఖారావం యాత్ర ప్రారంభం అవుతుందని, ఈనాటి ప్రభుత్వ దుర్మార్గాలు, అరాచకాలు, దౌర్జన్యాలు, చట్టవ్యతిరేక పరిపాలనపై లోకేష్ పూరించే నాదమే శంఖారావమని అన్నారు. ఆర్థిక ఉగ్రవాది వైఎస్ జగన్మోహనరెడ్డి పాలకుడు కావటంతోనే రాష్ట్రంలోని వనరులన్నీ దోపిడీకి గురవుతుండటంతోపాటు అరాచకం రాజ్యమేలుతోందని ధ్వజమెత్తారు. ఇంతకు ముందు 220 రోజులపైబడి 3,132 కిలోమీటర్ల యువగళం లోకేష్ పాదయాత్ర జరిగిందని, నాటి పాదయాత్రలో వీలుకాని నియోజకవర్గాలను కూడా కలుపుకుంటూ ఈశంఖారావం కార్యక్రమం కొనసాగుతుందని అన్నారు. 40 రోజులపాటు ప్రతి రోజూ మూడు నియోజకవర్గాల్లో పర్యటించనున్నారని తెలిపారు. 1985లో నారా చంద్రబాబునాయుడు టిడిపి ప్రధాన కార్యదర్శిగా పనిచేశారని, తిరిగి లోకేష్ జాతీయ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించినప్పటి నుండి పార్టీని మరింతగా బలోపేతం చేశారని, నేడు పార్టీలోని పటిష్టతకు లోకేష్ చేసిన కృషి అపారమైనదని వివరించారు. రాష్ట్రాన్ని దోచుకుంటూ మాఫియా ముఠాగా మారిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అవినీతి, అక్రమాల్లో మునిగిపోయిందన్నారు. రానున్న ఎన్నికలతో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అడ్ర డస్ గల్లంతు కావటం తప్పదని జోస్యం చెప్పారు. కాగా సమావేశంలో మౌలానా ఇమామ్ మహ్మద అలీ, జిల్లా బిసి మహిళానేత, కౌన్సిలర్ కన్నెబోయిన రామలక్ష్మి, పార్టీ నాయకులు ముల్లంగి రామకృష్ణారెడ్డి, మేకా వెంకటేశ్వర్లు, కట్టా వెంకటనరసింహారావు, గట్టిడి దుర్గాప్రసాద్, మాజీ యార్డు చైర్మన్ గింజుపల్లి రమేష్, మొగిలి శ్రీనివాసరావు, సంకా భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో న్యాయాధికారి మృతి



**గురజాల,(పల్నాడుజిల్లా), ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:** గురుజాల కోర్టు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ న్యాయాధికారి షర్మిల శనివారం తెల్లవారుజామున అనారోగ్యంతో మృతిచెందారు. వారం రోజులుగా అనారోగ్య కారణాలతో బాధపడుతూ హైదరాబాద్‌లోని ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. న్యాయాధికారి షర్మిల మృతిపట్ల న్యాయవాదులు సంతాపం వ్యక్తం చేశారు.

# నిరుద్యోగులను మోసం చేశారు

## - సిఎంకు టిడిపి ఎమ్మెల్సీల బహిరంగ లేఖ

**కుప్పం, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త** రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగ యువతను సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మోసం చేశారంటూ తెదేపా పట్టభద్రుల ఎమ్మెల్సీలు డా॥ కంచర్ల శ్రీకాంత్, వేపాడ చిరంజీవిరావు, భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డిలు శనివారం బహిరంగ లేఖ రాశారు. నాడు ప్రతిపక్ష నేతగా మాట తప్పం మడమ తిప్పం అనే నినాదంతో నిరుద్యోగులకు అనేక హామీలిచ్చి అధికారంలో వచ్చాక వాటిని తుంగలో తొక్కారన్నారు. అధికారంలో రాగానే ఎపిపిఎస్సీ ద్వారా 2.30లక్షల ఉద్యోగాలు భర్తీ, ఏటా జాబ్ కేలండర్, మెగా డిఎస్సీ హామీలు ఒక్కటి కూడా నెరవేరలేదన్నారు. ఎన్నికలకు అరవై రోజుల ముందు 6100 పోస్టుల భర్తీకి నోటిషికేషన్ ఇవ్వడం నిరుద్యోగుల్ని దగా చేయడమేనన్నారు. నిరుద్యోగుల పట్ల చిత్తశుద్ధి ఉంటే 18520పోస్టుల భర్తీకి డిఎస్సీ నోటిఫికేషన్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలైన ఎపి ట్రాన్స్‌కో, జెన్కో, డిస్కంలలో 12వేల పోస్టులు ఖాళీగా ఉన్నాయని వీటిని ఎందుకు భర్తీ చేయలేదని ప్రశ్నించారు. ఐదేళ్లుగా ఉద్యోగాలు లేక యువత పొరుగు రాష్ట్రాలకు వలస వెళ్లారన్నారు. గ్రూప్1,2 పోస్టులకు వయో పరిమితి 42 ఏళ్ల నుంచి 47 ఏళ్లకు పెంచాలని డిమాండ్ చేశారు.

# కారు బోల్తాపడి మెడికో విద్యార్థి మృతి

**తవణంపల్లె, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:** ప్రమాదశాత్తు కారుబోల్తాపడిన సంఘటనలో మెడికో విద్యార్థి మృతి చెందగా మరో నలుగురికి స్వల్ప గాయాలైన సంఘటన మండంలోని అరగొండ-చిత్తూరు రహదారిలోని సత్తారుబావి వద్ద శనివారం తెల్లవారుజామున జరిగింది. సంఘటనకు సంభంధించి స్థానిక పోలీసుల కథనం మేరకు వివరాలిలావున్నాయి. చిత్తూరు అపోలో మెడికల్ కళాశాలలో ఇంటర్‌షిప్ చేస్తున్న కడపజిల్లా ఒంటి మిట్టకు ఎ.వెంకట శివారెడ్డి కుమారుడు ఎ.లిఖిత్ కుమార్‌రెడ్డి(24), అదే కళాశాలకు చెందిన పులి భరత్ గణేష్‌రెడ్డి, వెంకదావత్ వెంకటేష్ నాయక్, ఆర్.త్రిలోక్, మల్లాశశికుమార్‌లు ఐరాల మండలంలోని ఓ రిసార్ట్‌కు వెళ్ళి తిరిగి వస్తూ అతివేగంగా అజాగ్రత్తగా కారు నడపడంతో సత్తారుబావి క్రాస్ వద్ద అదుపుతప్పి బోల్తాపడింది. దీనితో కారు నడుపుతున్న కారు నడుపుతున్న ఎ.లిఖిత్‌కుమార్‌రెడ్డి తలకు బలమైన గాయాలయ్యాయి. దీనితో అతన్ని వెంట వున్న వారు చికిత్స నిమిత్తం చిత్తూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందాడు. మిగిలిన నలుగురు వ్యక్తులు స్వల్పగాయాలతో ప్రమాదం నుండి బయటపడ్డారు. ఈమేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# సూట్‌కేస్ రాజకీయాలు వద్దు!

## - కష్టపడి పనిచేసే నేతలకే టిక్కెట్లు :టిడిపి నేత జ్యోతుల నెహ్రూ

**జగ్గంపేట గ్రండేపల్లి, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త :** సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పొత్తుల్లో భాగంగా సుదీర్ఘకాలం పార్టీలో కష్టపడి పనిచేసిన నేతలకే టిక్కెట్లు ఇవ్వాలి తప్ప హడావిడిగా హంగులు ఆర్భాటాలతో ఎన్నికల ముందు సూట్‌కేసు రాజకీయాలు చేస్తున్న నేతలకు టిక్కెట్లు ఇవ్వొద్దంటూ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ సూచన ప్రాయంగా తెలిపారు. కాకినాడ జిల్లా జగ్గంపేట నియోజకవర్గం ఇర్రిపాక గ్రామంలో ఏర్పాటు చేసిన పాత్రికేయ సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం, జనేసేన, బిజెపి పార్టీలు నూటికి 99శాతం పొత్తులో భాగంగా రానున్న 2024 ఎన్నికలకు సన్నద్ధమవుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ విషయమై తమ నేత సుదీర్ఘ చర్చలు నిర్వహిస్తున్నారన్నారు. అదేవిధంగా జాతీయ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదరద్శి నారా లోకేష్ శంఖారావం పేరుతో 120 నియోజక వర్గాలలో రోజుకు మూడు నియోజకవర్గాలు చొప్పున ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.

# గోవా జాతీయస్థాయి ఈతల పోటీలకు జగ్గయ్యపేట డ్రీమర్స్ స్విమ్మర్స్



జాతీయ ఈతల పోటీలకై గోవా బయలుదేరిన డ్రీమర్స్ స్విమ్మర్ అసోసియేషన్ స్విమ్మర్లు

**జగ్గయ్యపేట, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త :** రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ ఈతల పోటీల్లో వరుసగా విజయ దుంధుబి మోగిస్తున్న డ్రీమర్స్ స్విమ్మర్ అసోసియేషన్ స్విమ్మర్లు ఈనెల 12, 13 తేదీల్లో గోవాలో జరుగనున్న జాతీయస్థాయి ఈతల పోటీలకు శనివారం జగ్గయ్యపేట నుండి తరలివెళ్ళారు. ఎన్టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని ఆర్టీసి బస్టాండ్ వద్ద డ్రీమర్స్ స్విమ్మర్ అసోసియేషన్ అసోసియేషన్ సభ్యులు వీరికి ఘనంగా వీడ్కోలు పలికారు. గోవా పటోర్ధా మార్గో స్విమ్మింగ్ పూల్ కంప్లెక్స్‌లో మాస్టర్స్ గేమ్స్ వారు నిర్వహిస్తున్న 6వ జాతీయ ఈతల పోటీల్లో ఆంధ్రప్రదేశ్ ఎన్టిఆర్ జిల్లా జగ్గయ్యపేట నుండి ఆరుగురు మహిళలు, ఐదుగురు పురుషులు మొత్తం 11 మందితో కూడిన జట్టు క్రీడాకారులు పాల్గొంటున్నట్లు కోచ్ దంపతులు పొట్టాబత్తిన పాండురంగారావు-లక్ష్మీ తెలిపారు. ఐఎం, ఫ్రీస్టైల్, బ్యాక్ స్ట్రోక్, బ్రెస్ట్‌స్ట్రోక్, బటర్‌ఫ్లైలలో 400, 200, 100, 50 మీటర్ల విభాగాలలో వీరు తలపడనున్నారు. జగ్గయ్యపేటలోని మున్సిపల్ స్విమ్మింగ్‌ఫూల్‌లో వీరు శిక్షణ పొందారు. స్విమ్మర్లు దిడ్డి పాండురంగారావు (65+), పొట్టాబత్తిన పాండురంగారావు (55+), పొట్టాబత్తిన లక్ష్మి (50+), రాయపూడి నీహారిక (30+), పి రమాదేవి (45+), కూరపాటి సరితాదేవి (40+), ఏనుగుల సీతరావమ్మ (50+), తుమ్మడపు నాగమణి (40+), తుమ్మడపు నారాయణ (45+), యంద్రాతి రామారావు (35+), గంపల సాంబశివరావు (45+) ఈ జాతీయ స్థాయి పోటీల్లో తలపడుతున్నట్లు డ్రీమర్స్ స్విమ్మర్ అసోసియేషన్ అధ్యక్షులు మందడపు శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి కలాలి నరేష్, టీమ్ మేనేజర్ అన్నంనీడి కళ్యాణ్ తెలిపారు. కాగా వీరితోపాటు సంఘ ప్రతినిధులు పర్చా లక్ష్మణరావు, అనంతలక్ష్మి, సిద్దేపల్లి ఆదిలక్ష్మి వీరిని ప్రోత్సహిస్తూ ఘనంగా వీడ్కోలు పలికారు.

# ఇంజక్షన్ వికటించి చిన్నారులకు అస్వస్థత

**గన్నవరం, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త :** జిల్లాకేంద్రమైన మచిలీపట్నంలో ఇంక్షన్ వికటించి చిన్నారులు అస్వస్థతకు గురవటం ఆందోళన కలిగించింది. జిల్లాలోని విభిన్న ప్రాంతాలకు చెందిన 9మంది చిన్నారులు మచిలీపట్నంలోని సర్వజన వైద్యశాలలో జలుబు, దగ్గులతో చికిత్స పొందుతున్నారు. వీరికి శుక్రవారం రాత్రి వైద్యులు 'అమాక్సిలిన్ పొటాషియం క్లావులనెట్' ఇంజక్షన్ ఇచ్చారు. కొద్దిసేపటి తరువాత వీరిలో అయాన్షి, యోషిత, నాగమణికంఠ, మహ్మద్ రేహాన్, గాయత్రీ, వర్షిత, పార్థులకు జ్వరతీవ్రత పెరిగింది. వెంటనే స్పందించిన వైద్యులు వీరిని ఇంటెన్సివ్ కేర్ యూనిట్‌కు తరలించి వైద్యచికిత్స అందించారు. దీంతో చిన్నారులు కోలుకున్నారు. ఈఘటనపై సోషల్‌మీడియాలో విస్తృతంగా ప్రచారం కావటంతో ఆందోళన నెలకొంది. ఈఘటనపై స్పందించిన వైద్యశాల సూపరింటిండెంట్ డాక్టర్ రమేష్‌కుమార్ వివరణనిస్తూ ఎవరూ ఆందోళన చెందవద్దని, చిన్నారులు అందరూ కోలుకున్నారని వారిని శనివారం డిశ్చార్జ్ చేస్తామని తెలిపారు.

# స్వయం సహాయక సంఘాలకు వరం 'పిఎంఎఫ్ఎంఇ'

## మహిళలను సంఘటిత రంగంలోకి రప్పించడమే పథకం లక్ష్యం

**విజయవాడ,ఫిబ్రవరి10,ప్రభాతవార్తప్రతినిధి:** పి ఎం ఎఫ్ ఎం ఇ పథకం ఆంధ్రప్రదేశ్‌లోని స్వయం సహాయక సంఘాలకు వరంగా మారింది. అసంఘటితంగా ఆహార ఉత్పత్తుల తయారీ రంగంలో నిమగ్నమై ఉన్న వారిని ముఖ్యంగా మహిళలను సంఘటిత రంగములోనికి వచ్చునట్టు చేయడంపథకం ఉద్దేశం :ఈ పథకం కింద మన రాష్ట్రంలో 2021-23 సంవత్సరానికి గాను 21,439 మంది మహిళలు 79.56 కోట్ల రూపాయలు లబ్ది పొందటం జరిగింది. మొత్తం స్వయం సహాయక సంఘ సభ్యులలో 1126 మంది హయ్యర్ ఆర్డర్ ఎంట్రప్రేన్యూర్ (హెచ్ఒఈ) గా మారి వారి యొక్క ఆర్థిక పరిస్థితి మెరుగుపరుచుకోవడమే కాకుండా మిగిలిన సంఘ సభ్యులకు ఉపాధిని కల్పిస్తున్నారు. లబ్ధిదారుల ఆదాయం క్రమముగా మెరుగుపరచుకోవడం జరుగుతున్నది జాతీయ స్థాయిలోనే ప్రథమ స్థానంలో ఉండటం సంతోషదాయకం. గ్రామీణ పేదరిక నిర్మూలనా సంస్థ ఆధ్వర్యంలో సుస్థిర జీవనోపాధుల ద్వారా సాధికారత దిశగా గ్రామీణ కుటుంబాలు భావి మార్గాన్ని చూపిస్తున్న ఆంధ్రప్రదేశ్ కొత్త తరపు మహిళా పారిశ్రామికవేత్తలు వారి విజయానికి సంబంధించిన కొన్ని విజయగాథలను మచ్చుకి పుస్తకంలో పొందుపరచడం జరిగింది. ఈ పుస్తకాన్ని పంచాయితీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బి రాజశేఖర్ సెర్ప్ సీఈవో ఏ యండి ఇంతియాజ్ ఆర్ వై ఎస్ ఎస్ సీఈవో శ్రీ విజయ్ కుమార్ అడిషనల్ సీఈవో విజయ కుమారి డైరెక్టర్ జి పద్మావతి అదనపు డైరెక్టర్ కె సరళ స్టేట్ లీడ్ సుభాష్ ఏపీఎఫ్‌పీయస్ వారు మరియు ఇతర యస్ఈఆర్‌పీ సిబ్బంది నేతృత్వంలో తేది.09.02.2024 నాడు ఆవిష్కరించడం జరిగింది. ఈ పుస్తకాన్ని మూడు భాషలలో (తెలుగు, ఇంగ్లీష్, హిందీ) ప్రచురించడం జరిగింది. భారత దేశంలో 70 శాతం జీవనోపాధులు ఆహార పదార్థాల ఉత్పత్తులకు సంబంధిచినవే ఉన్నాయి ఆహార ఉత్పత్తులతో పని చేస్తున్న వారికి కావలసిన ఆర్థిక సాంకేతిక సహాయాలు అందించడం ద్వారా స్వదేశీ ఉత్పత్తుల అభివృద్ధికి ఆత్మ నిర్భర్ భారత్ అభియాన్ ప్రాజెక్ట్ ప్రధానమంత్రి ఫార్మలైజేషన్ అఫ్ మైక్రో క్రెడిట్ ఫుడ్ ఎంటర్ ప్రైజస్ పథకం రూపొందించటం జరిగింది.

ఫుడ్ ప్రాసెసింగ్ ఇండస్ట్రీ మంత్రిత్వశాఖ స్వయం సహాయక సంఘాలలోని మహిళలు చేస్తున్న ఆహార పదార్థాల తయరీ కార్యక్రమం అభివృద్ధి చేసుకోవటానికి కావలసిన ఆర్థిక సహాయము మరియు ఇతర సౌకర్యాల కల్పనను యన్ ఆర్ ఎల్ యం (నేషనల్ రూరల్ లైవ్లీ హుడ్స్ మిషన్) సహాయంతో అన్ని రాష్ట్రాలలో ఉన్న యస్ ఆర్ ఎల్ యం (స్టేట్ రూరల్ లైవ్లీ హుడ్స్ మిషన్) ద్వారా ప్రధానమంత్రి ఫార్మలైజేషన్ అఫ్ మైక్రో క్రెడిట్ ఫుడ్ ఎంటర్ ప్రైజస్ పథకం అమలు చేయడానికి ఒప్పొందం చేసుకోవడం జరుగింది. ఈ పథకం వ్యవధి 5 సంవత్సరాలు ఈ పథకం సంవత్సరం 2020-2021 నుండి 2024-2025 ఉంటుంది.

# రోజా ఓ కరెప్షన్ క్వీన్

## - చంద్రబాబును విమర్శించే స్థాయి ఆమెకు లేదు

### -టిడిపి మహిళా నాయకురాలు సందిరెడ్డి గాయత్రి

**అమరావతి, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త** ప్రతినిధి: విజనరీ అయిన చంద్రబాబుపై మంత్రి రోజా విమర్శలు చేయటం సిగ్గు చేటని ఆమె ఓ కరెప్షన్ క్వీన్ అని టిడిపి మహిళా నాయకురాలు సందిరెడ్డి గాయత్రి పేర్కొన్నారు.



శనివారం టిడిపి జాతీయ కార్యాలయంలో ఆమె మీడియాతో మాట్లాడారు. రాజకీయంగా మంత్రి రోజా దిక్కులేని స్థితిలో ఉన్నారని అన్నారు.. జగన్‌రెడ్డి ఇప్పటి వరకు ఏడు జాబితాలు ప్రకటించినా ఇంతవరకు రోజా పేరునుఖరారుచేయలేదన్నారు.. ఆమె రాజకీయ జీవితం వెంటిలేటర్‌పై ఉందని, ఈ విషయాన్ని గమనించి మసలుకుంటే మంచిదన్నారు. అన్ని సర్వేల్లో రోజాకు నగరి ప్రజలు సున్నా మార్కులిచ్చారన్నారు.. టోలు గేట్లు పెట్టి భూములు కాజేసి, మట్టిని దోచుకుని నగరి ప్రజలను రోజాపీల్చుకు తింటోందన్నారు. చంద్రబాబు ఆమె విమర్శలు చేసేముందు తనపైన వచ్చిన అవినీతి ఆరోపణలు గురించి రోజా ముందుగా సమాధానం చెప్పాలన్నారు.

# టిడిపిలో ఉండటమే నారాయణ చేసిన తప్పా?

## -'మండలి' మాజీ చైర్మన్ ఎంఎ షరీఫ్

**అమరావతి, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త ప్రతినిధి:** తెలుగుదేశం పార్టీలో నాయకుడిగా ఉండటమే నారాయణ చేసిన తప్పా ? అని మండలి మాజీ చైర్మన్ ఎంఎ షరీఫ్ అన్నారు.. శనివారం ఆయన ఇక్కడి టిడిపి జాతీయ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు.. మాజీమంత్రి నారాయణ ఇంట్లో దాడులు అమానుషమన్నారు.. వ్యక్తిగత కక్షకు ఇది పరాకాష్ట అని అన్నారు. నారాయణపై జగన్‌రెడ్డికి ఇంకా పగతీరినట్టు లేదన్నారు. కోర్టు ఉత్తర్వులు లేకుండా అయిదుగురు డిఎస్పీలు, 8మంది సిఐలు, వందమంది పోలీసులతో నారాయణ ఇంటిని సోదా చేయటం అక్రమం అని అన్నారు. ఆయన ఏమైనా స్మగ్లరా? అని అన్నారు.. వైకాపా ప్రభుత్వం వ్యవస్థల్ని నిర్వీర్యం చేస్తోందన్నారు. ప్రతిపక్ష నేతలను వేధించటానికి వ్యవస్థలను వాడుకుంటున్నారని ధ్వజమెత్తారు.. విద్యార్థుల్లో విద్యాప్రమాణాలను నారాయణ పెంచుతున్నారన్నారు..

జగన్ మాట వింటే అధికారులు బలవక తప్పదన్నారు. నారాయణ ఇంట్లో అంత కష్టపడి సోదాలు చేశారని, ఏం దొరికాయో తెలపాలన్నారు.

నారాయణ నెల్లూరు నుంచి పోటీ చేయబోతున్నారని ఆయన్ని ఇప్పటి నుంచే భయంభ్రాంతులకు గురిచేస్తునానని అన్నారు. వచ్చే ఎన్నికల్లో గెలవలేక ఇప్పటి నుంచే ప్రతిపక్ష నేతల్ని బెదిరిస్తున్నారని ధ్వజమెత్తారు.



# సీఎం రిలీఫ్ ఫండ్ కింద బోటు యజమానికి రూ.25లక్షలు సాయం


## కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లా

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త :** సీఎం రిలీఫ్ ఫండ్ కింద బోటు యజమానికి రూ.25లక్షలు సాయంను జిల్లా కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లా అందజేశారు. కాకినాడకు చెందిన కాటాడి రామకృష్ణ పరమహంస డిసెంబర్ 1వ తేదీన వేటకు వెళ్ళి తిరిగి వస్తున్న సమయంలో భైరవపాలెం వద్ద ప్రమాదవశాత్తు బోటు దగ్ధమై మునిగిపోయిన ఘటనలో తీవ్రంగా నష్టపోయిన బోటు యజమానికి సీఎం రిలీఫ్ ఫండ్ కింద శనివారం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లా, శాసనమండలి సభ్యురాలు కర్రి పద్మశ్రీ, కాకినాడ సిటీ శాసనసభ్యులు ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి చేతుల మీదుగా బోటు యజమానికి రూ. 25లక్షలు ఆర్థిక సహాయానికి సంబంధించిన ఉత్తర్వులను అందజేశారు.

# నీటిపారుదలకు రూ.28,024కోట్లు

## బిఆర్‌అంబేద్కర్ ప్రాణహితతోనే తెలంగాణ సస్యశ్యామలం

### కాళేశ్వరం వంటి నిరర్థక ప్రాజెక్టులతో ప్రజలపై భారం మోపం: ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క



**హైదరాబాద్, ఫిబ్రవరి 10,ప్రభాతవార్త:** కాళేశ్వరం ప్రాజెక్టు లాంటి నిరర్థకమైన ఆస్తులు పెం చుకుంటూ, వాటిని తెలంగాణ ప్రజలకు బారంగా చేయడం మా విధానం కాదని దుబారా వ్యయాన్ని తగ్గించుకొంటూ సాగునీటి మౌళిక వసతులు అభివృద్ధిచేసుకోవాలనే సంకల్పం 2024-25 ఆర్థికసంవత్సరం కోసం తెలంగాణ ప్రభుత్వం చట్టసభలో ప్రవేశపెట్టిన ఓట్‌ఆన్‌అకౌంట్ బడ్జెట్ స్పష్టం చేసింది. నీటిపారుదలకు 28024కోట్ల రూపాయలు ప్రతిపాదిస్తున్నామని ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ 2024-25 ప్రసంగంలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రకటించారు. బిఆర్ అంబెద్కర్ ప్రాణహిత చేవెళ్లను పూర్తి చేసి ఎగువ ప్రాంతాలైన ఆదిలాబాద్,ఇతర జిల్లాలకు సాగునీటి వసతి కల్పించి సస్యశ్యామలం చేయాలనేది ప్రధాన్యత అంశంగా బడ్జెట్‌లో తెలంగాణ ప్రభుత్వం పేర్కొంది. ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న నీటిపారుదల ప్రాజెక్టులలో తక్కువ ఖర్చుతో తొందరగా పూర్తి చేయగలిగే వాటిని నిర్మించి ఎక్కువ ఆయకట్టుకు నీరు ఇవ్వాలని ప్రభుత్వం యోచిస్తున్నది. అందులో భాగంగా ఎ ఎం ఆర్ శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్, మహాత్మాగాంధీ కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్, జవహర్ నెట్టంపాడు లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్,రాజీవ్ భీమా లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ కోయిల్‌సాగర్ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్, ఎస్ఆర్ఎస్పీ ఇందిరమ్మ వరద నీటి కాల్వ, జె చొక్కరావు దేవాదుల లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ కొమురంభీమ్, చిన్నకాళేశ్వరం వంటివి పూర్తి చేస్తామని బడ్జెట్‌లో పేర్కొన్నారు. కృష్ణాగోదావరి జలాల్లో తెలంగాణకు న్యాయంగా రావలసిన నీటి కేటాయింపుల కోసం ఎక్కడ కూడా రాజీపడకుండా పోరాటం చేసి,తెలంగాణ రైతుల ప్రయోజనాలు కాపాడడానికి ఎంత దూరం అయినా వెళ్ళడానికి ప్రభుత్వం సన్నద్ధమైంది. కాం ట్రాక్టర్ల కోసం ప్రాజెక్టులను నిర్మించే విధానం తెలంగాణకు ఇప్పటి వరకు శాపంగా మారింది. లక్షల కోట్ల రూపాయల ఖర్చులో అవినీతి తేల్చాల్సిన బాధ్యత కొత్తగా ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వంపై పడింది. ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం కొత్త ప్రభుత్వం కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం,సుందిళ్ళ బ్యారేజి నిర్మాణంలో జరిగిన నాణ్యతా లోపం అవినీతి కార్యక్రమాలు అనాలోచిత విధానాల అవకతవకలపై విచారణ జరిపిస్తామని బడ్జెట్ ప్రసంగంలో భట్టి కార్యాచరణను వివరించారు. ఈ ప్రాజెక్టులను నీటిపారుదల రంగం నిపుణుల సూచనలు పట్టించుకోకుండా మేధావుల సూచనలు సలహాలు పాటించకుండా మనకు తెలిసిందే వేదం అన్నరీతిలో గత ప్రభుత్వం వ్యవహరించడం వల్లే తెలంగాణ సమాజంకు శాపంగా పరిభ్రమించిందని విక్రమార్క ఆవేదన చెందారు. ఒంటెద్దు పోకడ కారణంగా సాగునీటి రంగం ఆర్థిక రంగం అతలాకుతలం అయింది పదేళ్ళ కాలంలో సాగునీటి రంగంలో అద్భుతాలు సాధించవచ్చు కానీ తప్పుడు విధానాల ఆచరించడంతో లక్షల కోట్లు నిదులు దుర్వినియోగమైనాయి. నీళ్ళు,నిధులు.నియమకాల కోసం ప్రత్యేక రాష్ట్రం ఉద్యమం చేసి సాధించిన తెలంగాణలో గత పదేళ్ళలో సాగునీటిరంగం అబివృద్దిచేయాల్సి నంతగా చేయకపోగా కాళేశ్వరం వంటి నిరర్థక కట్టడం తెలంగాణ సమాజం గుండెలపై కుంపటిలా మోపారు. పచ్చని పైర్లతో కళకళలాడాల్సిన తెలంగాణ నేటికి ఏ మార్పు రాలేదు. కఠోరవాస్తవం ఏమంటే ఆ తప్పిదాలు ప్రగతికి అవరోధంగా మారిందని భట్టి ప్రసంగంలో తెలిపారు. మూసినది రివర్ ఫ్రంట్‌ను వెయ్యి కోట్ల రూపాయలతో అభివృద్ధి పరిచి పర్యాటకం, ఉపాధికల్పన అభివృద్దిచేయాలని సంకల్పించామని అన్నారు.

# 14న మల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం పున:ప్రారంభం

## - త్వరితగతిన శ్రీ మల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం పనులు



దాతలకు దుర్గమ్మ చిత్రపటం అందజేస్తున్న దృశ్యం

**ఇంద్రకీలాద్రి, ఫిబ్రవరి 10, ప్రభాత'వార్త' :** దుర్గమ్మ ఆలయంలో వేంచేసి యున్న శ్రీ మల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం పున:నిర్మాణం ఈనెల 14నుండి 18 వరకు నిర్వహించనున్నామని ఆలయ ఇఒ కెఎస్ రామారావు ఒక ప్రకటనలో తెలిపారు. ధ్వజస్థంబ ప్రతిష్ట, స్వర్ణ శిఖర ప్రాణ ప్రతిష్ట, కుంభాభిషేకం తదితర కార్యక్రమాలు జరుగుతాయన్నారు. ఈ సందర్భంగా జరుగుతున్న పున:నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆలయ చైర్మన్ కర్నాటి రాంబాబు అధికారులను ఆదేశించారు. శనివారం చైర్మన్ ఆలయ పుననిర్మాణానికి సహకరిస్తున్న దాత నరసింగారావు, ఆలయ ఇంజనీరింగ్ సిబ్బందితో కలిసి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ఆలయ అధికారులకు త్వరగా పూర్తి చేయేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలిచ్చారు.

**- నిత్యాన్నదానానికి విరాళాలు:** దుర్గమ్మ ఆలయంలో నిర్వహించే నిత్యాన్నదాన పథకానికి శనివారం పలువురు దాతలు విరాళాలు అందజేశారు. విజయవాడకు చెందిన బోయపాటి వీక్ష పేరిట అన్నదానం జరపటానికి వి రఘురామారావు, కుటుంబ సభ్యులు రు.1లక్ష 116లను విరాళంగా అందించారు. అలాగే కొండపల్లికి చెందిన శరత్ కేశనం, కుటుంబ సభ్యులు రు.1లక్ష 116లను విరాళంగా అందించారు. విజయవాడ కృష్ణలంకకు చెందిన పోరంకి కోటమరాజు, కుటుంబ సభ్యులు రు.1లక్ష 1వెయ్యి 116లను విరాళంగా ఆలయ అధికారులకు అందజేశారు. దాతలకు ఆలయ అధికారులు దుర్గమ్మ దర్శనం ఏర్పాట్లు చేశారు. తదుపరి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలు అందించారు. వేదపండితులు ఆశీర్వచనాలు అందించారు.

# హిందూ మత ప్రతిష్టను దిగజార్చుతున్న వైఎస్సార్సీ పాలన

## -రాష్ట్ర టిడిపి బ్రాహ్మణ సాధికార సమితి

**అమరావతి, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త ప్రతినిధి:** వైకాపా పాలనలో హిందువుల ప్రతిష్టను దిగజార్చుతున్నారని, ఒకవైపు దేవాలయాలు ధ్వంసం చేస్తూ మరోవైపు భక్తుల మనోభావాలను దెబ్బతీస్తున్నారని రాష్ట్ర టిడిపి బ్రాహ్మణ సాధికర సమితి కన్వీనర్ బుచ్చి రాంప్రసాద్ ఆరోపించారు. శ్రీశైలం ప్రసాదంలో ఎముక పడిన ఘటన జరిగి 24 గంటలు గడుస్తున్నా.ఇంతవరకు చర్యలు లేవన్నారు. గతంలో టిటిడిలో ఎన్నో అపరాధాలు జరిగాయనానరు.. ఇపుడు శ్రీశైలం ప్రసాదంలో ఎముక పడిందన్నారు. ఇన్ని ఘటనలు జరుగుతున్నా దేవాదాయ శాక ఎందుకు పట్టించుకోవటం లేదని ప్రశ్నించారు.. ప్రముఖ దేవాలయాల్లో అన్యమత ప్రచారం జరుగుతున్నా చర్యలు తీసుకోకుండా ఉదాశీనంగా వ్యవహరిస్తున్నారని అన్నారు.. సలహాదారులకు క్రమం తప్పకుండా జీతాల రూపంలో వందలకోట్లు దోచిపెడుతున్న ప్రభుత్వం. దేవాలయాల నిర్వహాణకు , అర్చకుల వేతలనాలకు నిధులు ఇవ్వకపోవటం దుర్మార్గం అని విమర్శించారు. తిరుమల, శ్రీశైలం, విజయవాడ కనకదుర్గమ్మ ఆలయాల ప్రతిష్టను దిగజార్చేలా జగన్ ప్రభుత్వం వ్యవహరిస్తోందని అనానరు.

# ఫామ్-7తో టిడిపి సానుభూతిపరుల ఓట్లు తొలగిస్తున్నారు

## -రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి వర్ల రామయ్య లేఖ

**అమరావతి, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త** ప్రతినిధి: ఫామ్7తో టిడిపి సానుభూతిపరుల ఓట్లను తొలగిస్తున్నారని పేర్కొంటూ టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య శనివారం రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారికి రెండు లేఖలు రాశారు.. పల్నాడుజిల్లా, ఈపూరు మండలంలోని ప్రతి గ్రామంలో వైకాపాకు చెందినవారు తప్పుడు ఫామ్7 పత్రాలు సమర్పించి దాదాపు246 టిడిపి సానుభూతిపరుల ఓట్లు తొలగించారని పేర్కొన్నారు. ఓట్లు తొలగించబడ్డవారికి ఆధార్, రేషన్ కార్డులు లేవని తప్పుడు సమాచారం ఇచ్చారన్నారు. ఓట్లుతొలగించబడ్డవారు వారివారి గ్రామాల్లో అనేక సంవత్సరాలపాటు జీవిస్తున్నవారేనని తెలిపారు.. వైకాపా నాయకులు బిఎల్ఓలపై ఒత్తిడి చేసి టిడిపి సానుభూతిపరుల ఓట్లు తొలగింపజేశారని తెలిపారు.

# త్వరలో రైతు రుణాల మాఫీ

**హైదరాబాద్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:** తెలంగాణలో రైతులు తీసుకున్న వ్యవసాయ రుణాలను త్వ రలో మాఫీ చేయనుంది. ఇందుకు అవసరమైన కసరత్తు ఇప్పటికే జరుగుతోంది. ఈ నేపథ్యంలోనే వ్యవసాయ రంగానికి 2024-25 మధ్యంతర బడ్జెట్‌లో రాష్ట్ర సర్కార్ 19,746 కోట్ల రూపాయలను కేటాయించింది. ఇది గత ఏడాది కంటే దాదాపు 7 వేల కోట్ల రూపాయల తక్కువ కావడం విశేషం. గత ప్రభుత్వం 2023-24 వార్షిక బడ్జెట్‌లో వ్యవసాయానికి 26,831 కోట్ల రూపాయలు కేటాయించింది. అలాగే రైతు బంధు నిజమైన అర్హులకే.

# గృహలక్ష్మికి రూ.2,418 కోట్లు

## ట్రాన్స్‌కో, డిస్కంలకు రూ.16,825 కోట్లు

## వ్యవసాయానికి 24 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్

## 2024-25 బడ్జెట్‌లో వెల్లడించిన తెలంగాణ సర్కార్

**హైదరాబాద్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:** తెలంగాణలో గృహ జ్యోతి పథకం కింద అర్హులైన కుటుంబాలకు 200 యూనిట్ల వరకూ ఉచిత విద్యుత్ నిమిత్తం 2024-25 ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌లో 2,418 కోట్ల రూపాయల మేర నిధులు కేటాయింపులు జరిపింది. అలాగే రాష్ట్రంలోని ట్రాన్స్‌కో, దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ, ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థలకు 16,825 కోట్ల రూపాయల మేర కేటాయింపులు జరిపింది. వ్యవసాయానికి 24 గంటల పాటు నాణ్యమైన ఉచిత విద్యుత్‌ను అందించేందుకు కట్టుబడి ఉన్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. కాగా తెల్ల రేషన్ కార్డు ఉన్న వారికి మాత్రమే ఈ పథకాన్ని అమలు చేయనుంది. అలాగే అద్దె ఇళ్లలో నివసించే వారికి కూడా ఉచిత విద్యుత్ సరఫరాను అమలు చేయసంకల్పించింది. అయితే పూర్తి స్థాయిలో ఉచిత విద్యుత్ పథకాన్ని అమలు చేస్తే దాదాపు 3,500 కోట్ల రూపాయల మేర వ్యయం అవుతుందని విద్యుత్ శాఖ అధికారులు అంచనా వేసి ఈ మేరకు గతంలోనే ప్రభుత్వానికి ప్రాతిపాదించారు. అయితే ఈ పథకాన్ని అమలు చేసేందుకుగాను తెల్లరేషన్ కార్డు, ఆధార్‌కార్డు, మొబైల్ నెంబరు అనుసంధానమైన కరెంటు కనెక్షన్లు ఉన్న ఇళ్లకు మాత్రమే ఉచిత విద్యుత్‌ను సరఫరా చేయాలని ప్రభుత్వం విధానపరమైన నిర్ణయం తీసుకుంది. ఇందుకు అనుగుణంగా వాటి వివరాలను విద్యుత్ శాఖ సిబ్బంది సేకరించే పనిలో ఉన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 1 నుండి 200 యూనిట్ల వరకూ ఉచితంగా విద్యుత్‌ను సరఫరా చేస్తే విద్యుత్ పంపిణీ సంస్థలపై 3,500 కోట్ల రూపాయల మేర భారం పడుతుందని అంచనా వేశాయి. ఈ సొమ్మును సబ్సిడీ కింద తెలంగాణ ప్రభుత్వం పంపిణీ సంస్థలకు చెల్లించాల్సి ఉంటుంది. ఇప్పటికే అధికారులు లెక్కకట్టారు. రాష్ట్రంలో 200 యూనిట్ల లోపు వినియోగించే వినియోగదా రులు ఎందరు? వారికి ఉచిత్ విద్యుత్ కోసం అయ్యే వ్యయం ఎంత అనే గణంకాలతో ప్రతిపాదనలను కూడా సిద్ధం చేశాయి. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రధానంగా తెల్ల రేషన్ కార్డు దారులకు ఈ 200 యూనిట్ల లోపు విద్యుత్ వినియోగానికి ఉచితంగా సరఫరా చేసేందుకు సిఫారసు చేశాయి. మరోపక్క ప్రజాపాలన కార్యక్రమంలో ఉచిత విద్యుత్ నిమిత్తం తెలంగాణ వ్యాప్తంగా 81,54,158 మంది నుండి దరఖాస్తులు వచ్చాయి. వీటిలో చాలా మంది రేషన్ కార్డు, ఆధార్, సెల్‌ఫోన్ నంబర్లను సక్రమంగా నమోదు చేసుకోలేదు. మొత్తంగా దరఖాస్తుదారుల్లో 10 లక్షల మందికి అసలు రేషన్ కార్డులేదని తేల్చారు. హైదరాబాద్ పరిధిలో 49.50 లక్షల విద్యుత్ కనెక్షన్లు ఉండగా, వీటిలో నెలకు 200 యూనిట్లు లోపు కరెంటు వినియోగించే కనెక్షన్లు 30 లక్షల వరకూ ఉన్నాయని అంచనా. కానీ 19.85 లక్షల మంది మాత్రమే ఉచిత కరెంటుకు దరఖాస్తు చేసుకోగా, వీటిలో 5 లక్షల దరఖాస్తుల్లో రేషన్ కార్డు లేవని తేలింది. దాదాపు 10 లక్షల మంది అసలు దరఖాస్తు చేసుకోలేని అధికారులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో ఉచిత విద్యుత్‌కు 2,418 కోట్ల రూపాయలు కేటాయించడం విశేషం.

# 7.30లక్షల కోట్లకు పెరిగిన రాష్ట్ర అప్పు

## ఈ యేడాది రూ. 59వేల కోట్లు

## తక్కువవుతున్న వ్యయాలు

## పెరుగుతున్న ద్రవ్యలోటు

## రాబడులకు, వ్యయాలకు మధ్య భారీ అంతరం

**హైదరాబాద్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త :** తెలంగాణ రాబడులను పెంచుకొని స్వీయ ఆర్థిక ప్రగతికి బాటలు వేసుకునే ప్రణాళికాబద్ధమైన లక్ష్యంతో రూపొందించిన తెలంగాణ కొత్త ప్రభుత్వ తొలి బడ్జెట్ సాదాసీదాగానే ఉన్నప్పటికీ అప్పులు, పన్నేతర రాబడులను ఎక్కువ మొత్తంలో నిర్దేశించుకున్నది. ఇప్పటికే రాష్ట్ర అప్పులు రూ. 6,71,757కోట్లకు చేరగా, తాజాగా మరో రూ. 59,625కోట్లను ఈ ఏడాది సమీకరించాలని బడ్జెట్‌లో పేర్కొంది. పన్నేతర రాబడులు రూ. 20,658కోట్లుగా లక్ష్యం పెట్టుకుంది. 2014 15లో అప్పు రూ. 72658కోట్లుకాగా, తాజాగా ఈ అప్పులు రూ. 6,71,757కోట్లకు చేరుకుంది. గడచిన తొమ్మిదేళ్లలో రూ. 5,99,099కోట్ల కొత్త అప్పులను గత ప్రభుత్వం చేసింది. రుణాలకు వడ్డీ చెల్లింపుల భారం రెవెన్యూ రాబడిలో 34 శాతంగా నమోదైంది. రెవెన్యూ రాబడిలో మరో 35శాతంపైగా ఉద్యోగుల వేతనాలు, పెన్షన్లకు ఖర్చవుతోంది. 2014 15నాటినుంచి బడ్జెట్ అంచనాలతో పోలిస్తే వాస్తవ వ్యయం 61.9శాతంకాగా, 2014 2023 మధ్య సగటు వ్యయం 82.3శాతానికి చేరింది. గత పదేళ్లలో రూ. 14,87,834కోట్లను ప్రతిపాదిస్తే ఇందులో వాస్తవంగా వ్యయం చేసింది. రూ. 12,24,877కోట్లే కావడం గమనార్హం. ఈ నేపథ్యంలో పెరుగుతున్న ఖర్చులకు ధీటుగా ఆదాయ వనరుల్లో వృద్ధిరేటు లేకపోవడంతో ద్రవ్యలోటు స్థిరంగా పెరుగుతూ వచ్చింది. దీని ప్రభావం తెలంగాణ ఆర్థిక వ్యవస్థపై పడటంతో అప్పులు తెచ్చుకోవాల్సిన దుస్థితి నెలకొంది. ఈ రుణాలు గడచిన పదేళ్లలో 24.5శాతంపైగా పెరిగాయి. బడ్జెట్ రుణాలకంటే బడ్జెటేతర రుణాలు పెరగడంతో కార్పొరేషన్లు చిక్కుల్లో పడ్డాయి. 2014 15లో మొత్తం రెవెన్యూ రాబడుల్లో రుణాల చెల్లింపుల భారం 14శాతం ఉండగా, గతేడాది ఇది 34శాతానికి పెరిగింది. బహిరంగ మార్కెట్ రుణాల వడ్డీరేటు 7.63శాతంకాగా, గ్యారెంటీ అప్పులకు వడ్డీ రేటు 8.93శాతంనుంచి 10.49 శాతంగా ఉంది. ఇక పెండింగ్ బిల్లుల చెల్లింపులు రూ. 40,154కోట్లు ఈ ప్రభుత్వానికి భారంగా మారాయి.

**వేతనాలు, పింఛన్లకే 40శాతం**

ఉద్యోగుల వేతనాలు, పింఛన్ల వాటా గణనీయంగా పెరుగుతోంది. వార్షిక వృద్ధిరేటు 17శాతంగా ఉండగా, 2014 15లో రూ. 17130కోట్లుగా ఉన్న మొత్తం గతేడాదికి రూ. 48,809కోట్లకు చేరింది. ఈ బడ్జెట్‌లో ఈ మొత్తం రూ. 52వేల కోట్లుగా ఉందని అంచనా. రాబడుల్లో ఇది 40శాతంగా నమోదవుతోంది.

**భారీగా పెరుగుతున్న ద్రవ్యలోటు**

గతప్రభుత్వ తీరుతో ద్రవ్యలోటు పెరుగుతోంది. మొత్తం రాబడులు, వ్యయాల మధ్య ఉండే తేడానే ద్రవ్య లోటుగా పేర్కొంటారు. ఈ ద్రవ్యలోటు 2014 15లో రూ. 9140కోట్లుగా ఉండగా, 2015-16లో రూ. 18,856కోట్లుగా, 2016-17కు రూ. 35, 281కోట్లకు చేరింది. తాజా ఓటాన్‌లో ఇది రూ. 53,337కోట్లకు చేరింది. రాబడులకు, వ్యయాలకు అంతరం తీవ్రమవుతోంది. దీంతో లోటు బడ్జెట్‌కు కారణమవుతోంది.

# రీజినల్ రింగ్‌రోడ్ భూసేకరణకు అవసరమైన నిధులు

## కలెక్టరేట్‌లు, ఎమ్మెల్యే కార్యాలయాలకు అధిక ప్రాధాన్యత

## మండల కేంద్రం నుంచి జిల్లా కేంద్రంకు డబుల్ లైన్ రోడ్

**హైదరాబాద్, ఫిబ్రవరి 10,ప్రభాతవార్త:** రాష్ట్ర అభివృద్ధికి కీలకమైన రీజినల్ రింగ్ రోడ్ నిర్మాణంకు భూసేకరణ కోసం అవసరమైన నిధులు కేటాయించి యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేయాలని నిర్ణయించామని ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ ప్రసంగంలో ఆర్థిక మంత్రి భట్టీ విక్రమార్క పేర్కొన్నారు. జిల్లాకేంద్రాలలో ఇంకా పూర్తి కాని కలెక్టరేట్ భవనాలను సత్వరమే పూర్తి చేస్తాం అని భట్టి సభకు వివరించారు. గ్రామాలకు రోడ్డు సౌకర్యం పెంచితే గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు కొత్త జవసత్వాలు అబ్బుతాయని ముఖ్యంగా గిరిజన ఆవాసాలకు రోడ్ కనెక్టివిటీని కల్పిస్తామని ఆయన తెలిపారు. నదులపై వాగులపై ఇప్పటి వరకు కనెక్టివిటీ లేని ప్రాంతాలను ఎంపిక చేసి నూతన బ్రిడ్జిల నిర్మాణం ద్వారా అనుసంధానం చేయనున్నారు.రహదారులు ప్రగతి సూచికలు అంటూ బడ్జెట్ ప్రతులలో పేర్కొన్నా ఎంత వరకు రోడ్లు బ్రిడ్జిల నిర్మాణంకు నిధులు కేటాయింపులు చేస్తారో పేర్కొనలేదు. రాష్ట్రంలోని ఐదు వందల పైచిలుకు మండల కేంద్రం నుంచి జిల్లా కేంద్రాలకు డబుల్‌లైన్ రోడ్ కనెక్టివిటీ అభివృద్ధి పరిచేందుకు తెలంగాణ ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉన్నట్లు బడ్జెట్ ప్రసంగంలో భట్టి విక్రమార్క తెలిపారు.

# నియోజకవర్గంకు 3,500 ఇందిరమ్మ ఇళ్లు

## రూ.7740కోట్లు కేటాయింపు

**హైదరాబాద్, ఫిబ్రవరి10,ప్రభాతవార్త :** ఇందిరమ్మ ఇళ్ళను నియోజకవర్గానికి 3500 చొప్పున నిర్మించి పేదవారికి 2024-25 ఆర్థిక సంవవత్సరం నివాస సౌకర్యం కల్పించాలని నిర్ణయించామని తెలంగాణ ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ ప్రసంగంలో ఉపముఖ్యమంత్రి భట్టీవిక్రమార్క పేర్కొన్నారు. ఈ పథకానికి బడ్జెట్‌లో 7,740 కోట్ల రూపాయలు ప్రతిపాదించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైననాటి నుంచి పేదలకు పక్కా ఇళ్ళు కట్టించే ప్రభుత్వ పథకం గత పాలకుల హస్వదృష్టికారణంగా అటుకెక్కింది. బాన్సువాడ నియోజకవర్గంలో మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి ఇబ్బడి ముబ్బడిగా డబుల్ బెడ్ రూమ్ ఇళ్లనిర్మాణంచేసి లబ్దిదారులకు పంపిణీ చేశారు. బోధన్ వంటి నియోజకవర్గంలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళునిర్మించినా లబ్దిదారులకు పంపిణీ చేయకుండా అలానే ఉంచేశారు. దశాబ్దకాలంగా కట్టిన ఇళ్ళు లబ్దిదారులకు పంపిణీ చేయకపోవడంతో అవిశిథిలావస్థకు చేరుకున్నాయి. గత ప్రభుత్వం అర్హులందరికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మిస్తామని చేసిన వాగ్ధానం గాలికి వదిలేసింది. తెలంగాణ ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకొని గత పదేళ్ళు కళ్ళుకాయలు కాచేలా ఎదురు చూశారు. ప్రజల అవసరాలను ఆశలను గత ప్రభుత్వం వలే అధికారం కోసం వాడుకోవద్దనే సంకల్పంతో కొత్తగా ఎన్నికైన ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ళను నియోజకవర్గంకు 3500 చొప్పున కట్టించి ఇవ్వాలని భావిస్తున్నది. ఇంటి స్థలం వుండి ఆర్థికంగా ఇళ్ళు కట్టుకునే స్థోమత లేనివారికి కూడా ఆర్థిక సహాయం చేయడానికి అవసరమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందిస్తున్నామని ఉపముఖ్యమంత్రి భట్టి వక్రమార్క తెలిపారు. ఇంటి నిర్మాణంకు ఐదు లక్షల నగదు సాహాయం ఇంటి స్థలం ఉన్నవారికి ఇవ్వాలని నిర్ణయించామని బడ్జెట్ ప్రసంగంలో భట్టీ వివరించారు,. ప్రధానమంత్రి ఆవాస్ యోజనపథకం కింద నిధులను గత ప్రభుత్వం ఉపయోగించుకోలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.కేంద్రం నుంచి అత్యధిక నిధులు రాబట్టి వాటిని తెలంగాణ ప్రజలకు మరింత లబ్ది చేకూర్చేలా వినియోగించేలా శనివారం ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌ను వండివార్చినారు.

# తెలంగాణ ఆర్థిక వృద్ధిరేటు 14.7 నుంచి 11.3% తగ్గుదల

## ద్రవ్యోల్బణంలో దేశంలో 5వ స్థానం

## వ్యవసాయ రంగంలో క్షీణత

## ద్వితీయ రంగాల్లో కొంత మెరుగుదల

**హైదరాబాద్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త :** 2024 25 వార్షిక బడ్జెట్ పద్దు అనేక విశిష్టతలను సొంతం చేసుకుంది. దేశంలో ఏ ప్రభుత్వం కూడా తన బడ్జెట్‌ను అంతక్రితం బడ్జెట్ సైజ్ కంటే అనివార్యంగా తగ్గించలేదు. కోవిడ్ సమయంలోనూ కొంత తగ్గినా చరిత్రలో ఇటువంటి వైఖరి పునరావృత్తం కాలేదు. కానీ తొలిసారిగా కాంగ్రెస్ ప్రభుత్వం తామెందుకు ఓటాన్‌కు వెళ్లింది విపులంగా పేర్కొంది. ఆర్థిక వృద్ధి14.7 శాతంనుంచి 11.3శాతంగా తగ్గింది. తెలంగాణ ఆర్థిక వృద్ధిరేటు స్థిరమైన ధరలలో 7.5శాతం నుంచి తగ్గి 6.5శాతానికి పడిపోయింది. దేశ స్థాయిలో ఈ వృద్ధి 0.1 శాతం ఎక్కువగా ఉంది. అధిక ద్రవ్యోల్బణం ఉన్న రాష్ట్రాలలో తెలంగాణ 5వ స్థానంలో నిల్చింది. తెలంగాణ ఆర్థిక వ్యవస్థ వివిధ రంగాలలో భిన్నమైన పనితీరును కనబర్చింది. ప్రాథమిక రంగాలైన వ్యవసాయం భారీగా క్షీణించింది. ఈ రంగంద్వారా వచ్చే స్థూల విలువ రూ. 49,059కోట్లనుంచి రూ. 45723కోట్లకు తగ్గుదల నమోదైంది. దీంతో మైనస్ 6.8శాతం తగుద్దల నమోదు చేసుకుంది. ద్వితీయ రంగాలు కూడా వృద్ధిరేటులో తగ్గుదల దిశగా పయనించాయి. విద్యుత్,గ్యాస్, నీటి సరఫరా, వాణిజ్యం, మరమ్మతు సేవలు, హోటళ్లు, రెస్టారెంట్లు, రైల్వేలు, రవాణా రంగాలలో గణనీయమైన తగ్గుదల నమోదు చేసుకుందని పేర్కొంది. కాగా, తయారీ రంగం కొంత పురోగతి సాధించింది, గతేడాది 1.3శాతం వృద్ధిరేటుకంటే మరో 5.9 శాతం వృద్ధి చెందింది. రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాలు, మైనింగ్, క్వారీ వంటి రంగాలు వృద్ధిరేటు సాకారం చేసుకున్నాయి.

**తలసరి...** తెలంగాణ తలసరి ఆదాయం కూడా వృద్ధిరేటులో క్షీణత నమోదు చేసుకుంది. గడచిన పదేళ్లుగా భారీ వృద్ధిరేటు దేశంలో నెంబర్ 1 చెప్పుకున్న తలసరి ఆదాయంలో కొంత వెనుకంజ నమోదైంది.2023-24లో రూ 3,43,297గా అంచనా వేయగా, గతేడాది తలసరి రూ. 3,09,912గా ఉన్నప్పటికీ వృద్ధిరేటులో ప్రతికూలత ఎదురైంది.

**ఓటాన్ ఎందుకంటే:** కాంగ్రెస్ ప్రభుత్వం తొలుత ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ప్రవేశపెట్టేందుకు అయిష్టత వ్యక్తం చేసినప్పటికీ కేంద్ర ఓటాన్ నేపథ్యంలో తప్పలేదని ప్రకటించింది. నిధుల సమీకరణపై స్పష్టమైనఅవగాహన ఉందని పేర్కొంది. తెలంగాణ సమగ్రాభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం నిధుల కేటాయింపులకు ప్రాధాన్యత నిచ్చింది. అప్పులు సవాలుగా మారాయని గుర్తించింది.

# విద్యారంగానికి పెరిగిన బడ్జెట్ కేటాయింపులు

## రూ. 2వేల కోట్లకుపైగా పెంపు, తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ఏర్పాటుకు రూ. 500కోట్లు కేటాయింపు

**హైదరాబాద్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో శనివారం ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో విద్యారంగానికి గత బడ్జెట్ కంటే ఎక్కువ నిధులు కేటాయించింది. గత బడ్జెట్ కంటే 1.5 శాతం కేటాయింపులు ఎక్కువగా కేటాయించారు. గత ఏడాది 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి విద్యాశాఖకు రూ.19,580 కోట్లను కేటాయించారు. అయితే రాబోయే ఏడాది 2024-25 ఆర్థిక సంవత్సరానికి మొత్తం విద్యారంగానికి రూ. 21,389 కోట్లను కేటాయించారు. ఇది మొత్తం బడ్జెట్ రూ. 2,75,891 కోట్లలో 7.75 శాతంగా ఉంది. గతేడాది మొత్తం బడ్జెట్‌లో 6.5 శాతం నిధులను కేటాయించగా..ఈ ఏడాది అదనంగా 1.25 శాతం నిధులను ఎక్కవగా కేటాయించారు. గత ఏడాది పాఠశాల విద్యకు రూ. 16,092 కోట్లను కేటాయించగా ఈ ఏడాది రూ. 17,931 కోట్లను కేటాయించారు. ఉన్నత విద్యాకు గత ఏడాది రూ.3001 కోట్లను కేటాయించగా.. ఈ ఏడాది రూ. 2959.10కోట్లను కేటాయించారు. సాంకేతిక విద్యాకు గత ఏడాది రూ. 487 కోట్లను కేటాయించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నేపథ్యంలో ఈ ఏడాది రాష్ట్రంలో తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఇందుకోసం ప్రత్యేకంగా రూ. 500 కోట్లను కేటాయించింది.

**విద్యారంగానికి కేటాయింపుల పెంపుపై సంఘాల హర్షం**

తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగానికి బడ్జెట్‌లో నిధుల కేటాయింపు గత ఏడాది కంటే ఈ ఏడాది పెంచిన నేపథ్యంలో ఉపాధ్యాయ సంఘాలు హర్షం ప్రకటించాయి. విద్యారంగానికి కేటాయింపులు పెంచి ప్రాధాన్యత పెంచారని టీఎస్ యూపీఎఫ్ హర్షం వ్యక్తం చేస్తూ.. కేటాయింపులు పెంచడాన్ని ఆహ్వానిస్తున్నట్టు ప్రకటనలో పేర్కొన్నారు. విద్యరంగానికి నిధుల కేటాయింపుల్లో గతం కంటే పెంచినందుకు టీఆర్‌టీఎఫ్ హర్షం ప్రకటించింది.



శనివారం అసెంబ్లీలో బడ్జెట్ ప్రతాలను పరిశీలిస్తున్న మాజీ మంత్రి హరీష్‌రావు తదితరులు

# పరిశ్రమల శాఖకు రూ.2,543కోట్లు

**హైదరాబాద్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:** పారిశ్రామిక అభివృద్ధి ఒకే చోట కేంద్రీకృతం కాకుండా రాష్ట్ర నలమూలలు అభివృద్ధి చెందడానికి ఫార్మా క్లస్టర్లను ఏర్పాటు చేయనున్నట్లు ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క వెల్లడించారు. డ్రైపోర్టు వల్ల సరుకు రవాణా ఖర్చులు తగ్గించేందుకు మన ఉత్పత్తులను సలభంగా ఎగుమతి చేసుకునే సౌకర్యం మన రాష్ట్ర పారిశ్రామిక రంగానికి అందంచబోతున్నామని అందులో భాగంగానే పరిశ్రమల శాఖకు రూ.2543కోట్లు కేటాయించినట్లు తెలిపారు. ప్రభుత్వం తరుపున రెండు లెదర్ పార్కులను ఏర్పాటు చేయబోతున్నామని తెలిపారు. ఇటీవల పారిశ్రామికవేత్తలతో వరుస సమావేశాలు నిర్వహించామని, మన రాష్ట్రానికి రూ.40వేల కోట్ల రూపాయలకుపైగా పెట్టుబడులు రానున్నాయని తెలిపారు.

# వైద్య, ఆరోగ్య శాఖకు రూ. 11,500కోట్లు

## ఉస్మానియా ఆసుపత్రి నూతన భవన నిర్మాణం త్వరలో ప్రారంభం

**హైదరాబాద్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో ప్రజల ఆరోగ్య భద్రతకు ప్రాధాన్యం కల్పిస్తున్నట్టు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. వచ్చే ఏడాది 2024-25 ఆర్థిక సంవత్సరానికి వైద్య, ఆరోగ్య శాఖకు రూ. 11,500 కోట్లను కేటాయిస్తున్నట్టు రాష్ట్ర సర్కార్ బడ్జెట్‌లో కేటాయింపులు చేసింది. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించిన రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాని పెరిగిన వైద్య ఖర్చుల నేపథ్యంలో మరింత విస్తృత పరచడానికి రూ.5లక్షల నుంచి రూ. 10లక్షల వరకు ఉచిత వైద్యం పొందేలా చర్యలు తీసుకోనున్నట్టు ప్రకటించింది. తెలంగాణ రాష్ట్రంలో అసంపూర్తిగా ఉన్న సూపర్ స్పెషాలిటీ మరియు ఇతర ఆసుపత్రులు, మెడికల్ కాలేజీలు, నర్సింగ్ కాలేజీల నిర్మాణానికి కావలసిన నిధులను మంజూరు చేసి వాటిని త్వరలోనే పూర్తి చేయాలని నిర్ణయించింది. నిమ్స్‌లో వైద్యసేవలు విస్తృత పరిచేందుకుగానూ నిమ్స్ వైద్యశాల విస్తరణకు తగిన నిధులు కేటాయించనున్నట్టు ప్రభుత్వం ప్రకటించింది. అలాగే పాతబస్తీలోని చారిత్రాత్మక ఉస్మానియా ఆసుపత్రి నూతన భవన నిర్మాణాన్ని త్వరలోనే ప్రారంభించనున్నట్టు శనివారం ప్రవేశ పెట్టిన బడ్జెట్ సందర్భంగా ప్రభుత్వం ప్రకటించింది.

# ఐటి శాఖకు రూ.774కోట్లు

**హైదరాబాద్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:** హైదరాబాద్‌లోని ఐటి పరిశ్రమ రోజురోజుకు అభివృద్ధి చెందుతుని ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క అన్నారు. రాష్ట్ర సమగ్రాభివృద్ధి జరగాలంటే ఒక హైదరాబాద్ మాత్రమే సరిపోదని, ఇలాంటి అభివృద్ధి తెలంగాణ రాష్ట్రం నలుమూలలకు విస్తరించాలన్నారు. ఐటి ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాలకు విస్తరించేందుకు ప్రణాళికలు రచిస్తున్నామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రాంతాలలో ఐటి పరిశ్రమలు రావాలంటే పటిష్టమైన విధానం ఉండాలన్నారు. అందుకే అమెరికాలోని ఐటి సర్వ్ అనే సంస్థతో సంప్రదింపులు జరుపుతున్నాం అన్నారు. దీని వల్ల తెలంగాణ రాష్ట్ర ఐటి రంగంలో తిరుగులేని శక్తిగా మారుతుందనడంలో సందేహం లేదన్నారు. దేశ వ్యాప్తంగా అత్యంత పటిష్టమైన ఫైబర్‌నెట్ వర్క్ కనెక్షన్ ఉండే రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దుత్మామని అన్నారు. అందులో భాగంగానే ఐటి శాఖకు రూ.774కోట్లు కేటాయించినట్లు తెలిపారు.




# విండీస్ యంగ్‌స్టార్‌కు ఐపిఎల్ ఆఫర్!

**బ్రిస్బేన్:** గబ్బా వేదికగా ఆసీస్‌తోముగిసిన టెస్టులో రెండో ఇన్నింగ్స్‌లో ఏడు వికెట్లు తీసి 27 ఏళ్ల తర్వాత ఆసీస్ గడ్డపై విండీస్‌కు విజయం అందించిన యువ కిశోర్ షెమార్‌జోసెఫ్‌కు మరోక్రేజీ ఆఫర్ వచినచంది. ఈ కరీబియన్ కుర్రాడికి ఐపిఎల్ 2024లో ఛాన్స్ వచినచంది. వచ్చేసీజన్‌లో కెఎల్ రాహుల్ సారథ్యంలోని లక్నో సూపర్‌జెయింట్స్‌కు ఆడుతున్నట్లు లక్నో జట్టు యాజమాన్యం ప్రకటించింది. ఇంగ్లండ్ పేసర్ మార్క్‌వుడ్ స్థానంలో షెమారును తీసుకుంది. ఇందుకుగాను ఎల్‌ఎస్జీ యాజమాన్యం ఆతడికి మూడు కోట్లు చెల్లించనున్నది. షెమర్‌కు ఇదే తొలి ఐపిఎల్‌కావడం గమనార్హం. షెమర్‌ను జట్టులోకి తీసుకున్న లక్నో వుడ్‌ను ఎందుకు రీప్లేస్‌చేస్తున్నారనేదిమాత్రం చెప్పలేదు. 2022 సీజన్‌లో వుడ్‌ను ఏడు కోట్లకు కొనుగోలుచేసిన లక్నో జట్టు గత సీజన్‌లోనూ ఆతడి సేవలు కోల్పోయింది. ఏడాది ఆరంభంలో కొన్ని మానయచ్‌లు ఆడిన వుడ్ తర్వాత గాయంతో ఇంగ్లండ్‌కువెళ్లిపోయాడు. గబ్బాటెస్టులో మిచెల్‌స్టార్క్‌వేసిన యార్కర్‌కు కాలికి గాయమైనా నొప్పితోనే బౌలింగ్‌చేసి కంగారూలను పడగొట్టిన షెమర్‌ప్రస్తుతం వెస్టిండీస్‌లో ఉన్నాడు. గబ్బా మ్యాచ్ తర్వాత షెమర్‌కు ఆఫర్లు క్యూకడుతున్నాయి. ఇంటర్నేషనల్ లీగ్ టి20లో ఆతడు ఢిల్లీకి ఆడుతున్నాడు. పాకిస్థాన్ సూపర్‌లీగ్‌లోకూడా ఆతడికి ఆఫర్‌వచినచంది. వరుసలీగ్స్‌లో ఆడుతున్న షెమర్‌ఐపిఎల్‌లో ఏంమ్యాజిక్‌చేస్తాడో చూడాలి.

## సీఎస్కేతో ఎతిహాద్ ఎయిర్‌వేస్ టైఅప్




**చెన్నై:** చెన్నై సూపర్‌కింగ్స్‌కు కొత్త స్పాన్సర్‌సంస్థ వచ్చింది. ఎతిహాద్ ఎయిర్‌వేస్‌తో సీఎస్కే యాజమాన్యం ఒప్పందం కుదుర్చుకుంది. ఈమేరకు సీఎస్కే కెప్టెన్ ఎంఎస్‌ధోనీ ఏడోనెంబరు జెర్సీని ఫ్రాంచైజీ విడుదలచేసింది. ధోనీ ఇప్పటికే తన ప్రాక్టీస్‌ప్రారంభించాడు. గత ఏడాది సీజన్ తర్వాత మోకాలికి శస్త్రచికిత్స చేయించుకుని విశ్రాంతి తీసుకున్న సంగతి తెలిసిందే. ఐదుసార్లు సీఎస్కేను ఛాంపియన్‌గా నిలిపిన ధోనీ ముంబయి మాజీ కెప్టెన్ రోహిత్‌తో సమంగా నిలిచాడు. ఇప్పటికేధోనీ ప్రాక్టీస్‌నుప్రారంభించాడు. మరో నెలన్నరోజుల్లో ఐపిఎల్ 2024 కూడా ప్రారంభం కానున్నది. ఇప్పటికే వేలంప్రక్రియ అన్నీ ముగిసి జట్లతో ఆయా ఫ్రాంచైజీలు సన్నద్ధం అవుతున్నాయి.

# శ్రేయాస్ అయ్యర్‌ను వెంటాడుతున్న వైఫల్యాలు



**న్యూఢిల్లీ:** ఇంగ్లండ్‌తో మిగిలి ఉన్న మూడు టెస్ట్ మ్యాచ్‌లకు బిసిసిఐ 17 మంది సభునయలతోకూడిన జట్టునుప్రకటించింది. ఈ జట్టులో మిడిలార్డర్ బ్యాటర్ శ్రేయస్ అయ్యర్‌ను చేర్చకపోవడం చర్చనీయాంశంగా మారింది. వైజాగ్ టెస్టు సందర్భంలో మళ్లీ తనకు వెన్నునొప్పి బాధపెడుతున్నదని సెలక్టర్లకు అయ్యర్‌చెప్పినట్లు వార్తలువచ్చాయి. గాయం కారణంగానే అయ్యర్‌ను సెలక్టర్లు పక్కనపెట్టారని వినిపించినా అది నిజయం కాదట. టెస్టుల్లో అయ్యర్ వరుస వైఫల్యాలతో విసిగిపోయిన సెలక్టర్లు బిసిసిఐ ఎన్నిసార్లు చెప్పినా ఆతడిలో మార్పురాకపోవడంతో ఇంగ్లతండ్‌తో మిగిలిన మూడు టెస్టులకు వేటు వేసినట్లు తెలుస్తోంది. అంతేకాక ఇదే ఫామ్ కొనసాగిస్తే ఇకపై ఇండియాకు టెస్టుల్లో ఆడటంకూడా కష్టమేనని అయ్యర్‌కు తేల్చిచెప్పినట్లు తెలిసింది. బిసిసిఐ అధికారి ఒకరు మాట్లాడుతూ ఒకవేళ అయ్యర్‌కు గాయమైతే బిసిసిఐ మెడికల్ బులిటెన్ రిలీజ్‌చేస్తుందని ఆతడి గాయంపై అప్‌డేట్ ఇస్తుందని చెప్పారు. వైఫల్యం వల్లనే అయ్యర్‌పే వేటుపడిందని ఆయన అన్నారు. ఇంగ్లండ్ టెస్టుల్లో అయ్యర్ హైదరాబాద్ మ్యాచ్‌లో ఘోరంగా విఫలం అయానయడు. గడచిన రెండుటెస్టుల్లో ఆతడి స్కోర్లు అధ్వాన్నంగా ఉన్నాయి. ఇప్పటివరకూ భారత్ తరపున 14 టెస్టులు ఆడినన రశేయస్ 36.86 సగటుతో 811 పరుగులుసాధించాడు. ఇందులో ఒక్క సెంచరీ, ఐదు అర్ధసెంచరీలున్నాయి. గత 13 టెస్టు ఇన్నింగ్స్‌లలో అయ్యర్‌ప్రదర్శన దారుణంగా ఉంది. అయ్యర్‌కోసం సెలక్టర్లు అజింక్యా రహానేను డ్రాప్‌చేసి పదేపదేఛాన్స్‌లిచ్చినా కెకెఆర్‌సారథి మాత్రం వాటిని వినియోగించుకోలేక పోయాడని తెలుస్తోంది.

## ఇంగ్లండ్ సిరీస్‌లోమూడు టెస్టులకు టీమిండియా

**న్యూఢిల్లీ:** ఇంగ్లండ్‌తో ఐదు టెస్టుల సిరీస్‌లో మిగిలిన మూడు టెస్ట్‌మ్యాచ్‌లకు బిసిసిఐ సెలక్టర్లు జట్టునుప్రకటించారు. అనుకున్నట్లుగానే విరాట్‌కోహ్లీ సిరీస్ మొత్తానికి దూరం అయ్యాడు. గాయం కారణంగా రెండోటెస్టుకు దూరం అయిన కెఎల్‌రాహుల్, రవీంద్రజడేజాలు జట్టులోకి వచ్చారు. సిరాజ్‌కూడా మిగిలిన టెస్టులకు వచ్చేసాడు. కొత్తగా ఆకాశ్‌దీప్ టెస్టుల్లోకి ఎంపికయ్యాడు. రజత్‌సర్ఫరాజ్‌ఖాన్ తమ స్థానాలను నిలబెట్టుకున్నారు. గాయం కారణంగా శ్రేయస్‌ను ఎంపికచేయలేదు. ఇషాన్‌కిషన్,మహ్మద్‌షమీని పరిగణనలోనికి తీసుకోలేదు. రెండో టెస్టు స్క్వాడ్‌లో ఉన్న ఆవేశ్‌ఖాన్, సౌరభ్‌కుమార్‌ను సెలెక్టర్లు పక్కనపెట్టారు. ఐదు టెస్టుల సిరీస్‌లో ఇపుడు భారత్ ఇంగ్లండ్‌లు సమంగా ఉన్నాయి. వ్యక్తిగత కారణాలతో టెస్టుసిరీస్‌కు దూరం అయిన కోహ్లీనిర్ణయాన్ని గౌరవిసానతమని బిసిసిఐ ప్రకటించింది. కెఎల్‌రాహుల్,జడేజాలపరంగా తొందరపాటు నిర్ణయాలు తీసుకోలేమని అన్నారు. మూడో టెస్టునాటికి ఫిట్‌నెస్ క్లియరెన్స్ వస్తేనే ఇద్దరిని తుదిజట్టులోఆడించే ఛాన్స్ ఉంటుందని తెలిపింది. బిసిసిఐ వైద్యబృందం నివేదికలు రావాలని చెప్పింది. మూడోటెస్ట్‌మ్యాచ్ రాజ్‌కోట్ వేదికగా 15నుంచి ప్రారంభం అవుతుంది. నాలుగో టెస్టు ఫినరబవరి 23నుంచి రాంచీలెఓ జరగుతుంది. ఐదోమ్యాచ్ మార్చి ఏడున ధర్మశాలలో మొదలవుతుంది. ఇక జట్టుపరంగాచూస్తే కెప్టెన్‌గా రోహిత్‌శర్మ, వైస్‌గా జస్‌ప్రీత్‌బుమ్రా, యశస్విజైస్వాల్, శుభమన్‌గిల్, కెఎల్‌రాహుల్, రజత్‌పటీదార్, సర్ఫరాజ్‌ఖాన్, ధ్రువ్ జురేల్, కెఎస్‌భరత్,రవిచంద్రన్ అశ్విన్, రవీంద్రజడేజా, అక్షర్‌పటేల్, వాషింగ్టన్‌సుందర్, కుల్దీప్‌యాదవ్, సిరాజ్, ముకేష్‌కుమార్, ఆకాశ్‌దీప్‌లుంటారు.





# యశస్వితోనే ఇంగ్లండ్‌కు డేంజర్

### మాజీ కెప్టెన్ మైఖేల్ వాన్

**న్యూఢిల్లీ:** భారతయువ ఓపెనర్ యశస్విజైస్వాల్‌పై ఇంగ్లండ్ మాజీ కెప్టెన్‌మైఖేల్ వాన్‌ప్రశంసలు కురిపించాడు. భారత్‌లోజరుగుతున్న టెస్టు సిరీస్‌లో ఇంగ్లండ్‌కు జైస్వాల్‌నుంచేప్రమాదం పొంచి ఉందని అన్నాడు. గత ఏడాది ఐపిఎల్ సందర్భంగా ఆతడితో మాట్లాడిన విషయాలు గుర్తుచేసుకున్నాడు. యశస్వితో ఇంగ్లండ్‌కు సమస్య అని చెపుతాను ఆతడినినేను ముంబయిలో కలిసిన మరుసటిరోజు ఐపిఎల్‌లో సెంచరీ సాధించాడు. అద్భుతమైన ఆటగాడు. ప్రపంచంలో అత్యుత్తమ జట్టుపై ఇపుడు డబుల్ సెంచరీ సాధించాడు అని వాన్ అన్నాడు. గత ఏడాది వెస్టిండీస్ గడ్డపై అరంగేట్రమ్యాచ్‌లోసెంచరీ సాధించిన జైస్వాల్ భారత్‌లోనూ అదేజోరు కొనసాగించాడు. ఈనెల 3న జరిగిన రెండో టెస్టులో డబుల్‌సెంచరీచేసి ఈఫీట్‌సాధించిన మూడో అతిచిన్న వయసున్న భారతీయుడిగా నిలిచాడు. బానయటర్లు అందరూ విఫలం అయినా ఇంగ్లండ్ బౌలర్లను తట్టుకుని జైస్వాల్ 19 ఫోర్లు, ఏడు సిక్సర్లతో 209 పరుగులుచేసాడు. మొదటి టెస్టు తొలి ఇన్నింగ్స్‌లోనూ 80 పరుగులుచేసిన జైస్వాల్ నాలుగు ఇన్నింగ్స్‌లోకలిపి 80 సగటుతో 321 పరుగులుసాధించాడు.

### భారత్ వేదికగా నిర్వహణకు

# ప్రత్యేక కారణాలేమీ లేవు

### విమర్శలకు చెక్‌పెట్టిన బిసిసిఐ మాజీ బాస్


**న్యూఢిల్లీ:** అండర్19 ప్రపంచకప్‌ను భారత్ వేదికగా నిర్వహించకపోవడానికిప్రత్యేక కారణాలు ఏమీ లేవని, ఇతర మెగా టోర్నీలన్నీ ఇక్కడ జరిగాయని, నాలుగేళ్లకోసారి వచ్చే సీనియర్ వరల్డ్‌కప్‌లకంటే అండర్19 కప్ జరగకపోతే నష్టమేమిటన్నది అంతుబట్టడంలేదని మాజీ బిసిసిఐచీఫ్ సౌరభ్ గంగూలీ అన్నాడు. మనదేశం కాకపోతే వేరేదేశాలకు నిర్వహించే ఛాన్స్ వస్తోందని, అపుడు క్రికెట్ విస్తరించేందుకు వీలుంటుందని, చాలా మంది ఈటోర్నీని నిర్వహించడం వల్ల బిసిసిఐకి ఆదాయం రాదనే కోణంలో విమర్శలుచేస్తున్నారని, సీనియర్‌జట్లు పాల్గొనే వరల్డ్‌కప్‌లవల్లకూడా కొన్నిసార్లు ఆదాయం ఉండదని, ఆలాగని నిర్వహించకుండా ఉండలేదని గుర్తుచేసారు. భవిష్యత్తులో తప్పకుండా అండర్19 ప్రపంచకప్ భారత్‌లోజరుగుతుందని భావిస్తున్నట్లు గంగూలీ చెప్పాడు. ప్రస్తుతం బెనోనిలో జరుగుతున్న అండర్19 ప్రపంచకప్ ఫైనల్‌కు చేరింది. భారత్ ఆస్ట్రేలియా జట్లమధ్య దక్షిణాఫ్రికాలోని బెనోని వేదికగా మ్యాచ్ జరుగుతుంది. అండర్19లో భారత్‌ఇప్పటివరకూ ఐదుసార్లు విజేతగా వచ్చింది. మహ్మద్‌కైఫ్ నాయకత్వంలో 2000వ ఎడిషన్ చాంపియన్‌గా వచ్చింది. 2008లో విరాట్‌కోహ్లీ, 2012లో ఉన్ముక్త్‌చంద్, 2018లో పృథ్వీషా, 2022లో యశ్‌ధుల్‌భారత్‌కు కప్ అందించారు. ఇపుడు డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగిన టీమిండియా ఫైనల్‌కు చేరింది.

# వాణిజ్యం

# యేడాదిలో 60 కంపెనీలకు రెట్టింపయిన నికరలాభాలు


### ఆర్థిక స్థిరత్వంతో 'బై' రేటింగ్ ఇచ్చిన ఈక్విటీస్

**ముంబై, ఫిబ్రవరి 10:** స్టాక్ ఎక్ఛేంజీల్లో జాబితా అయిన కనీసం 60సంస్థలు వరుసగా నాలుగు త్రైమాసికాల పాటు లాభాలను పెంచుకోగలిగాయి. మూడో త్రైమాసికంలో కూడా ఈ కంపెనీల లాభాలు ఆశాజనకంగా మెరుగయ్యాయి. విభిన్న రంగాలు అంటే ఫైనాన్స్, రైల్వేలు, ఐటి రంగాలకు చెందిన కంపెనీలు ఈజాబితాలో అధికలాభాలు పొందినవాటిలో ఉన్నాయి. దీనితో మార్కెట్‌నిపుణులు జొమాటో, టిటాఘర్ రైల్, ఐసిఐసిఐబ్యాంకు వంటి షేర్ల పట్ల సానుకూలంగా ఉన్నారు.డిసెంబరు త్రైమాసికం ఈ ఏడాదిలో ఈ కంపెనీలకు మంచి లాభాలను తీసుకువచ్చింది. అందువల్లనే ఈ 60 కంపెనీల లాభాలు భారీస్థాయిలో నమోదయినట్లు ఆర్థికరంగ నిపుణులు చెపుతున్నారు. ఫైనాన్స్, ఆయిల్ అండ్ గ్యాస్, రైల్వేలు, ఐటి, ఫార్మా, సిమెంట్, ఫుడ్ డెలివరీ, టెక్స్‌టైల్స్‌రంగాలకు చెందిన షేర్లు వేగంగా పెరుగుతూ వచ్చాయి. ఈ జాబితాలో ఐసిఐసిఐబ్యాంకు మరింత దూసుకు పోతోంది. కంపెనీ నికరలాభాలు 11,052.60 కోట్లుగా నమోదయ్యాయి. ప్రైవేటురంగంలోని ఈ బ్యాంకు అంతకుముందు త్రైమాసికంలో 10,896.13కోట్లుగా నమోదుచేసింది. అదే గత ఏడాది ఇదే త్రైమాసికంలో 8792 కోట్లుగా ఆర్జించింది. జులియస్‌బేర్ ఈక్విటీరీసెర్చి కంపెనీ ఐసిఐసిఐబ్యాంకు లాభాలు ఆర్థిక పరిపుష్టి దృష్ట్యా టార్గెట్‌ప్రైస్‌ను 1240గా నిర్ణయించింది. అంతకు ముందు 1180 మాత్రమే ఉంది. బ్యాంకు నిరంతరం ఆర్థికపరిపుష్టితో కొనసాగుతున్నట్లు జులియస్ ఈక్విటీ అంచనావేసింది. ఇక బజాజ్ ఫైనాన్స్, యూనియన్ బ్యాంకు, ఇండస్ ఇండ్ బ్యాంకు, ఇండియన్ బ్యాంకు, బజాజ్ హోల్డింగ్స్ అండ్ ఇన్వెస్ట్‌మెంట్, ఐడిబిఐబ్యాంకు, బ్యాంక్‌ఆఫ్‌మహారాష్ట్ర, ఎల్‌అండ్‌టిఫైనాన్స్ హోల్డింగ్స్, మణప్పురం ఫైనాన్స్, ఐఐఎఫ్‌ఎల్ ఫైనాన్స్, కరూర్ వైశ్యాబ్యాంకు, ఫైవ్‌స్టార్ బిజినెస్ ఫైనాన్స్, ఈక్విటాస్ స్మాల్‌ఫైనాన్స్ బ్యాంకు, ఆప్టస్ వాల్యూ హౌసింగ్‌ఫైనాన్స్ ఇండియా సంస్థలు నికరలాభాల్లో పెరుగుదలను నమోదుచేసాయి. ఇవన్నీ కూడా గత నాలుగు త్రైమాసికాలుగా లాభాల్లోనే కొనసాగుతున్నాయి. ఫైవ్‌స్టార్ బిజినెస్ ఫైనాన్స్ మూడో త్రైమాసికంలో నిర్వహణ పనితీరు ఆరోగ్యకరంగా ఉంది. ఇతర కంపెనీలతో పోలిస్తే కంపెనీ ఆర్థికస్థిరత్వంతో ఉందని, రిటర్నుల తీరు కూడా మరింతగా మెరుగుపడిందని సిస్టెమాటిక్స్ ఇన్‌స్టిట్యూషనల్ ఈక్విటీస్ అంచనావేసింది. ఫైవ్‌స్టార్ బిజినెస్ సుమారుగా 44శాతం వార్షికవృద్ధిని నమోదుచేస్తూ నికరలాభం 216.76కోట్లు ఆర్జించింది. అలాగే ఎల్‌అండ్‌టి మైండ్‌ట్రీ కూడా స్థిరమైన వృద్ధితో ఉంది. రెల్‌అండ్‌టి టెక్నాలజీ సర్వీసెస్, కెపిఐటి టెక్నాలజీస్‌కు సమాంతరంగా వృద్ధి నమోదుచేస్తోంది. నికర లాభాలు 1168.90కోట్లుగా మూడవత్రైమాసికంలో ఆర్జించింది. ఇక హెల్త్ కేర్ రంగంలో లూపిన్, ఫైనాన్స్ పరంగా ఐఐఎఫ్‌ఎల్‌ఫైనాన్స్, జెకెసిమెంట్, బిర్లా సాఫ్ట్, పిసిబిఎల్, జొమాటో, స్పందనస్ఫూర్తి ఫైనాన్షియల్, ఫ్యూజన్ మైక్రో ఫైనాన్స్, హిమాద్రి స్పెషాలిటీ కెమికల్, ఎలెకాన్ ఇంజినీరింగ్‌కంపెనీ, కంప్యూటర్ ఏజ్‌మేనేజ్‌మెంట్ సేవలు, యాక్షన్ కన్‌స్ట్రక్షన్‌ఎక్విప్‌మెంట్‌కంపెనీ, సిఎంఎస్ ఇన్ఫోసిస్టమ్స్, వంటివి చెప్పుకోదగిన వృద్ధితో పని చేస్తున్నాయి.



# చిప్‌ల కోసం 7 లక్షల కోట్ల నిధుల వేట

**వాషింగ్టన్, ఫిబ్రవరి 10:** గ్లోబల్ సెమీ కండక్టర్ పరిశ్రమను పునర్నిర్మించడానికి ఓపెన్‌ఏఐ చీఫ్ సామ్ ఆల్ట్‌మాన్ లక్షల కోట్ల డాలర్ల నిధులను సేకరించే పనిలో ఉన్నారు. దీని కోసం తాజాగా యుఎఇ ప్రభుత్వం, ఇతర పెట్టుబడిదారులతో చర్చలు జరిపినట్లు తెలిసింది. ప్రస్తుతం ఆర్టిఫిషిల్ ఇంటెలిజెన్స్ వేగంగా విస్తరిస్తుంది. దీనికి ప్రధానంగా చిప్‌ల కొరత ఎక్కువగా ఉంది. చాట్‌జిపిటి వంటి పెద్ద భాషా మోడల్‌లకు శక్తినిచ్చే ఖరీదైన కంప్యూటర్ చిప్‌ల తయారీకి ఓపెన్‌ఏఐ తీవ్రంగా ప్రయత్నాలు చేస్తోంది. ఇప్పటికే చిప్‌ల కొరత వల్ల చాలా దేశా ల్లో కంపెనీలు తమ ఉత్పత్తులను నెమ్మదిగా డెలి వరీ చేస్తున్నాయి. ఏఐ వినియోగం మరింత పెరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో ఇంకా ఎక్కువ వేగవంతమైన చిప్‌ల తయారీకి ప్రాధాన్యత ఏర్పడింది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగం ఎదుర్కొంటున్న అతిపెద్ద సవాళ్లలో చిప్‌ల కొరత ముఖ్యమైనది. అందుకే ఈ సమస్యను పరిష్కరించడానికి ఓపెన్‌ఏఐ చీఫ్ కొత్త ప్రాజెక్ట్‌ను చేపట్టాలని చూస్తున్నారు. నివేదికల ప్రకారం, ఈ ప్రాజెక్ట్ అంచనా వ్యయం దాదాపు 7 లక్షల కోట్ల డాలర్ల వరకు ఉండవచ్చు. ఇది ప్రపంచంలోని రెండు అతిపెద్ద కంపెనీలు ఆపిల్, మైక్రోసాఫ్ట్ మార్కెట్ విలువ కంటే దాదాపు లక్షల కోట్ల డాలర్లు ఎక్కువ. ప్రపంచ చిప్ పరిశ్రమలో ప్రస్తుతం తైవాన్ సెమీకండక్టర్ మ్యానుఫాక్చరింగ్ కంపెనీ, యుఎస్-ఆధారిత నివేదియాతో సహా కొన్ని సంస్థలు సెమీకండక్టర్ తయారీలో ప్రధానంగా ఉన్నాయి. ఆల్ట్‌మాన్ యునైటెడ్ అరబల్ ఎమిరేట్స్‌కు చెందిన సీనియర్ ప్రభుత్వ అధికారులతో పాటు సాఫ్ట్‌బ్యాంకు చీఫ్ ఎగ్జిక్యూటివ్ మసయోషి సన్, టిఎస్ఎంసి ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించినట్లు వెల్లడైంది. ఒకవేళ అతని చర్చలు ఫలించి ఆయన ప్రాజెక్ట్ కోసం నిధులు సమకూరినట్లయితే సెమీకండక్టర్ పరిశ్రమ తిరిగి పుంజు కునే అవకాశం ఉంటుందని నిపుణులు పేర్కొంటున్నారు.



# 12 నుంచి గోల్డ్ బాండ్స్..

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10:** దేశీయంగా ఎంతో ఆదరణ చూరగొన్న పసిడి బాండ్లు మరోసారి సబ్‌స్క్రిప్షన్‌కు రానున్నాయి. ఫిబ్రవరి 12 సోమవారం నుంచి 16వ తేదీ వరకు ఐదు రోజుల పాటు సబ్‌స్క్రిప్షన్ అందుబాటులో ఉంటుంది. ఒక్కో గ్రాము ధరను రూ.6,263గా ఆర్‌బిఐ నిర్ణయించింది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో వస్తున్న నాలుగో సిరీస్ ఇది. ఈయేడాది జూన్, సెప్టెంబర్, డిసెంబర్‌లో మూడు విడతలుగా బాండ్లను విడుదల చేశారు. ఆన్‌లైన్‌లో కొనుగోలు చేసే వారికి గ్రాముకు రూ.50 డిస్కౌంట్ ఇస్తారు. అంటే ఒక్కో గ్రాము రూ.6,213కే లభిస్తుంది. దేశంలో బంగారం కొనుగోళ్లను తగ్గించాలన్న ఉద్దేశంతో 2015నవంబర్‌లో ఈపథకాన్ని తీసుకొచ్చారు. సబ్‌స్క్రిప్షన్ ముందు వారం చివరి మూడు పనిదినాల్లో 999 స్వచ్ఛత కలిగిన బంగారా నికి ఇండియా బులియన్ అండ్ జ్యూయెలర్స్ అసోసియేషన్ లిమిటెడ్ నిర్ణయించిన సగటు ధర ఆధారంగా గ్రామురేటును నిర్ణయిస్తారు. కనీసం ఒకగ్రాము ఒకయూనిట్ కింద కొనుగోలు చేయాల్సి ఉంటుంది. ఒక ఆర్థిక సంవత్సరంలో వ్యక్తులు, హిందూ అవిభాజ్య కుటుం బాలు గరిష్ఠంగా 4 కేజీల వరకు కొనుగోలు చేయొచ్చు. ట్రస్టులైతే 20కేజీల వరకు కొనొచ్చు. ఈ బాండ్ పీరియడ్ 8 యేళ్లు. గడువు ముగిశాక అప్పటి ధరను చెల్లిస్తారు. ఐదేళ్ల తర్వాత కావాలంటే వైదొలగవచ్చు. భౌతికబంగారం కొనుగోలుకు ఉన్న కెవైసి నిబంధనలే దీనికీ వర్తిస్తాయి. షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంకులు, పోస్టాఫీసు, స్టాక్ హోల్డింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, క్లియరింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, గుర్తింపుపొందిన స్టాక్ ఎక్ఛేంజీల ద్వారా ఎస్‌జిబి కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. దీనిపైవడ్డీ ఇష్యూతేదీ నుంచి ప్రారంభమవుతుంది. బాండ్ నామమాత్రపు విలువపైసంవత్సరానికి 2.50శాతం ఫిక్స్‌డ్ రేటుతో అర్ధ సంవత్సరానికి ఒకసారి వడ్డీ చెల్లిస్తారు. బాండ్ల కాలవ్యవధి 8 యేళ్లు.



# భారీగా క్షీణించిన విప్రో మార్జిన్స్..


### వందలాది మందికి లేఆఫ్స్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10:** దేశీయ టెక్ ఇండస్ట్రీలో మరోసారి కలవరం మొదలైంది.విదేశాల్లోని క్లయింట్స్ ఖర్చులు తగ్గించుకోవడానికి ప్రయత్నిస్తుండడం మన కంపెనీల వృద్ధికి విఘాతంగా మారింది. దీంతో మార్జిన్స్ పెంచుకునేందుకు ఉద్యోగులకు లేఆఫ్స్ ప్రకటించక తప్పని పరిస్థితి ఏర్పడింది. తాజాగా ప్రముఖ దిగ్గజ ప్లేయర్ విప్రో సిబ్బందికి ఉద్వాసన పలికేదిశగా అడుగులు వేస్తోంది. దాదాపు 245 బిలి యన్ డాలర్ల విలువైన భారతీయ ఐటి పరి శ్రమలో తొలగింపుల సీజన్ ప్రారంభమైనట్లు కొన్ని నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. ఐటి మేజర్ విప్రో వందలాదిమంది ఉద్యోగులను ఇంటికి పంపించాలని చూస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. మార్జిన్‌లను మెరుగుపరుచుకోవాలని చూస్తున్నందున ఆన్‌సైట్‌లో పనిచేస్తున్న మిడ్-లెవెల్ సిబ్బందిపై ఈ నిర్ణయం ప్రభావం ఎక్కువగా ఉండనున్నట్లు తెలిసింది. విశ్లేషణల ప్రకారం విప్రో ఆఫ్‌షోర్, ఆన్‌సైట్ నిష్పత్తి దాదాపు 80:20గా ఉంది. ఆదాయం విషయానికి వస్తే విభజన 55:45గా చెప్పుకోవచ్చు. స్థానిక ఉద్యోగులతో పోలిస్తే ఆన్‌సైట్ సిబ్బంది జీతం ఖర్చులు గణనీయంగా ఎక్కువగా ఉంటాయి. తద్వారా వారిని తొలగించి ఖర్చులు మిగుల్చుకోవాలని ప్రయత్నాలు ముమ్మరం చేసింది. మారుతున్న మార్కెట్ వాతావరణానికి అనుగుణంగా తమ వ్యాపారాన్ని, ప్రతిభను సమం చేస్తున్నట్లు కంపెనీ తెలిపింది. దేశంలోని నాలుగు అతి పెద్ద ఐటి సంస్థల్లో విప్రో అతి తక్కువ మార్జిన్‌ను కలిగి ఉంది. డిసెంబర్ త్రైమాసికంలో కేవలం ఇది 16శాతంగా నమోదైంది. టిసిఎస్, ఇన్ఫోసిస్, హెచ్‌సిఎల్ టెక్ కంటే తక్కువగా ఉంది. గతేడాదిగా డిమాండ్ తగ్గుముఖం పట్టడంతో ఐటి కంపెనీలు తీవ్ర ఒత్తిడికి గురవుతున్నాయి. ఇదే ధోరణి కొనసాగితే ఖర్చులను మేనేజ్‌చేసేందుకు తీవ్రంగా శ్రమించాల్సి ఉంటుంది. పలు ఉద్యోగాలను ఏఐ భర్తీ చేసే ప్రమాదం కూడా ఉంది. 2024 మొదటి 9 నెలల్లో భారత దేశంలోని టాప్ 4 కంపెనీలు దాదాపు 50,875 మంది సిబ్బందిని తొలగించాయి.



# ఎంఆర్‌ఎఫ్ లాభం 191శాతం జంప్

**ముంబై, ఫిబ్రవరి 10:** చెన్నై ప్రధాన కేంద్రంగా ఉన్నటువంటి ప్రముఖ టైర్ల తయారీ కంపెనీ ఎంఆర్‌ఎఫ్ లిమిటెడ్ తన ఆర్థిక ఫలితాలను ప్రకటించింది. కంపెనీ అక్టోబర్-డిసెంబరు 2023 త్రైమాసికంలో పన్ను తర్వాత లాభం రూ.509.71 కోట్లుగా ఉందని పేర్కొంది. ఇది గత యేడాది ఇదే త్రైమాసికంలో రూ.174.83 కోట్ల లాభాన్ని నమోదు చేయగా, ప్రస్తుతం ఇది 191 శాతంత పెరగడం విశేషం. అలాగే సమీక్ష కాలంలో కార్యకలాపాల ద్వారా మొత్తం ఆదాయం రూ.6,240.08 కోట్లకు పెరగ్గా, ఇది గత ఆర్థిక సంవత్సరం ఇదే కాలంలో రూ.5,715.91 కోట్లకు చేరుకుంది. సమావేశమైన కంపెనీ డైరెక్టర్ల బోర్డు మార్చి 31, 2024తో ముగిసే ఆర్థిక సంవత్సరానికి ఈక్విటీ షేర్‌కు రూ.3 చొప్పున రెండవ మధ్యంతర డివిడెండ్ ప్రకటించింది. రికార్డు తేదీని ఫిబ్రవరి 21, 2024గా నిర్ణయించారు. డివిడెండ్ చెల్లింపు మార్చి4, 2024 లేదా ఆ తర్వాత ఉంటుంది.




# ఇపిఎఫ్ఓ వడ్డీరేటు 8.25శాతం

**ముంబై, ఫిబ్రవరి 10:** దేశవ్యాప్తంగాప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లోని ఉద్యోగుల భద్రత కోసం నిర్దేశించబడిన ఇపిఎఫ్ చందాదారులకు ట్రస్ట్ గుడ్‌న్యూస్ అందించింది. ఈక్రమంలో 2023-24ఆర్థిక సంవత్సరానికి ప్రకటించబడిన వడ్డీరేట్లను ఇప్పుడు గమనిద్దాం. ఉద్యోగుల భవిష్య నిది సంస్థ ప్రతి యేటా మాదిరిగానే ఈ సారి కూడా తన వడ్డీరేట్లను ప్రకటించింది. 2023-24 ఆర్థిక సంవత్సరానికి ఉద్యోగులు దాచుకుంటున్న మొత్తంపై 8.25శాతం వడ్డీని చెల్లించాలని నిర్ణయించింది. దీనికి సంబంధించిన వివరాలను శనివారం ప్రకటించింది. మార్చి 2023లో ఇపిఎఫ్ఒ అంతకుముందు ఉన్న వడ్డీరేటు 8.10 శాతం నుంచి స్వల్పంగా 8.15 శాతానికి పెంచిన విషయం విదితమే. వాస్తవానికి మార్చి 2022లో ఇపిఎఫ్ఒ 2021-22కి పిఎఫ్ చందాదారులు దాచుకునే డబ్బుపై వడ్డీని 2020-21లో 8.5శాతం నుంచి ఆరుకోట్ల మంది సబ్‌స్క్రైబర్‌ల కోసం నాలుగు దశాబ్దాల కనిష్టమైన 8.1శాతానికి తగ్గించడం గతంలో చాలా మందిని నిరుత్సాహానికి గురి చేసింది. వాస్తవానికి 1977-78లో 8శాతంగా ఉన్న వడ్డీరేటు తర్వాత అతి తక్కువ రేటు మోదీ ప్రభుత్వ హయాంలో ప్రకటించబడింది. తాజా వడ్డీరేట్లలో మార్పులను ప్రకటించిన 6 నెలల తర్వాత రానున్న కాలంలో 6 కోట్ల మంది లబ్ధిదారుల ఖాతాల్లోకి ఈ సొమ్ము జమకానుంది. మార్చి 2020లో ఇపిఎఫ్ఒ ప్రావిడెంట్ ఫండ్ డిపాజిట్లపై వడ్డీరేటును 2018-19కి అందించిన 8.65 శాతం నుంచి 2019-20కి యేడేళ్ల కనిష్ట స్థాయి 8.5 శాతానికి తగ్గించిన విషయం విదితమే.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14